ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి : fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 324, పేజీలు : 10+4 వెల : 8.00

ఇక ఆధార్‌కు పాస్ట్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్

ప్రధాని మోడీ అయోధ్య పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు

5లో




శనివారం విజయవాడలో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు

## తక్కువ పోలింగ్ ప్రాంతాలపై ఇసి ప్రత్యేక పరిశీలన

### ఓటర్ల జాబితా స్వచ్ఛత, అధిక పోలింగ్ శాతం.. రెండూ ముఖ్యమే

### సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్‌ల నేతృత్వంలోని బృందం సూచనలు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయి భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు మూలమని. ఓటర్ల జాబితా 100 శాతం స్వచ్ఛత ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా అంతేముఖ్యమని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) ప్రతినిధుల బృంద సారధి, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ≫2

# సాగులో మరిన్ని సంస్కరణలు

### వ్యవసాయ రంగంలో రాష్ట్రం శక్తిమంతం కావాలి

### నాణ్యమైన పంట ఉత్పత్తి దిశగా చర్యలు

### 50 శాతం రాయితీపై కిసాన్ డ్రోన్‌లు : సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. తదనుగుణమైన చర్యలను కీలకంగా క్రమం తప్పకుండా అమలు చేయాలని సిఎం జగన్ ఆదేశం. అందుకు అనుగుణంగా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా పటిష్టమైన ప్రణాళికను అమలు చేయాలని సిఎం జగన్ఆదేశించారు. ఈ క్రమంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం అధీకృతంగా కార్యచరణ చేపట్టింది.ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఏపీ ఉంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ-క్రాపింగ్,బహుళార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి, మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు..ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు ≫2

# చంద్రబాబుతో 'పికె' వ్యూహం!

### టిడిపి అధినేత నివాసంలో విస్తృత చర్చలు జరిపిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్

### గతంలో వైఎస్సార్సీకి సేవలందించిన పికె

### రాబిన్‌శర్మ సర్వేలపై విస్తృతంగా చర్చలు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీ ఎన్నికల ప్రచార వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు.ఈ ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున పనిచేసే అవకాశాలున్నట్లు కీలక సమాచారం.ఈ భేటీపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. అయితే యువగళం పాదయాత్ర ముగిసిన వెంటనే ఎన్నికల సన్నద్ధతలో భాగంగా లోకేష్ హైదారాబాద్‌లో ప్రశాంత్ కిశోర్‌ను కలిసారు.ప్రశాంత్ కిశోర్ బీహార్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక రాజకీయపార్టీకి అధినేతగా ఉన్నారు.గత ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో సిఎం,వైఎస్సార్సీ అధినేత జగన్ నడిచి విజయాన్ని సాధించారనే ప్రచారం కీలకంగా ఉంది.అయితే ఎన్నికల అనంతరం రమారమీ



రెండేళ్లు సిఎం జగన్‌తో ఉన్న ప్రశాంత్ కిశోర్(పీకే) తరువాత క్రమంలో దూరమయ్యారు.ఓటర్లను ఆకర్షించేందుకు కుల,వర్గ తత్వాలకు సంబంధించి పికె ఇచ్చిన సలహాలను సిఎం జగన్ తీవ్రంగా వ్యతిరేకించారంటారు. పికె ఆలోచన సరళితో ముందుకు నడిస్తే ఏపీలో ముందుకు నడవలేమని సిఎం జగన్ అప్పట్లో సన్నిహితులతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. రెండేళ్లుగా ఆయన ప్రశాంత్ కిశోర్‌ను దూరంగా ఉంచారు.ప్రశాంత్ కిశోర్ ఎపిలో జగన్ పాలనపై పలు జాతీయ చానెల్స్‌లో పలు పర్యాయాలు ప్రతికూల విమర్శలు చేసారు. ఈ క్రమంలో ఆయన చంద్రబాబుతో విజయవాడలోని ఆయన ఇంట భేటీ కావడం సంచలన అశంగా పరిణమించింది.ఈ భేటీలో చంద్రబాబు ప్రస్తుత సలహాదారుగా,వ్యూహకర్తగా ఉన్న రాబిన్‌శర్మ కూడా పాల్గొన్నారు. రాబిన్‌శర్మ జట్టు ఇప్పటి వరకు చేసిన సర్వేల నివేదికలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. టిడిపితో జనసేన పొత్తు, సోషల్ మీడియాను బలోపేతం చేయడం తదితరంశాలపై ప్రశాంత్ కవిశోర్‌తో చంద్రబాబు చర్చిస్తున్నారంటున్నారు. ఇటీవల తెలంగాణా ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో కెసిఆర్ కొంత వరకు నడిచి దెబ్బతిన్నారనే విమర్శలున్న నేపథ్యంలో చంద్రబాబు ఆయనతో జతకడతారా?అనే అంశంపై విశ్లేషకులు అనుమానంవ్యక్తం చేస్తున్నారు.

## ఐఆర్ఆర్ కేసు చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆయన హయంలో మంత్రిగా పని చేసిన నారాయణలను నిందితులుగా పేర్కొంటూ ఎపి సిఐడి కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారాల్లో లబ్ది చేకూర్చినందుకుగాను స్థిరాస్తితో సహా వివిధ వ్యాపారులు చేసే లింగమనేని రమేష్ ఆయనకు ఇల్లు ఇచ్చారని అభియోగం, ప్రస్తుతం చంద్రబాబు విజయవాడ సమీపంలోని ఉండవల్లి కట్టపై ఉంటున్న నివాసగృహం ఐఆర్ఆర్‌లో ప్రయోజనం కలిగించినందుకు రమేష్ చంద్రబాబుకు ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది. అదే విధంగా నారాయణ ఈ వ్యవహారంలో తన బినామీలైన బంధువులకు ప్రయోజనం చేకూర్చుకున్నారని సిఐడి ఆరోపణ.ఇందుకు సంబంధించిన సిఐడి జ్యూడిషియల్ అనుమతి తీసుకున్న తరువాత చంద్రబాబు,ఆయన కుమారుడు మాజీ మంత్రి నారా లోకేష్,మరో మాజీ మంత్రి నారాయణ. ఆయన బంధువులపైన సిఐడి కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ ఎపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంలో చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాద ప్రతివాదనలు చేసారు. దీంతో ఇరువర్గాలను లిఖిత ≫2



శనివారం గుంటూరులో నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

## సజీవంగా నాటకరంగం

### నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మంత్రి చెల్లుబోయిన

### ఈ రంగానికి సిఎం మరింత ప్రోత్సాహం: విజయ్‌కుమార్ రెడ్డి

### గుంటూరులో ఘనంగా నంది నాటకోత్సవాలు

**అమరావతి, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజహితాన్ని కాంక్షించే నాటకరంగాన్ని సజీవంగా ఉంచేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్త శుద్ధితో కృషిచేస్తున్నారని సమాచార శాఖ, సినిమాటోగ్రఫీ, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ తెలిపారు.. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు 2022 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర చలనచిత్ర టివి, మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి, ఎపి స్టేట్ ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ విప్ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా జెసి జి.,రాజకుమారి, నగర పాలక సంస్థ మేయర్ కావటి శివ నాగమనోహం నాయుడుతో కలిసి పాల్గొన్నారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు దివంగత బలిజేపల్లి లక్ష్మీకాంతం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈసందర్భంగా మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ,కళలు వినోదంతపాటు సమాజంలో సంస్కరణలకు దోహదపడుతున్నాయన్నారు. కళాకారులు ఆర్జితం కంటే ఆశయం, సమాజ హితం కోసం ప్రదర్శనలు చేస్తుంటారని తెలిపారు కళాకారుల జీవన ప్రమాణాలు, వారి ఆశయాలు, తపనపట్ల చిత్తశుద్ధితో వారిని ప్రోత్సహించాలని సిఎం జగన్ నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వ ≫7

## సెంచురీ పరిశ్రమ ప్రగతికి మైలురాయి - సిఎం జగన్

**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటు అయిన సెంచరి పరిశ్రమ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన సెంచరి పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూములో ముఖ్యమంత్రి, సెంచరిప్లై కంపెనీకి సంబంధించిన వీడియోను తిలకించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండలంలో ఏర్పాటైన ఇండ స్ట్రియల్ పార్కులో అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా 15 లక్షల రాయితీ ధరతో ఎపిఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి వంద ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు అయ్యిందన్నారు. 956కోట్లతో రూపుదిద్దుకున్న ఈపరిశ్రమలో మీడియం డెన్సిటి ఫైబర్ బోర్డు ఇప్రైజర్ ల్యామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది. చెక్క పలకలు, అలంకరణకు సంబంధించిన వుడ్ షిట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధి గాంచిన సెంచరీ పానెల్ లిమిటెడ్ సంస్థ అని 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రాంతంలో ఏర్పాటు అయ్యిందన్నారు. అంతేకాకుండా స్వలాభాలకోసం కాకుండా నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతులకు లబ్ధి చేకూర్చేలా కంపెనీకి అవసరమైన ముడి ≫2

## చిదంబరం నేతృత్వంలో ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాంగ్రెస్ పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం 16 మందిసభ్యులతోకూడిన మేనిఫెస్టో కమిటీని నియమించింది. సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి రాజ్యసభ సభ్యుడు పి.చిదంబరం ఈ కమిటీకి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కమిటీలో కీలకంగాపనిచేస్తారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంనుంచే సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నగారా మోగించింది. క్షేత్రస్థాయినుంచి కేడర్‌ను అప్రమత్తం చేసింది. దీనికి ≫2



ప్రమాదానికి కారణమైన ఓల్వో బస్సు

## చీకట్లోనే తెల్లారిన అన్నదాతల బతుకులు

### కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు

### ఘటనా స్థలంలో నలుగురు రైతుల మృతి

### చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు

7లో

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

### ● ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు బారులు ● తిరుమల, భద్రాచలం, యాదాద్రి, అన్నవరం తదితర పుణ్యక్షేత్రాలకు వెల్లువెత్తిన భక్తులు

### ● తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో రాక ● తిరుమలలో 10 రోజులు కొనసాగనున్న ఉత్తరద్వార దర్శనం



శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబరు 23:** ముక్కోటి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనానికి తెల్లవారు జామున నాలుగు గంటల నుంచే భక్తులు బారులు తీరారు. అన్ని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల, సింహాచలం, అన్నవరం, శ్రీశైలం వంటి ముఖ్య పుణ్యక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని సందర్శిస్తే సమస్త పుణ్యపరంపంరలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. తిరుమలలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ముందుగానే టోకెన్లు జారీ చేశారు తెల్లవారు జామున ఒంటి గంటన్నర నుంచే భక్తులకు వైకుంఠద్వారం ద్వారా దర్శనం కల్పించారు సుమారు నాలుగు వేల మందికి విఐపి బ్రేక్ దర్శనాలు ≫2



శనివారం భద్రాచలంలో ఉత్తరద్వార దర్శనానికి పెద్దసంఖ్యలో వెళుతున్న భక్తులు




వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శనివారం పుష్పాలంకృతమైన ధ్వజస్తంభం, విద్యుద్దీపాలంకరణలో ఆలయ ప్రాంగణం

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

>> కల్పించారు క్యూలైన్లలో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ ఉత్తర ద్వార దర్శనం పది రోజుల పాటు కొనసాగనుందని టిటిడి అధికారులు వెల్లడించారు. శ్రీశైల మహాక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. తెల్లవారు జామున శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబుచేసి స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం ముఖంగా కొలువు దీర్చారు. ఉత్సవ మూర్తులను రావణ వాహనంపై కొలువు దీర్చి గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 5 గంటల తరువాత ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే అర్ధరాత్రి నుంచే భక్తులు బారులు తీరి కనిపించారు. శేషపాన్పుపై పవళించిన శ్రీ మహా విష్ణువు, ఆయన పాదాల చెంత మహాలక్ష్మి అమ్మవారు అలంకరణలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించారు తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు, తెల్లవారు జామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి భక్తులు బారులు తీరారు. హన్మకొండ లోని శ్రీదేవీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, వరంగల్‌లోని శ్రీ బాలాజీ ఆలయాలకు భక్తులు పోటెత్తారు, యాదాద్రిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తుల తాకిడి పెరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వైష్ణవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున మొదలైన ఉత్తర ద్వార దర్శనం సందడి రాత్రి పది గంటల వరకు కొనసాగింది. అలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# సాగులో మరిన్ని సంస్కరణలు

>> నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహారించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు, రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు.

అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు.

ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలనాన్నరు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరాచేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

>> తోడు వరుసవెంబడి కాంగ్రెస్ కమిటీలనునియమిస్తూ వస్తోంది. ప్రస్తుత మేనిఫెస్టో కమిటీకి ఛైర్మన్‌గా చిదంబరం, ఛత్తీస్‌గఢ్ మాజీ డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. సీనియర్‌నాయకులు కేంద్రమాజీ మంత్రులు ఆనంద్‌శర్మ, జైరామ్ రమేష్‌తోపాటు సీనియర్ నాయకుడు డా.శశిథరూర్, గైకాంగం, గౌరవ్‌గగోయ్, ప్రవీణ్ చక్రవర్తి, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, కె.రాజు, ఓంకార్‌సింగ్ మార్కమ్, రంజీత్ రంజన్, జిగ్నేష్‌మేవాని, గురుదీప్ సప్పల్‌లను సభ్యులుగా నియమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటన విడుదలచేసారు. కాగా ప్యానెల్‌లో ఏకైక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య మాత్రమే ఉన్నారు. అంతకుముందు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఆనంద్‌వర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్‌లు ఉన్నారు. ప్రజలనుంచి అభిప్రాయ సేకరణ జరిపి మేనిఫెస్టోను రూపొందించాలని పార్టీపరంగా నిర్ణయించారు. వీరిలో కొందరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మరికొందరు రాజ్యసభ, లోక్‌సభ సభ్యులుగా కూడా ఉన్నారు.

# తీర్పు వాయిదా

>> పూర్వక వాదనలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. వీటిని పరిశీలించిన హైకోర్టు నాయమూర్తి. చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేశారు. ఇదే సందర్భంలో ఎసిబి కోర్టుతో పాటు హైకోర్టులోను నారాలోకేష్ అరెస్ట్ అనుమతి కోరుతూ సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది. సిఐడి దాఖలు చేసిన లిఖిత పూర్వక వాదనల్లో టిడిప నేత లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటి వారు లిఖిత పూర్వకంగా చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో దాఖలు చేశారు.



సెంచరి ప్లై పరిశ్రమను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

# ప్రగతికి మైలురాయి

>> సరుకును రైతులనుంచి నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. భవిష్యత్ అవసరాల కొరతను తీర్చేందుకు గాను ఈ కంపెనీ ద్వారా 8 సంవత్సరాలలో 80 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారన్నారు. పరిశ్రమకు నీటి అవసరాలకు గానుప్రభుత్వం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి 07 టీఎంసీ నీటినికూడా కేటాయించడ మైందన్నారు . రిజర్వాయర్ నుంచి ప్లాంటు సైట్ కొరకు రూ.45కోట్లతో వాటర్ పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ఏపీఐఐసీ ద్వారా 19.11 కోట్లు వెచ్చించి 132 కేవి. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి, సెంచరి ప్లైవుడ్ చైర్మన్ సజ్జన్ బజంకా , మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, ఎగ్జిక్యూటి డైరెక్టర్ కేశన్ బజంకా తదితరులు ఉన్నారు.

# ఇసి ప్రత్యేక పరిశీలన

>> ధర్మేంద్ర శర్మ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) - 2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై నోవాటెల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్ స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు ఏపి చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ వెంకటేశ్వరరావు స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులుహాజరయ్యారు. సమావేశంలో ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా, అదే విధంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించి ప్రోత్సహించడం ప్రధానమని పేర్కొన్నారు. నియోజకదర్గాలు బూత్ స్థాయిలో గతంలో నమోదైన పోలింగ్ శాతాలను పరిశీలించి. తక్కువగా ఉన్నచోట అందుకు కారణాలను అధ్యయనం చేసి పోలింగ్‌శాతం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారతఎన్నికల సంఘం మార్గదర్శకాలనకు అనుగుణంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, విజయవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసేందుకు సమగ్ర, పటిష్ట ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ) అవసరమని. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాతో పాటు సమర్ధ సుశిక్షితులైన మానవనరులు, మెటీరియల్ తదితరాలపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వేదికలు ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని. ఈఎస్ఎంఎస్, సువిధ, ఈఎన్‌కోర్, సీ విజిల్, ఈటీపీబీఎంఎస్, వోటర్ టర్నవుట్, కౌంటింగ్ ఓట్స్ యాప్‌లపై అధికారులు, సిబ్బందికి తప్పని సరిగా అవగాహన ఉండాలన్నారు. జిల్లాస్థాయిలోనూ సమర్థవంత మానవ వనరులతో ఐటీ టీమ్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో నిర్వహించే దుకు ఐటీ వేదికలు దోహదం చేస్తాయన్నారు. ఎన్ని కల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రివెంటీవ్ చర్యలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఓటు హక్కుపై స్ఫూర్తిదా యకమైన ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు, విశ్వసనీయత పెంపొందిసూనత క్షేత్రస్థాయి తని కీల ఆధారంగా ఓటుకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం మద్యం డబ్బు తదితరాల అక్రమ రవాణాలను అడ్డుకునేందుకు సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విచారణ, రాజకీయ తటస్థత కలిగిన ఎన్‌జీవోలు, పౌర సంస్థల భాగస్వామ్యం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయం తదితరాలపై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో కళాశాలలు, పారిశ్రామిక కమ్యూనిటీల్లో అవగాహన కల్పించడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచొచ్చన్నారు. ఓటరు టర్నౌవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌ల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. జనజాగృతికి వీలుకల్పించే ప్రచార సామగ్రిని పిక్టోర్ ఫార్మాట్‌లో కూడా అందించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఇసిఐ అధికారులు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లాల కలెక్టర్లు ఎస్ఎస్ఆర్-2024 సాధారణ ఎన్నికల సన్నద్ధతకార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా. ఎస్పీలు శాంతిభద్రతల అంశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, ఇంటింటి సర్వే, అనామలీస్, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది శిక్షణ తదితరాలను కలెక్టర్లు వివరించారు. అదే విధంగా జిల్లా ఎస్పీలు. శాంతిభద్రతల పరిరక్షణ గత ఎన్నికల నిర్వహణ సమయంలో ఉల్లంఘనలకు సంబంధించిన నమోదైన కేసుల విచారణ, అక్రమ మద్యం డబ్బు తరలింపులను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలు, చెక్‌పోస్టుల మ్యాపింగ్, సమస్యాత్మక, తదితరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎస్ఎస్ఆర్-2023 కింద ఈ ఏడాది జనవరి 5న తుది జాబితా ప్రచు రించిన తర్వాత నుంచి దాదాపు 90 లక్షల దరఖాస్తులు వచ్చాయని. వీటిలో 89 లక్షల దరఖాస్తుల పరిష్కారం పూర్తయిందన్నారు. మిగిలిన దరఖా స్తుల పరిష్కారం ఈ నెల 26లోగా పూర్తికాను న్నట్లు తెలిపారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు జరుగుతున్నాయని. వారి సూచనలను పరిగణన లోకి తీసుకుంటూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం ఎస్ఎస్ఆర్-2024 ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ప్రతి దశలోనూ సమస్యను సరైన విధంగా గుర్తించడం. విశ్లేషించడం, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో ఇసిఐ ప్రతినిధుల బృందం మార్గదర్శకాలు భవిష్యత్తు కార్యాచరణలో పురోగతికి దోహదం చేస్తాయని సీఈవో ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257330
2nd Prize Rs.7000/- 30580
3rd Prize Rs.3500/-
02109 14724 20409 29733 38827
40417 50892 73148 73633 86532
4th Prize Rs.200/-
1798 3638 4222 4390 5487 5634 6333
7269 7511 9452
5th Prize Rs.100/-
1530 1559 4232 4920 6274 6451 6719
7238 7891 9179
6th Prize Rs.50/-
0015 1007 2159 4061 5935 7313 9475
0119 1012 2360 4410 6100 7579 9499
0219 1028 2439 4411 6202 7651 9537
0228 1253 2453 4523 6215 7742 9555
0314 1285 2465 4660 6385 7817 9584
0333 1339 2550 4775 6555 7858 9675
0370 1372 2844 4777 6564 7972 9692
0402 1396 3039 5042 6576 8030 9758
0540 1423 3167 5113 6683 8036 9914
0669 1465 3417 5313 6738 8180 9948
0739 1499 3568 5600 6792 8218
0780 1880 3702 5747 6936 8398
0784 1891 3833 5754 6987 8471
0926 1971 3938 5872 7290 8885
0935 2065 4031 5892 7302 9379

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 839286
2nd Prize Rs.7000/- 20532
3rd Prize Rs.3500/-
28304 31732 33604 40475 42373
46933 52953 55645 56998 63089
4th Prize Rs.200/-
2490 2662 3139 3309 4025 4583 6870
8819 9316 9389
5th Prize Rs.100/-
1122 1566 2189 4133 6376 6390 7060
7182 8626 8826
6th Prize Rs.50/-
0087 1951 3208 4546 5842 7513 8509
0186 2008 3262 4570 5883 7514 8764
0240 2166 3392 4594 6014 7536 8780
0263 2206 3507 4867 6172 7610 9303
0354 2242 3544 4882 6428 7744 9342
0417 2411 3555 4931 6517 7805 9420
0446 2432 3780 4979 6577 7910 9462
0510 2454 3860 5188 6683 7916 9599
0522 2456 4051 5222 6868 7963 9835
0797 2476 4178 5270 6937 8013 9929
0948 2493 4280 5419 7054 8025
1059 2778 4304 5649 7215 8092
1378 2805 4363 5680 7219 8097
1909 2822 4464 5692 7310 8423
1943 3134 4526 5729 7351 8494

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 441820
2nd Prize Rs.7000/- 06253
3rd Prize Rs.3500/-
11965 15801 35865 43125 57155
63179 70630 71228 76324 86263
4th Prize Rs.200/-
0071 0801 0849 1836 4881 5139 5376
7121 8034 8146
5th Prize Rs.100/-
0555 0637 0745 1453 2190 3189 4041
5034 5143 8570
6th Prize Rs.50/-
0062 1644 3126 4487 5831 7503 9526
0130 1649 3290 4489 5975 7639 9586
0379 1668 3486 4596 6005 7740 9588
0387 1678 3704 4684 6054 7795 9625
0656 1851 3830 4793 6292 7983 9736
0752 1890 3854 4862 6439 8157 9759
0763 1902 3918 4901 6913 8217 9804
0780 2120 4025 4910 7109 8331 9811
0896 2272 4063 5003 7165 8828 9861
1013 2365 4084 5232 7187 8846 9874
1084 2418 4286 5274 7194 8999
1134 2727 4290 5377 7234 9060
1291 2813 4304 5495 7425 9178
1444 2973 4369 5540 7468 9315
1463 3019 4404 5552 7471 9322

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174481
2nd Prize Rs.7000/- 17520
3rd Prize Rs.3500/-
08097 11781 11873 22272 34696
60164 62364 70102 75656 83585
4th Prize Rs.200/-
0704 2128 2314 5797 6051 7532 8204
8244 8307 9198
5th Prize Rs.100/-
0063 0330 0555 0599 1684 3114 7131
7165 7768 8898
6th Prize Rs.50/-
0285 2099 3660 4694 6307 7506 9262
0366 2232 3908 5083 6540 7696 9341
0503 2308 4015 5105 6646 7892 9425
0525 2365 4058 5288 6664 7900 9703
0657 2435 4092 5381 6704 7915 9751
0701 2500 4098 5576 6948 8088 9770
0746 2506 4154 5579 6968 8198 9789
0756 2530 4160 5624 6990 8234 9870
1409 2531 4198 5655 7019 8259 9921
1425 2718 4230 5691 7056 8613 9947
1512 2950 4332 6064 7149 8740
1720 3084 4386 6076 7345 8912
1912 3147 4413 6079 7386 9106
1932 3408 4535 6158 7462 9163
1938 3572 4673 6298 7503 9209

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 354119
2nd Prize Rs.7000/- 68172
3rd Prize Rs.3500/-
02616 38569 43151 45347 47556
61449 64569 86617 89695 97058
4th Prize Rs.200/-
0156 0234 1115 3126 6039 6893 6907
7064 8908 9442
5th Prize Rs.100/-
1190 2095 3370 4338 4339 4357 7839
8602 9678 9994
6th Prize Rs.50/-
0011 1197 2984 3777 5096 7078 8563
0149 1228 3123 3813 5200 7082 8697
0319 1271 3222 3864 5249 7189 8859
0355 1672 3232 4052 5286 7283 8879
0430 1680 3323 4493 5458 7370 9145
0434 1703 3347 4556 5545 7544 9201
0494 1882 3381 4560 5634 7601 9218
0574 1959 3408 4664 5858 7629 9288
0606 2000 3478 4684 6062 7677 9431
0783 2262 3496 4693 6158 7731 9962
0883 2337 3525 4694 6328 7974
0903 2454 3567 4842 6664 8095
0912 2600 3634 4923 6819 8196
1005 2684 3724 5071 6906 8252
1009 2720 3756 5084 6996 8506

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 126770
2nd Prize Rs.7000/- 46440
3rd Prize Rs.3500/-
14328 14425 31863 36289 36637
37866 70315 71075 90197 92562
4th Prize Rs.200/-
0543 2887 3158 3217 3266 3540 4999
5418 6539 6546
5th Prize Rs.100/-
1192 1605 2529 2613 3746 4727 5494
5593 6099 7413
6th Prize Rs.50/-
0130 1395 3156 4568 6346 7404 9171
0166 1500 3165 4604 6385 7408 9328
0173 1697 3534 4767 6460 7462 9343
0381 1838 3583 4942 6500 7506 9489
0496 1947 3609 4964 6666 7578 9542
0567 2115 3670 5126 6699 7634 9670
0764 2333 3714 5206 6701 7766 9705
0987 2516 3716 5587 6828 7954 9849
0993 2557 3731 5633 7159 8013 9903
1060 2626 3772 5657 7161 8647 9916
1068 2700 3823 5725 7162 8674
1138 2851 3867 5768 7222 8743
1213 2909 4040 5885 7239 8894
1244 3076 4101 6260 7370 9048
1314 3141 4230 6340 7403 9126

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 287306
2nd Prize Rs.7000/- 55024
3rd Prize Rs.3500/-
01636 02160 12078 17642 27619
39150 48399 70179 75054 91918
4th Prize Rs.200/-
0675 0737 0778 1176 2032 6180 7162
7867 8517 9524
5th Prize Rs.100/-
2460 3022 3046 4534 6846 7002 8114
8379 8655 9393
6th Prize Rs.50/-
0137 1950 3102 4248 5511 6947 8602
0189 2035 3159 4324 5535 7073 8862
0566 2076 3223 4373 5731 7149 8890
0607 2183 3465 4401 5775 7182 9035
0616 2199 3502 4460 5794 7366 9096
0643 2263 3535 4494 5944 7422 9177
0765 2309 3751 4508 6017 7595 9184
0868 2433 3768 4510 6036 7711 9322
0933 2470 3790 4609 6231 7784 9523
1050 2489 3828 4650 6272 7934 9723
1088 2500 3864 4740 6539 8230
1259 2608 3934 4885 6626 8268
1274 2724 4032 5275 6779 8347
1772 2787 4053 5346 6796 8431
1857 2946 4196 5436 6848 8581

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 583836
2nd Prize Rs.7000/- 47147
3rd Prize Rs.3500/-
04274 19255 21622 34775 63863
64661 71314 75720 79633 85002
4th Prize Rs.200/-
0299 1432 1771 2262 2272 2717 3906
5496 7935 8783
5th Prize Rs.100/-
0404 0895 1228 5035 5740 5990 7519
9133 9169 9456
6th Prize Rs.50/-
0182 1560 3454 5161 6040 7164 8885
0220 1965 3813 5207 6112 7171 9332
0326 2001 3856 5350 6244 7457 9391
0388 2075 3948 5443 6408 7571 9448
0413 2112 3962 5492 6610 7824 9547
0570 2173 4065 5508 6723 7923 9653
0705 2346 4140 5511 6745 7924 9714
0758 2420 4172 5517 6791 8337 9797
0837 2508 4361 5606 6842 8381 9899
1046 2547 4419 5631 6936 8409 9949
1184 2724 4527 5704 6942 8491
1262 2804 4763 5775 6976 8610
1323 2996 4772 5855 7011 8707
1405 3209 4808 5999 7065 8733
1519 3304 5119 6034 7138 8743

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 723753
2nd Prize Rs.7000/- 83618
3rd Prize Rs.3500/-
02955 08249 21250 29532 45050
51716 63852 63896 87283 94396
4th Prize Rs.200/-
0011 0180 1093 1660 3434 3786 6779
7123 7985 8921
5th Prize Rs.100/-
0738 0904 2361 2935 2960 6801 6867
7445 8369 8441
6th Prize Rs.50/-
0013 1244 2736 4560 6051 7904 9097
0111 1493 2917 4633 6057 7928 9242
0138 1558 2925 4868 6283 7958 9311
0143 1787 2941 4895 6570 8063 9384
0193 1832 3003 4906 6620 8259 9435
0265 1896 3104 4929 6733 8320 9890
0480 1934 3196 5040 6746 8436 9901
0565 1958 3630 5238 6755 8549 9907
0593 1999 3841 5326 6937 8589 9968
0652 2030 3980 5555 6972 8740 9971
0795 2058 4047 5628 7000 8747
1057 2071 4110 5660 7018 8815
1071 2345 4142 5678 7151 8892
1100 2556 4284 5708 7254 9004
1168 2566 4321 6005 7842 9056

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 642488
2nd Prize Rs.7000/- 72921
3rd Prize Rs.3500/-
09223 16023 16661 17423 42490
43113 49049 51550 73321 86410
4th Prize Rs.200/-
0755 2127 2175 2526 3312 3387 6261
6384 7461 7614
5th Prize Rs.100/-
0637 1102 1882 3935 4633 5581 5974
6781 7186 9161
6th Prize Rs.50/-
0012 1067 2845 4880 6414 7855 9508
0020 1074 2974 5008 6428 7982 9722
0025 1131 3028 5015 6674 8048 9729
0060 1411 3063 5448 6704 8095 9763
0092 1789 3078 5565 6850 8100 9823
0219 1926 3294 5566 7009 8137 9866
0263 2049 3316 5588 7060 8355 9904
0284 2169 3828 5771 7199 8461 9908
0290 2256 3905 5819 7238 8464 9913
0355 2368 3950 5866 7282 8565 9951
0467 2459 4103 5875 7497 8657
0471 2484 4225 5945 7544 9001
0619 2504 4400 5947 7546 9144
0724 2587 4515 6132 7601 9428
0763 2718 4649 6189 7636 9454

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 449439
2nd Prize Rs.7000/- 51961
3rd Prize Rs.3500/-
16381 27222 38428 49902 51410
62741 73217 73938 84979 95339
4th Prize Rs.200/-
0713 1278 1471 2082 3383 5681 7272
8770 9761 9991
5th Prize Rs.100/-
0282 0506 2282 2817 4610 4992 6900
7716 7944 8440
6th Prize Rs.50/-
0008 1224 2628 4262 5523 7118 9023
0105 1346 2678 4396 5561 7405 9034
0185 1377 2682 4412 5649 7418 9164
0227 1450 2766 4502 5705 7551 9570
0252 1614 2974 4525 5912 7588 9665
0353 1666 3119 4554 5942 7610 9681
0530 1672 3276 4692 6114 7975 9698
0538 1693 3616 4766 6406 7984 9752
0567 1887 3780 4880 6572 7997 9802
0647 1930 3787 4986 6636 8068 9857
0711 1940 3799 5155 6692 8075
0820 2044 3809 5207 6697 8131
0840 2398 3930 5245 6718 8463
0973 2531 4124 5332 6733 8849
1012 2556 4241 5374 6877 8936

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 315314
2nd Prize Rs.7000/- 94953
3rd Prize Rs.3500/-
15776 26861 37783 48909 59458
61388 72307 83137 83822 94488
4th Prize Rs.200/-
1251 1626 2470 4089 4758 5941 6471
6564 7259 8147
5th Prize Rs.100/-
0161 0840 5181 5226 6631 7130 7574
8481 8936 9316
6th Prize Rs.50/-
0004 1309 3406 5619 6874 7685 9037
0048 1342 3634 5717 6976 7904 9160
0283 1384 3737 5745 6988 7908 9416
0324 1630 3811 5842 7132 7909 9555
0460 1725 3974 5972 7305 8086 9583
0516 1893 4005 6021 7365 8101 9630
0721 2006 4009 6255 7385 8115 9741
0792 2229 4103 6295 7394 8126 9783
0915 2431 4438 6338 7404 8242 9839
0928 2437 4439 6420 7421 8393 9878
0969 2642 4796 6455 7430 8541
1035 2740 5407 6514 7586 8675
1105 2886 5514 6800 7593 8824
1152 3005 5560 6812 7627 8884
1274 3319 5609 6841 7639 9024

## వారం - వర్జ్యం

తేది : 24-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ.8.01, త్రయోదశి తె.5.55,
కృత్తిక రా.9.19, వ.ఉ.9.19-10.55,
దు.సా.4.11-4.55
శుభసమయం ఉ.6.00-6.50, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** లోహపు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. అప్పు చేసి కొన్ని ముఖ్యమైన పెట్టుబడులు పెడతారు.

**మిథునం :** ఇ-మెయిల్స్ వంటివి సకాలంలో చూసుకోవడం వలనలాభపడతారు. ధనలాభం.

**కర్కాటకం :** చేతిపని వారికి, కళా సాంస్కృతిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

**సింహం :** ఇష్టం లేకపోయినా కొన్ని పనులను చేయవలసి వస్తుంది. ఋణ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** విలువైన సమాచారాన్ని సకాలంలో తెలుసుకుని లాభపడతారు. వాహన యోగం.

**తుల :** దూరప్రాంతాల నుండి రావలసిన ధనం చేతికందివస్తుంది. క్రీడాకారులకు అనుకూలం.

**వృశ్చికం :** అత్యంత ఆశ్చర్యకరంగా ఎక్కువగా శ్రమించకుండానే మంచి ఫలితాలను సాధిస్తారు.

**ధనుస్సు :** భూ,వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి నేడు సహాయ పడతారు. స్వల్ప ధనలాభ సూచన.

**మీనం :** ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# వైభవంగా వైకుంఠద్వార దర్శనం

## బ్రహ్మ ముహూర్తంలోనే దర్శనం చేసుకొన్న పలువురు ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో శనివారం వేకువజామున 2గంటలకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకున్నాయి. విశేష పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ ప్రముఖులకు ఆలయంలోనికి ప్రవేశం కల్పించారు. వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి ప్రవేశించిన ప్రముఖులందరూ హారతి లేని లఘు దర్శనంలో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా కొలువై భక్తులను కటాక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో ఎంతో మోక్షంకలిగించే వైకుంఠద్వారంలో దేవదేవుడిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు చక్కగా దర్శనం ,వసతి సౌకర్యాలు కల్పించారని ప్రముఖులు అభినందించారు.

వైఖానస ఆగమోక్తంగా శనివారం తెల్లవారు జామున 1.45గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవడంతో బ్రహ్మముహూర్తంలో 2గంటల నుండి ఏకధాటిగా 3.30గంటల పాటు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్వి రమణ దంపతులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టీస్ సూర్యకాంత్, జస్టీస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, హిమాకోహ్లి, జస్టీస్ ఎస్ఎల్ భట్టి, కర్నాటక రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్‌గెహ్లోట్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ కిరణ్మయి, జస్టీస్ టి.రాజశేఖర్, జస్టీస్ సుజాత, రాష్ట్రమం త్రులు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, జలవన రుల శాఖమంత్రి అంబటిరాంబాబు, సామాచార పౌరసంబంధాల మంత్రి చెల్లుబోయిన వేణుగో పాలకృష్ణ, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, పశుసంవర్ధశాఖ మంత్రి సీదిరి అప్పల రాజు, పర్యాటకసాంస్కృతికశాఖ మంత్రి ఆర్‌కె రోజా, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, ఆదిమూల పుసురేష్, మేరుగనాగా ర్జున, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్, పినెపి విశ్వరూప్, సినీ నిర్మాత బండ్ల గణేష్,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ముఖ్య మంత్రి ఓఎస్‌డి ధనుంజయ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, సినీ నటుడు వసంత్‌రవి, ఎంపి రామ్మోహన్ నాయుడు, రఘురామకృష్ణమరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి చిన్నరాజప్ప, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, తెలంగాణా మాజీమంత్రి గంగులప్రభాకర్, బిజెపి అధికార ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, సినీనటుడు రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు నిమ్మలరామానాయుడు, బాలవీ రాం జనేయ స్వామి, ఏలూరి సాంబశివరావు, తెలంగాణా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తదితర అధికారులు,ప్రముఖులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ కలిపి 4,008 విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు. 150 టిక్కెట్లు కొనుగోలుచేయలేదు. వీరందరికీ స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు చక్కటి సంతృప్తికర దర్శనం చేయించారు. ఉదయం 5.14గంటల వరకు నిరంతరాయంగా ప్రముఖుల విఐపి బ్రేక్ దర్శనాలు కొనసాగాయి.

అంతకుముందు శుక్రవారం సాయం త్రం వరకు తిరుమలకు చేరుకున్న రాజ్యాం గపరిధిలోని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఎఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయంపరిధిలోని వెంకటకళానిలయం, రామరాజనిలయం,సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యంతోబాటు దర్శన టిక్కెట్లు జారీచేశారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశిన స్వర్ణరథంపై ‘శేషాద్రివాసుడు’



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న సప్తగిరులపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను విశేషాభరణాలంకృతుడ్ని చేసిన అర్చకులు బంగారురథంపై అధిరోహింపజేశారు. ఉదయం 9గంటలకు ఆలయం ముందు నుండి భక్తుల గోవిందనామస్మరణల మధ్య బంగారురథం కదలగా మహిళా భక్తులు అశ్వాలుగా రథాన్ని లాగి పారవశ్యులయ్యారు. ఉదయం చక్కటి వాతావరణంలో చల్లటిగాలులు వీస్తుండగా భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, వలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన స్వర్ణరథం ఎక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయనిస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతు లయ్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయం గారు, చిన్న జీయంగారు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసిం హకిశోర్, పాలక మండలి సభ్యులు ,ఆలయ డిప్యూటీ ఇవో లోకనాథం, అర్చకులు, తదిత రులు పాల్గొన్నారు.




రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులతో స్కూలు సిబ్బంది

## జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మూడు జిల్లాలు మధ్య జరిగిన జోనల్ పోటీల్లో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల గిరిజన విద్యార్థినులు ప్రతిభను చాటారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో ఈనెల 20, 21,22 తేదీల్లో జోన్..2లో భాగంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల పరిధిలో గల బుట్టాయిగూడెం, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, కె.ఆర్.పురం, మైలవరం, నందిగామ, విఆర్.పురం, విస్సన్నపేట, జీలుగుమిల్లి ప్రాంతాల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలకు చెందిన అండర్17, 19 జోనల్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్‌లో ప్రథమ స్థానం, టెన్నీకాయిడ్‌లో ప్రథమస్థానం, 200 మీటర్ల పరుగుపందెంలో రెండోస్థానాన్ని సాధించి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. ఈనెల 28, 29,30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల ఎంపికకు విద్యార్థినులు వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. గిరిజన విద్యార్థినులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడానికి మంచి తర్ఫీదుని ఇచ్చిన పిఇటి చోళ్ళ అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థినులతో పాఠశాల ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, వీరబాబు, సత్తిబాబు, విజయ్‌కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్‌బాబు, అరుణ కాంతి, దత్తు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైకుంఠ ఏకాదశి శోభ, వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్త జనం



ఎన్టీఆర్ జిల్లాలో ఉత్తర ద్వారదర్శనంలో శ్రీ చెన్నకేశవస్వామి

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో సందడి వాతావరణం నెలకుంది.స్వామివారు ఆయా వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు.వేకువ జామమునే ఆయా ఆలయాల్లో శ్రీమహావిష్ణువు వివిధ అవతరాలు.అలంకరాల్లో శ్రీదేవి సమేతుడై ఉత్సవ విగ్రహాలు సాక్షత్కరించడం భక్తులను ఆధ్యాత్మిక,అలౌకికానంద భరితులను చేసింది. వేకువ జాము నుంచే నిర్దేశిత గడియల వరకు ఉత్తర ద్వారంలో వేంచేసిన స్వామిని భక్తులు దర్శించుకుని తన్మయులయ్యారు.పలు శైవాలయాల్లోను స్వామివారు ఉత్తరద్వార దర్శనమించారు.ఇవాళ ముక్కోటి దేవతలు భూలోకానికి వచ్చి శ్రీమన్నారాయుడిని పూజిస్తారని పురాణగాథలు చెబుతున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరపరలు కలిసి వస్తాయని భక్తుల నమ్మకం, రాష్ట్రంలోని ప్రసిద్ధదేవస్థానాలైన తిరుమల తిరుపతిలో శ్రీవెంకటేశ్వరుడిని దర్శించే భక్తులు తరలివచ్చారు.వేకవ జాము నుంచే బారులు తీరి ఆయనను దర్శించుకున్నారు.చిన్నతిరుపతి, కాళ్ళ, భీమవరం, తిరుమలగిరి, వేదాద్రి, సింహాచలం, విజయవాడ,మంటాడ,మచిలీపట్టణం తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లోను, ఇతర వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకుంది. విజయవాడ శివారుల్లోని సీతానగరంలో చిన్న జీయరు స్వామి వారి ఆశ్రమ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశ శోభకన్పించింది.

### ద్వారకాతిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త: ఏలూరు, పశ్చిమ:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ముక్కోటి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి పర్వదినం శనివారం రావడం ఈరోజు వెంకటేశ్వర స్వామి వారికి అత్యంత ప్రాధాన్యత గల రోజు కావడంతో భక్తజనం ఆలయాల్లో పోటెత్తారు. ద్వారకాతిరుమలలో వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ఉత్తర ద్వారదర్శనం పొందెందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చేసారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు ఏర్పట్లను పర్యవేక్షించారు. వేకువ జాము నుండి భక్తులు గోవింద నామస్మరణతో క్యూలైన్‌లకు చేరుకున్నారు. వందలాదిమంది భక్తులు ఇరుముడితో స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు వైకుంఠ ద్వారదర్శనం పొందారు. తాడేపల్లిగుడెం, తణుకు, పాలకొల్లు, భీమవరం, నరసాపురం తదితర ప్రాంతాలలో ఆలయాలు కూడా భక్తజనకోటితో నిండిపోయాయి. నరసాపురంలో ఎంబరమన్నార్ ఆలయంలో వైకుంఠ ద్వారదర్శనం కోసం భక్తులు పోటెత్తారు. స్థానిక వశిష్ఠా నదిలో పుణ్యస్నానం ఆచరించారు.



ద్వారకాతిరుమలలో స్వామివారి దర్శనం

## ఎన్నారైలంటే జగన్‌కు గిట్టదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసమస్యలపై స్పందించే ఎన్నారైలను వేధింపులకు గురిచేయటం దుర్మార్గమని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించే ఎన్నారైలంటే జగన్‌రెడ్డికి గిట్టదని మరోసారి బట్టబయలైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. యష్ బొద్దులూరి అరెస్టు అప్రజాస్వామికమని, అక్రమ నిర్బంధాలతో ప్రజల గొంతు నొక్కే కుట్రకు జగన్‌రెడ్డి తెరలేపారన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. విదేశాల్లో ఉంటూ కూడా కన్నభూమిపై మమకారంతో ప్రజాసమస్యలపై నిర్భయంగా స్పందించే ఎన్నార యష్‌ను అరెస్టు చేయటం ప్రభుత్వ సైకో చర్యలకు అద్ధంపడుతోందన్నారు. అనారోగ్యంతో ఉన్న తల్లిని పరామర్శించటం నేరమా? అని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టులో దిగగానే అక్రమంగా అరెస్టు చేశారని, యష్ భద్రతపై సిఎం బాధ్యత వహించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు జగన్‌రెడ్డి తీరును ఖండించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.



# గుడివాడలో ఘనంగా కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహావిష్కరణ

## కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ,డిసెంబరు23,ప్రభాతవార్త:** గుడివాడ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనార్యాణ నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించి, నిలువెత్తు పూలమాలతో నివాళుల్పించారు.

ఒక వ్యక్తిగా గుడివాడలో ప్రస్థానం ప్రారంభించిన కైకాల సత్యనారాయణ, 8వందల చిత్రాల్లోనటించి లెజెండ్ గా ఎదిగిన మహోన్నతుడనీ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కొడాలి నాని కొనియాడారు. నాడు చంద్ర బాబు సూచనలతో పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయమని ఆయనతో ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా కైకాలను కోరిన వారిలో తాను ఉన్నానని, మచిలీ పట్నం పార్లమెంట్ సభ్యుడిగా కైకాల గెలవడమే కాక తన ప్రభావంతో ఏలూరు, తెనాలి పార్లమెంట్ సభ్యులను కూడా గెలిపించిన సత్తా కైకాలదని నాటి విషయాలను ఎమ్మెల్యే నాని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలోఉన్నత స్థాయికి చేరుకున్న అజాత శత్రువైన కైకాల జీవితం ఆదర్శప్రాయమని ఎంపీ వల్లభనేని బాలశౌరి కొనీయడారు.

విద్యాభ్యాసం పూర్తి చేసుకుని కళారంగంలో ఓనమాలు నేర్చుకున్న గుడివాడలో కైకాల విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన సోదరుడు సినీ నిర్మాత కైకాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైకాల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలశౌరి సత్కరించారు. అనంతరం కాపు సేవా సిమిత ఆధ్వర్యలో కైకాల వర్ధంతి సందర్భంగా అన్నాసమారాధన నిర్వహించారు. విగ్రహావిష్కరణ వేడుకల్లో కైకాల భార్య నాగేశ్వ రమ్మ, కుమారులు లక్ష్మీనారాయణ, వెంక టరామారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు కాపు సేవాసమితి అధ్యక్షుడు నల్లగంచు వెంకట రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటీ చండి కాపు సేవా సమితి పెద్దలు అళ్ళ చెన్నకేశవరావు, సుంకర గాంధీ, పంచకర్లవెంకట్, పొన్నూరు రామకృష్ణ అడబాల అప్పారావు, తోట శివాజీ, ఏపీ టిడ్కోడైరెక్టర్ పత్తివాడ చిన్నారి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రంగ నాయకమ్మ, ప్రభాకర నాట్య మండలి కార్యదర్శి మట్టారాజా, కైకాల కుటుంబ సభ్యులు, కళా కారులు, పెద్ద సంఖ్యలో కైకాల అభిమానులు కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.



కైకాల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొడాలి నాని

# సిబ్బంది కృషితో రైల్వే జోన్ అభివృద్ధి: రైల్వే వారోత్సవ వేడుకల్లో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ అభివృద్ధి పయనం వెనుక, అంకిత భావంతో పని చేసే సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే 68వ రైల్వే వారోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లో రైల్ నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జోన్ పరిధజలోని వివిధ విభాగాలకు, డివిజన్లకు 36 జోనల్ ప్రతిభా షీల్డులను, 77 మంది అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు జిఎం ధనుంజయులు, ఎస్‌డిజిఎం అరవింద్ మల్ఖేడ్, డిజిఎం ఎ.శ్రీధర్, ఆయా విభాగాల ప్రిన్సిపాల్ హెడ్స్, డిఆర్ఎంలు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం ఎకె జైన్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒక ముఖ్యమైన సంవత్సరాలలో ఒకటిగా జోన్ కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. రైల్వే నెట్‌వర్ క్‌ను 383.85 కిలోమీటర్ల ట్రాక్‌ను అదనంగా జోడించి, అనేక నూతన ప్రాంతాలకు తొలిసారిగా రైలు సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిషన్ ఎలక్ట్రిషన్ సాధించే దిశగా, జోన్ 2022-23లో నిర్ణీత వ్యవధిలో 1.017 రూట్ కిలోమీటర్లను విద్యుద్దీకరించి సరికొత్త రికార్డును నెలకొల్పా మన్నారు. జోన్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెం పొందించేందుకు అనేక చర్యలు తీసుకున్నామని చెబుతూ ముఖ్యంగా, జోన్‌లోని గోల్డెన్ క్వాడ్రి లేటర్ గోల్డెన్ డయాగో నల్ అలాగే హై డెన్సిటీ మార్గాల్లో రైళ్ల గరిష్ట వేగాన్ని గంటకు 130 కి.మీలకు పెంచామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తమ రైల్వే జోన్ రూ.21,635.49 కోట్ల ఆదాయాన్ని ఆర్జించమని, జోన్ చరిత్రలోని అత్యధికమన్నారు. వినియోగదారుల సౌలభ్యంపై నిత్యం ప్రత్యేక దృష్టి సారించామని, 131.854 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేయడం ద్వారా రూ.13,051.09 కోట్ల సరుకు రవాణా ద్వారా రెవెన్యూ సాధించామన్నారు. రైల్వే జోన్ పరిధిలో 80 మానవ రహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించడంతోపాటు 78 ఆర్‌యూ బిల్లు/ పరిమితి ఎత్తు సనబ్‌వేలు, 449 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్దరణ పనులను పూర్తి చేశామని, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి రైలు ప్రయాణికుల రక్షణ భద్రతను పటిష్టం చేయడం కోసం రైల్వే రక్షణ దళం సిబ్బంది ప్రస్తు




జిఎం జైన్ నుంచి అవార్డును అందుకుంటున్న సీనియర్ డిఇఇ (ట్రాక్షన్) సుదర్శన్‌రెడ్డి


సంవత్సరంలో అనేక కార్యకలాపాలు నిర్వహించి, 1,200 మంది తప్పిపోయిన నిరాశ్రయులైన పిల్లలను రక్షించడం జరిగిందన్నారు. అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా, జోన్ వ్యాప్తంగా 119 రైల్వే స్టేషన్‌లను దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల వ్యయంతో పునరాభజవృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు, సౌందర్య ఇంటీరియర్‌లు, సొగసైన ముఖ ద్వారం, ఆధునిక రైలు ప్రయాణికుల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్చి దిద్దబడుతాయన్నారు. గుంతకల్ డివిజన్‌కు సంబంధించి స్టేషన్ పరిశుభ్రతకు గాను జీఎం షీల్డ్ ఉత్తమ డీజిల్/ ఎలక్ట్రిక్ లోకో షెడ్ (జాయింట్‌గా) ట్రాక్‌యంత్రాల ఉత్తమ వినియోగంకుగాను (జాయింట్‌గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్‌గా) ఉత్తమ వినియోగదారులకుగాను (జాయింట్‌గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్‌గా) ఉత్తమంగా నిర్వహించబడే సుదూర రైలు, ఉత్తమంగా నిర్వహించబడే ఏఆర్‌టి షీల్డ్‌లను గుంతకల్లు డివిజన్ అందుకున్నది. రైల్వే వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న సీనియర్ డిఇఇ /ట్రాక్షన్‌గా పనిచేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డి తోపాటు మరో పది మందితో కలిపి జోన్ వ్యాప్తంగా 77 మందికి జీఎం వ్యక్తిగత అవార్డులను అధికారులు, సిబ్బందికి అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా జీఎం జైన ప్రదానం చేశారు.

# ఉత్తరద్వారంలో సింహాద్రినాథుడు

## నీలాద్రిగుమ్మం వద్ద పుష్పాలంకరణ

## గోవింద నామంతో మార్మోగిన సింహగిరి

**సింహచలం ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఆరాద్య దైవం శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి ఉత్తర ద్వార దర్శంనకు (వైకుంఠ ద్వారం)ముస్తాబౌతున్న పెద శేషవాహనం ముక్కోటి దేవతలు శ్రీమన్నరాయణుడిని కనులారా దర్శించుకునే రోజు వైకుంఠ ఏకాదశి .ఈ ఏకాదశి వైష్ణవ భక్తులకు పవిత్రమైనది. తిరుమల సహ అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తరం వైపు ఉండే ద్వారాన్ని తెరుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే సకల పాప నివారిణితో పాటు వైకుంఠ ప్రవేశం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఏకాదశి నాడు వ్రతం ఆచరించడం వల్ల శ్రీమన్నారాయణుడిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం ,బ్రహ్మరంధ్రం రెండు తలుపులతో ఇమిడి ఉంటుందని ,వీటిని తెరిస్తే యోగి పుంగవులకు భగవంతుడి దర్శనమవుతుందని ,అది కేవలం ఈ మార్గశిర మాసంలోనే వస్తుందంటున్నారు. దీనినే ఉత్తర ద్వార దర్శనమని అంటారు. ధనుర్మాసంలో స్వామివారిని ఉత్తర ద్వారముఖంగా చూడాలని పెద్దలు చేప్తారు. ముక్కోటీ ఏకాదశి పర్వదిన సందర్భంగా వరహానరసింహాడు వైకుంఠనారా యణుడు అలంకారములో భక్తుకోటికి తన దివ్యదర్శన భాగ్యాని అనుగ్రహించారు. పట్టుపీతంబరాలు,సర్వాభరణాలను సింగారించుకుని శ్రీదేవి,భూదేవి సమేతంగా శేషతల్పారుడై ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. ఉత్సవంలో భాగంగా తెల్లవారు జామున సుప్రభాత సేవతో వైదికులు సింహాద్రి నాడుడిని మేల్కొలిపారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి అర్చకులు షోడశోపచారాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులు గోవిందరాజులస్వామి వారికి వైకుంఠ నారాయణుడి అలంకారం చేశారు. ఉభయ దేవీలనుసర్వాభరణ శోభితంగా స్వామి వారికి ఇరువైపులా ఆశీనులను చేశారు. ఉభయ దేవేరులతో కలిసి వైకుంఠ నారాయణుడు శేష వాహనం పై బేడా తిరువీధికేగారు ,దూపదీపసేవలతో నాదస్వర వాయిద్యాలు ,వేద పండితులు పారాయణలు నడుమ వాయ్యరమైన నడకలతో సింహచలేశుడు ఉత్తరద్వారంలోకి ప్రవేశించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి ,ఆర్డిఓ భాస్కర్‌రెడ్డి ,వైదిక పెద్దలు వ్యవస్థాపక కుటుంబానికి తోలి దర్శనం చేయించారు. ట్రస్టుబోర్డు ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు ఉత్తరంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని ఆలయ ప్రాంగణంలోని వైకుంఠ ద్వారంలోకి తోడ్కొని వచ్చారు. పుష్పమాలిక ,విద్యుత్ దీప శ్రేణులతో అలంకారించిన వైకుంఠ వేదిక పై వరహానరసింహాడు ఆశీనుడయ్యాడు. స్వామివారి రాక కోసం చలి సైతం లేకచేయక ఎదురుచూస్తున్న భక్తులు ఒక్కసారిగా గోవిందనామస్మరణ చేశారు.



తెల్లవారుజామున 5గంటలు నుండి మధ్యహ్నాం 12వరకు భక్తులు ఉత్తరద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసం మంత్రుల ఛాంబర్స్‌లో నిర్ధిష్టమైన సమయం ప్రత్యేక అనుమతులు కల్పించేందుకు అధ్యయంచేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతి నెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజుల పాటు నిర్వహించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరా



బాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు. ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయ వాతావరణంలోప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌నువారికి తెలియజేయాలనిపేర్కొన్నారు.

# ప్రజాభవన్‌కు సమస్యల వెల్లువ

**మాదగాని మహేష్**

తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాలనలో ప్రత్యేకముద్ర కనిపిస్తుంది. ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ యత్నాలు చేయడం ప్రజల్లో ఉత్సాహం పెంచింది. ప్రభుత్వానికి తమ బాధలు చెప్పుకునేందుకు ప్రజలు ప్రగతిభవన్ వైపు వెళ్లడం విశేషం. ప్రగతిభవన్ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌గా మారిన తర్వాత ప్రజలు వేలసంఖ్యల్లో వచ్చి వినతులు సమర్పిస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలోనే రాబోతున్నది ప్రజా ప్రభుత్వం..అన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన క్షణం నుంచి అదే దిశగా అడుగులువేస్తున్నారు. బాధ్యత స్వీకరణకు ముందే ఆదిశగా అందరికీ సంకేతాలు ఇచ్చిన సిఎం క్రమంగా తమ ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థమయ్యేలా చేస్తున్నారు. అందులో అత్యంత కీలకమైనది ప్రజావాణి. ప్రజలనుంచి ముఖ్యమంత్రే వినతులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం కేంద్రంగా ఇప్పుడు పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. వారంలో రెండు రోజులు నిర్వహిస్తున్న ప్రజావాణికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. తెల్లవారుజామున 5గంటలకే రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి పంజాగుట్ట, బేగంపేట్ ప్రాంతాలకు చేరుకుని అక్కడి నుంచి ప్రజాభవన్‌కు వచ్చి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు. దీంతో ఉదయం 9గంటల వరకు ప్రజాభవన్ ముందు కిలోమీటర్ల మేర క్యూలైన్ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌వద్ద క్యూలో ప్రజలకు ఎక్కుసేపు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వచ్చినవారి నుంచి వెంట వెంటనే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అందులో కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుండగా మరికొన్నింటికి ఆయా శాఖల వద్దకు పంపిస్తున్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల్లో అధికశాతం భూముల తగాదాలు, ఇండ్లు ఉద్యోగాలు, పెన్షన్లు వంటివి అధికంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతటి ప్రజాదరణ ఉన్న ప్రజావాణి విషయంలో ప్రభుత్వ ఆలోచనలు ఏంటి అనేదానిపై పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. తొలిరోజు ప్రజాదర్బార్ పేరుతో ప్రారంభించిన ఈకార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమ స్యలు తెలుసుకున్నారు. ఆ తర్వాత ప్రజాదర్బార్ పేరునుప్రజావాణిగా మార్చారు. అప్పటినుంచి ఒక్కోవారం ఒక్కోమంత్రి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఒకవేళ వారు హాజరుకాలేకపోయినా ప్రజావాణి నోడల్ అధికారి దాసరి హరిచందన బాధిత ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం తరపున భరోసా ఇస్తున్నారు. అయితే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్‌లోనే నిర్వహించడంవల్ల రాష్ట్రం మొత్తం నుంచి ప్రజలందరూహైదరాబాద్‌కే రావాల్సి వస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌లోనే కాకుండా నియోజక వర్గాల్లోనూ ఎమ్మెల్యేలతో నిర్వహిస్తే బాగుంటుందన్న వాదనలు సైతం వినిస్తున్నాయి. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో నిర్వహించడంవల్ల స్థానిక సమస్యలు ఎక్కడికక్కడే త్వరగా పరిష్కారమవడమే కాకుండా ప్రజలకు హైదరాబాద్ దాకావచ్చే ఇబ్బంది కూడా తగ్గుతుందని పేర్కొంటున్నారు.



సార్ నాకు అర్హత ఉన్నాపెన్షన్ రావడం లేదు..విఆర్‌వో, ఎమ్మార్వోలచుట్టూ తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోయాయి. నన్ను ఎవరూ పట్టించు కోవడం లేదు. ఇక్కడికివస్తే పెన్షన్‌వస్తదని చెప్తే నల్గొండ నుంచి వచ్చినా ఎలాగైనా నాకు పెన్షన్ ఇప్పించండి సార్ అంటూ వృద్ధుడి ఆవేదన. లక్షలు పెట్టికొనుకున్న భూమిని ఒనేత కబ్జాచేసి మమ్మల్ని వేధిస్తున్నాడు. ఆయన నుంచి మమ్మల్ని, మా భూమిని కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్న కుటుంబాలెన్నో. ధరణి పోర్టల్‌వల్ల తమ భూములు పోయాయని, సిట్టింగ్ ఎమ్మెల్యే లు తమ భూములను కబ్జా చేశారని వివిధ జిల్లాల నుంచి బాధితులు తమ సమస్యలను స్థానిక అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని దీంతో తమ సమస్య ఇక్కడ పరిష్కారమవుతున్న నమ్మకంతో వచ్చామని చెబుతున్నారు. కాగా ఇప్పటివరకు దాదాపు 20వేలకుపైగా దరఖాస్తులు ప్రజాభవన్‌కు వచ్చినట్లు తెలుస్తుంది. మంగళ, శుక్రవారాల్లో ఒక్కోరోజు 3నుంచి 4వేల దరఖాస్తులనుస్వీకరిస్తున్నట్లు సమాచారం. గతప్రభుత్వం పరిష్కారం చూపని ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందన్న నమ్మకంతో వినతిపత్రాలతో ప్రజావాణికి వస్తున్నామని అర్జీదారులు చెబుతున్నారు. చాలా ఏళ్లుగా స్పౌజ్ బదిలీలపై ఉద్యోగులు అనేక ధర్నాలు, ర్యాలీలు చేపట్టినా సమస్య తీరకపోవడంతో ప్రజావాణికి వచ్చామని తెలిపారు. ఈసర్కారైనా తమసమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో తాము నష్టపోతున్నామంటూ ఆటోడ్రైవర్లు తమగోడు వినిపించారు. అందరిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ప్రయాణంవల్ల గిరాకీ లేక తాము భారీగా నష్టపోతున్నామంటున్నారు. తనతల్లికి ఫించన్ రాక ఇంటి పనులు చేస్తూ తనను పోషిస్తుందని, తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని ఓచిన్నారి దరఖాస్తుతో వచ్చి కన్నీటిపర్య తమైంది. అలాగే ధరణి పోర్టల్ వల్ల తనతండ్రి పేరిట ఉన్న భూమి కనిపించకుండా పోయిందని ఓరైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకమహిళ తనకు రెండుసార్లు గుండె సంబంధిత ఆప రేషన్ అయ్యిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించింది. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్రంకోసం పోరాడి తనరెండు కాళ్లు, చేతులు పోగొట్టుకున్న నాగరాజు అనేవ్యక్తి ప్రజావాణిని ఆశ్రయించాడు. గత ప్రభుత్వం తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని, కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కరీంనగర్ నుంచి వచ్చిన 62ఏళ్ల వితంతువు లక్ష్మమ్మ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం తనకు ఇళ్లు ఇస్తామని హామీఇచ్చింది. కానీ ఓడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నాకుసాయం చేస్తుందని ఆశిస్తున్న అని పేర్కొంది. అలాగే నగరంలోని బోరబండ నుంచి వచ్చిన శారీ రక వికలాంగురాలు హరిత సిఎం రేవంత్‌రెడ్డి రజినీకి అందించిన విధంగానే తనకు మద్దుతుఇస్తారని ఆశిస్తున్నానంటూ వినతిసమర్పించింది. తానుకూడా ఇంటర్మీడియట్ పూర్తిచేశానని తనకుటుంబాన్ని నడపడానికి ఎలాంటి ఉద్యోగం లేదని తెలిపింది. అలాగే మెదక్ నుంచిఇద్దరు దంపతులు వచ్చి ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పోరాడుతున్న తమ 10 ఏళ్ల కుమారుడికి చికిత్సకోసం ప్రభుత్వం నుంచి 10లక్షల సహాయం చేయాలని కోరారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్క రించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసంమంత్రుల ఛాంబర్స్‌లో నిర్ధిష్టమైన సమయం ప్రత్యేకఅనుమతులు కల్పించేందుకు అధ్యయం చేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతినెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజులపాటు నిర్వహించి వారిసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరాబాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు. ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజులపాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగుచర్యలు తీసుకోవాలనిఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్యమంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయవాతావరణంలో ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌ను వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. ●

---

రాష్ట్రం

మధ్యప్రదేశ్

# 'చేతి'కి మరో గాయం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల ఫలితాలు నేతల భవిష్యత్తును మార్చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఆ నాయకులు పూర్తిగా మరుగునపడే పరిస్థితి కూడా ఏర్పడుతూంటుంది. మరికొన్ని సందర్భాలలో ఊహించని విధంగా రాజయోగం పడుతుంది కూడా. రాజస్థాన్ విషయంలో గతవారం అది చూశాం. తాజాగా అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాలలో మరొక పెద్ద రాష్ట్రం మధ్యప్రదేశ్. ఇక్కడ బిజెపి అధికారంలో ఉంది, ఎన్నికలలో మళ్లీ లభించిన విజయంతో ఆ పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. కానీ మరింతగా నష్టపోయింది కాంగ్రెస్‌పార్టీయే. గతంలో రాష్ట్రంనుంచి ఎందరో జాతీయస్థాయి నాయకులున్న కాంగ్రెస్ కనీసం గత ఎన్నికలలో లభించిన సీట్లనైనా తాజా ఎన్నికలలో సాధించలేకపోయింది. ఓట్లశాతం కూడా పెంచుకోలేకపోయింది. కమల్‌నాథ్ వంటి మాజీ సిఎంలు, సీనియర్ లీడర్లు కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్‌లో అధికంగానే ఉన్నారు. అంతేగాక పార్టీకి నిరంతరం వెన్నుదన్నుగా ఉండే రాహుల్‌గాంధీ ఈసారి మధ్యప్రదేశ్‌పై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించి, ఏవిధంగానైనా విజయం సాధించాలనే దీక్షతో కృషి చేశారు. అయినా పార్టీ అనుకొన్న రీతిలో ఫలితాలు సాధించలేకపోవడం గమనించవలసిన విషయం. అంతకుముందు పరిస్థితి ఎలా ఉన్నా, గత20యేళ్లలో మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. వరుసగా ఐదవసారి (మధ్యలో స్వల్పకాలం మినహా)బిజెపి అధికారంలోకి వస్తే, కాంగ్రెస్ వరుసగా మరోసారి తన ఓటు శాతాన్ని మరింతగా పోగొట్టుకొంది. దిగ్విజయ్ సింగ్, కమల్‌నాథ్ తదితర నేతలు కాలికిబలం కట్టుకొని పార్టీవిజయం కోసం ప్రచారం చేసినా సింహాసనం అందనంత దూరంలోనే ఉండిపోయింది. ప్రభుత్వ వ్యతిరేక పవనాలువీస్తున్నాయనీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వ్యతిరేకంగా నిర్ణయం ప్రకటించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారనీ భావించిన కాంగ్రెస్ నేతలు ఆ అవకాశాన్ని జారవిడుచుకోరాదనే భావించారుగాని, ఐదు ప్రధాన ప్రాంతాలలో ఒక్కచోట కూడా ఆశించిన రీతిలో సీట్లు సాధించలేకపోయారు. అత్యధిక సీట్లు ఉన్న మాల్వా ప్రాంతం కాంగ్రెస్‌కు కొంత ఆశాజనకంగా కనిపించింది కానీ, మిగిలిన నాలుగుప్రాంతాలు మొండిచేయి చూపించాయి. మాల్వాలో 66 సీట్లు ఉండగా గత ఎన్నికల కంటె కాంగ్రెస్ 12సీట్లను పెంచుకోగలిగింది. 2018 ఎన్నికల్లో పార్టీకి 356 సీట్లురాగా, ఈ ఎన్నికల్లో అవి47కు పెరిగాయి. అదే సమయంలో బిజెపికి 28 నుంచి 18కి తగ్గాయి. ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాంగ్రెస్ ఓట్ల శాతాన్ని కూడా పెంచుకోగలిగింది. బుందేల్‌ఖండ్‌లోని 56 సీట్లలో కాంగ్రెస్‌కు 16 నుంచి 10 సీట్లకు తగ్గగా, బిజెపికి 38 నుంచి 46కు పెరిగాయి. అలాగే మహాకౌశల్ ప్రాంతం



కమల్‌నాథ్

లోని43సీట్లలో కాంగ్రెస్‌కు 28నుంచి 17కుపడిపోగా, బిజెపికి 14 నుంచి 26కు పెరిగాయి. గ్వాలియర్-చంబల్‌ప్రాంతంలో 34 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 26నుంచి 16కు పడిపోగా, బిజెపికి 7నుంచి 18కి పెరిగాయి. ఇక మధ్య భారత్ ప్రాంతంలో 31 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 9నుంచి 5కు పడిపోగా, బిజెపికి 22నుంచి 26కు పెరిగాయి. ఇలా నాలుగు ప్రాంతాలలో బిజెపి తన సీట్లు గణనీయంగా పెంచుకోగా, కాంగ్రెస్ గత ఎన్నికల్లోవచ్చిన సీట్లను సైతం పోగొట్టుకొంది. అసెంబ్లీలోని మొత్తం 230సీట్లలో అత్యధికంగా 163సీట్లతో బిజెపి విజయం సాధించగా, కాంగ్రెస్ అతి తక్కువగా 66సీట్లు మాత్రమే సాధించగలిగింది. గతంలో అధికారంలో ఉన్న రాజస్థాన్‌లోనూ కాంగ్రెస్ 69సీట్లకు పడిపోవడం గమనించవలసిన మరో అంశం. 2013 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపికి165 స్థానాలు రాగా మళ్లీ ఆ సంఖ్యకు దగ్గరగా ఈఎన్నికల్లో సీట్లను సాధించగలిగింది. ఆఎన్నికల్లో కాంగ్రెస్‌కు 58సీట్లు మాత్రమే వచ్చాయి. బిజెపికి 44.8 శాతం, కాంగ్రెస్‌కు 36.38 శాతం ఓట్లు లభించాయి. ఇక 2018 ఎన్నికల్లో కాంగ్రెస్40.8 శాతం ఓట్లతో 114 సీట్లు సాధించి బిఎస్‌పి, స్వతంత్రుల మద్దతుతో అధికారాన్నిచేపట్టింది. కమల్ నాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, తర్వాత 15నెలలకే కాంగ్రెస్ అగ్రనేత జ్యోతిరాదిత్యసింధియా తనవర్గం ఎమ్మెల్యేలతో బిజెపిలోకి ఫిరాయించారు. దానితో కమల్‌నాథ్ ప్రభుత్వం కుప్ప కూలింది. శివరాజ్ సిఎంగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నిజానికి రాష్ట్రంలో బిజెపిలోకూడా అంత సంతృప్తికరమైన పరిస్థితులు ఏమీలేవు. గత రెండేళ్లుగా గ్రూపుతగాదాలు పెరిగిపో యాయి. వాటి మధ్య బిజెపి అత్యధిక మెజారిటీ సాధించగలిగిందంటే ఆ విజయంలో అధికశాతం శివరాజ్ సింగ్‌కే లభిస్తుంది. కానీ కాంగ్రెస్‌లో అటు దిగ్విజయ్‌గాని, కమల్‌నాథ్‌గాని పార్టీకి పూర్వవైభవం తేలేకపోయారంటే దానికి వారిద్దరే ప్రధాన కారణంగా కనిపిస్తారు. తెలంగాణలో సాధించిన విజయం ఒక్కటే కాంగ్రెస్‌కు దక్కిన ఊరటగా భావించవచ్చు. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో ఉన్నఅధికారాన్ని కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లోనూ అధికారం దక్కకపోవడంతో ఈఐదురాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్‌కు ఎక్కువ నిరాశను కలిగించాయనే చెప్పాలి. ఆయా రాష్ట్రాలలో బిజెపికి గట్టిపోటీఇచ్చి ఓడిపోయామనే సంతృప్తి సైతం మిగలకుండా కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య కుదించుకుపోయింది. మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడింట రెండువంతుల సీట్లు బిజెపికే దక్కగా, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో గెలుపురేఖకు ఆమడ దూరంలోనే కాంగ్రెస్ ఆగిపోయింది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని ప్రిపోల్ సర్వేలు బిజెపితో హోరాహోరీ పోరు ఉంటుందని ఎగ్జిట్ పోల్ సర్వేలుపేర్కొన్నాయి. అయోధ్యలోనిర్మిస్తున్న రామాలయం ప్రభావం వల్ల తాముసీట్లు గెలుచుకోలేకపోయామనికాంగ్రెస్ నేతలు చెబుతున్నా, కమల్‌నాథ్ పూర్తిబాధ్యత వహించవలసి ఉంటుందనే చెప్పాలి పార్టీ పగ్గాలు కమల్‌నాథ్ నుంచి తప్పించి తాజాగా మాజీ మంత్రి జితుపట్వారీకీ అప్పగించారు. ఎన్నికల ముందే ఈ మార్పు జరిగి ఉంటే కనీసం మరి కొన్ని సీట్లయినా కాంగ్రెస్ పెంచుకొని ఉండేదేమో అనిపిస్తుంది. కాంగ్రెస్ తన వ్యూహాలను మరింత మెరుగుపరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

---

దేశం

పాకిస్థాన్

# పాక్ రాజకీయాల్లో ఇమ్రాన్ ఎదురీత

**గన్ని మోహన్**

రాజకీయాల్లోకిప్రవేశించి ప్రజలకు సేవచేయాలనుకునే నాయకులకు ఇటీవలికాలంలో జైలుగండం ఎక్కువైంది. వీటిలో పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఇప్పుడు ఎదురీత తప్పడం లేదు. అధికారపక్షం నమోదుచేసిన కేసులు ఆయన్ను వెంటాడుతున్నాయి. అధికారపక్షం కాకపోయినా సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో దర్యాప్తు సంస్థలు నమోదుచేసిన కేసులే175కిపైగా ఉన్నాయి. వీటిలో కొన్ని శిక్షలుపడ్డాయి కూడా. వాటిలో తోషాఖానా కేసు ఒకటి. వాటిలో జైలుశిక్ష అనుభవిస్తున్న తరుణంలోనే మరో కేసు వెంటాడింది. ప్రభుత్వరహస్యాలు ఇతరదేశాలకు వ్యాపింపచేసారన్న అభియోగాలపై మరోకేసు ఆయన్ను వెంటాడింది. ఈకేసులో ఆయనకు బెయిల్ లభించినా ఇతరత్రా కేసులు ఇంకా వెంటాడుతున్నాయి. అయినా కూడా రాజకీయాల్లో మడమ తిప్పేదిలేదని చెపుతున్నాడు క్రికెట్ నుంచి ప్రజా జీవితంలోకి ప్రవేశించిన ఇమ్రాన్‌ఖాన్. క్రికెట్‌లో కెప్టెన్సీతో రాణించినా రాజకీయాల్లో తనకెప్టెన్సీ కొంతకాలంపాటే నడిచింది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ పెట్టినప్పటినుంచి వెనుదిరిగి చూడకపోయినా ఇపుడు పదవీచ్యుతితోఆయనపై సంకీర్ణ ప్రభుత్వం ఫోకస్ పెంచిందనడంలో ఎలాంటి అనుమానం లేదు. బెయిల్ లభించడం ద్వారా పిటిఐ అధినేత తనపార్టీని పటిష్టంచేయడంతోపాటు ఎన్నికల్లో పోటీచేసి మళ్లీ గెలిచే పట్టుదలతో కనిపిస్తున్నాడు. క్రికెట్ నుంచి ప్రధానిగా ఎదిగిన 71 ఏళ్ల ఇమ్రాన్ ఎన్నికల కమిషన్ దాఖలుచేసిన కేసులోనేప్రస్తుతం అరెస్టు అయ్యారు. అయితే ఇస్లామాబాద్ హైకోర్టు మాత్రం ఆయన మూడేళ్ల జైలుశిక్షను కొట్టివేసింది. ఇతర కేసులదృష్ట్యా ఆయన ఇంకా జైలులోనే మగ్గాల్సి వస్తోంది. శిక్ష పక్కకుపోకపోవడంతో ఆయన ఇప్పటికీ ఎన్నికల అనర్హతవేటులోనే కొనసాగుతున్నాడు. ఒపక్క అనర్హత కేసులు కొనసాగుతున్నా పిటిఐ నాయకుడు ఈసారి ఎన్నికల్లో మూడు స్థానాల నుంచి పోటీచేస్తారని పార్టీనేతలు ప్రకటించారు. వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఇమ్రాన్ మూడు కేంద్రాలనుంచి పోటీచేస్తారు. జైలులోఉన్న పిటిఐ నేతస్థానంలో ఇపుడు పిటిఐ చీఫ్‌గా బారిష్టర్ గోహార్‌ఖాన్ వ్యవహరిస్తున్నారు. ఆయన నామినేషన్ పత్రాలను మేమే దాఖలుచేస్తామని, ఆ దేవుడు ఆయన్ను పోటీ చేయాలని కోరుకుంటున్నాడని చెప్పుకుంటూ వచ్చారు. అధికార పార్టీ ముస్లింలీగ్ ప్రధాని అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌పోటీచేయనున్న ఖైబర్ ఫక్తూన్‌క్వాలోని బునేర్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తానని ప్రకటించారు. ఐదేళ్లపాటు పాక్ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హతవేటు వేసింది. తోషాఖానా కేసులోనే ఆయన ఈశిక్ష అనుభవించాల్సి వస్తోంది.



ఇమ్రాన్ ఖాన్

అంతేకాకుండా ఆయన పదవీచ్యుతి తర్వాతనే మరిన్ని కేసులు ఆయన్ను వెంటాడుతున్నారు. ఇప్పటికీ తమపై అధికారపక్షం అడ్డంకులు సృష్టిస్తోందని, తమ ఉపాధ్యక్షుడు షా ముహ్మద్‌ఖురేషి నామినేషన్ పత్రాలను ఆడియాలా జైలులో చించివేసారని ఆరోపించారు. సైఫర్ కేసులో ఇమ్రాన్‌తోపాటు ఖురేషికూడా శిక్ష అనుభవిస్తున్నారు. అందువల్లనే పార్టీకోసం త్యాగాలు చేసినవారికే ముందు ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని గోహార్‌ఖాన్ ప్రకటించారు. ఇతర అభ్యర్థులుకూడా పోటీకి అవకాశం ఉంటుందని, అయితే ఎక్కువ శాతం పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకుని ఉన్న వారికే దక్కుతాయన్న సంకేతాలు ఇవ్వడంతో నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఇపుడు పార్టీ పత్రం కోసం ఎగబడుతున్నారు. పిటిఐ పరంగా ఎన్నికల్లో ఇమ్రాన్ పోటీపైనే సర్వత్రా ఉత్కంఠ రేకెత్తుతోంది. బెయిల్ వచ్చినా ఆయన ఇప్పటికీ జైలులోనే ఉండాల్సి రావడం, ఈలోపు మరోకేసును సత్వర విచారణ జరిపి తీర్పువచ్చేవిధంగా చేయాలని చూస్తోందని పిటిఐ నేతలు చేస్తున్న ఆరోపణలకు అనుగుణంగానే పాక్‌లో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక చోట్ల పిటిఐ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, నామినేషన్లు చించివేస్తున్నారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వచ్చే ఫిబ్రవరిలోపు ఇమ్రాన్ జైలునుంచి విడుదలకాగలిగితేనే ఆయన ఎన్నికల్లో పోటీచేయగలుగుతారు. ఈలోపు మరోకేసు తీర్పు వచ్చిందంటే ఆయన భవిష్యత్తు కారాగారంలోనే తెల్లవారిపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పుడున్న సైఫర్ కేసులో పదిలక్షలపాక్‌రూపాయల పూచీకత్తును సమర్పించినా ఇపుడు తోషాఖాన కేసు ఇప్పటికీ ఆయన్ను వెంటాడుతోంది. ఈ కేసులో ఎఫ్ఐఎ తన ఛార్జిషీటులో ఇమ్రాన్‌ఖాన్ ఆ పత్రాలను ఇప్పటికీ వెనక్కి ఇవ్వలేదని ఆరోపించింది. అధికారిక రహస్యాల చట్టం కింద విచారణ జరిగిన ఈ సైఫర్‌కేసులో రెండుసార్లు ఆయన జైలుకువెళ్లాల్సి వచ్చింది. ఆడియాలా జిల్లా జైలులో గత అక్టోబరులో ఒకసారి, తిరిగి డిసెంబరులో రెండోసారి జైలుకువెళ్లాల్సివచ్చింది. 2022 ఏప్రిల్‌లో పదవీచ్యుతి పొందిన తర్వాత పిటిఐ అధినేతపై సుమారు 150కిపైగా కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ కూడా ఇపుడు విచారణకు వస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆయన్ను సైఫర్ కేసులో అరెస్టు చేసినపుడు మిలిటరీస్థావరాలపై దాడులు చేసారన్న అభియోగాలతో కేసులు ఎక్కువ నమోదయ్యాయి. ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టించే విధంగా ప్రేరేపించారని, కుట్రలు చేసారన్న అభియోగాలు తీవ్రస్థాయిలో నమోదుకావడంతో ఇమ్రాన్ రాజకీయ జీవితం మొత్తం అగమ్యగోచరంగా మారింది. అయినా కూడా పాక్‌లో ఇవన్నీ మామూలే నవాజ్‌షరీఫ్ కూడా జైలుజీవితం గడిపిన నాయకుడే. రాజద్రోహం కేసులకింద మాజీఅధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్ పైనా కేసులు విచారణజరిగాయి. అయితే ఆయన సౌదీకి వెళ్లి అక్కడే ఆశ్రయం పొందారు. ఇపుడు తాజాగా పొలిటికల్ గ్లామర్‌హీరోగా పేరుపడ్డ ఇమ్రాన్ వచ్చే ఎన్నికల్లో పోటీచేసే వీలుంటుందా? మూడు నియోజకవర్గాల్లో నామినేషన్ పత్రాలు దాఖలయినా ఎన్నికల నాటికి విడుదలయి వస్తారా అన్నవి ఇప్పటికీ వెంటాడుతున్న ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ●

---

# గత ఎన్నికల నుండి గుణపాఠాలు నేర్చుకోవాలి

**బి.లలితానంద ప్రసాద్**

మినీ జనరల్ ఎన్నికల లాంటివి ముగిసి ఫలితాలు వచ్చాయి. ఆయా రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో ఒక్క మధ్యప్రదేశ్ తప్ప గతంలోని ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయి. తద్వారా నూతనంగా ఏర్పడిన, ఏర్పడుతున్న ప్రభుత్వాలకు దిగిపోయిన పాలకులు అనేక పాఠాలు నేర్పుతున్నారు. వాటిలో అనేకం గుణపాఠాలు లాంటివి. వాటిని నిశితంగా గమనించి అవి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం అధికారంలోకి వచ్చిన వారికి, వారిని ఎంపిక చేసుకున్న వారి అవసరాలు తీర్చడంలో ఎంతగానోఉంది. అప్పుడే వారి ఎంపికకు అర్థం ఉంటుంది. ఏ కొంతైనా ప్రజాస్వామ్యం బతికి బట్ట కడుతుంది. అప్పుడే బడుగుల చీకటి జీవితాల్లో ఏ కొంతైనా వెలుగురేఖలు ప్రసరించే అవకాశం ఉంటుంది. 'రాజకీయాల్లో ఆత్మహత్యలు తప్పహత్యలుండవు' అనటానికి ఈ ఫలితాలు మరోసారి రుజువు పరుస్తున్నాయి. ఇది పాలకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాల్సిన అంశం. ఇక తెలంగాణకు సంబంధించి ఎందరెందరో పరిశీలకులు, విశ్లేషకులు, మేధావులు దిగిపోయిన నాయకత్వంపై సునిశిత అంశాల ప్రస్తావనతో పదునైన బాణాలు టీవీలు, పత్రికలు, సోషల్ మీడియా సాక్షిగా ఎక్కు పెడుతున్నారు. వాటిలో అనేకానేకం వాస్తవాలే. ఎవరు కాదనలేనివే. అయితే ఇవన్నీ వీరంతా చెబుతున్నట్లు వారిలో కొత్తగా ఈఎన్నికల సందర్భంలోనే వెలికిరాలేదు. వారి వాచాలత, ప్రత్యర్థుల పట్ల ఉపయోగించే భాష, బహిరంగ ప్రవర్తన, నిర్ణయాలలో నిరంకుశ ధోరణి, కార్యాచరణలో నియంతృత్వం పోకడలు, ఎవరికీ అందుబాటులో లేకపోవడం, చెప్పేవాటికి చేసేవాటికి పొంతన లేకుండా ఉండడం, రాజ్యాంగ వ్యవస్థలపట్ల దృక్పథం/ వాటితో నెలకొల్పిన సంబంధాలు, నోరు ఉన్నవారిని వశం చేసుకునే తీరు, ప్రజలపట్ల/ ప్రత్యర్థుల పట్ల కనీస గౌరవ మర్యాదలు ఏ కోశానా లేకుండటం లాంటివి అనేకానేకం తొలి నుండి ఉన్నవి. అవి అధికారంలో ఉన్నంతకాలం పరాకాష్టకు చేరాయి. ఇవన్నీ వీరందరికీ వారిలో ఇప్పుడే ఏదో కొత్తగా ఉన్నట్లు, వచ్చినట్లు, వీరు ఇప్పుడే కనుకొన్నట్లు గొంతేత్తి ప్రచారం చేయడం ఎంతో వింతగా ఉంది. అంతకు మించి విడ్డూరంగాను ఉంది. దీన్నిబట్టి అధికారం పోగానే అంతవరకు సలక్షణాలుగా ఉన్నవన్నీ ఈ మేధావులకి విశ్లేషకులకు దుర్లక్షణాలుగా కనిపించడం వారివారి నైతిక స్థాయికి ప్రామాణిక కొలబద్ధ ఇదే తీరు కొత్తవారి విషయంలోనూ ఉండదు అనడానికి గ్యారెంటీలేదు. కావున నూతనంగా అధికారంలోకి వచ్చినవారు ఇలాంటి 'ఎ ఎండా ఆగొడుగు పట్టే' వారి విషయంలో ఎంతైనా అప్రమత్తంగా ఉండాలి. పాలనకు సంబంధించి గతంలో లాగా ఒంటెద్దు పోకడలకు పోకుండా ప్రతిపక్షాలతో సహా అందర్నీ అన్ని విధాల అన్ని అంశాల్లో కలుపుకోవాలి. భిన్న అభిప్రాయాలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా వారి వలన కలిగే అడ్డంకులన్నీ ఆది నుండి అధిగమించవచ్చు. పరిమాణాలలో వారు భాగస్వాములు అవుతారు. అంతిమంగా ఎన్నుకున్న ప్రజానీకానికి అపారమేలు జరుగుతుంది. ఈప్రక్రియలో భాగస్తులస్థాయిని బట్టికాక విషయం ప్రాధాన్యతకు నిర్ణయాల నాణ్యతకి ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఇది సర్వత్రా వర్తింప చేయాలి. ఈ విషయాల్లో గతంలో ఎలా జరిగింది? అందువల్ల ఏమి జరిగింది తెలుసు కాబట్టివాటి నుండి తెలుసుకున్న, నేర్చుకున్న గుణపాఠాలతో తొలినుంచి అన్నివిధాలా జాగ్రత్త పడాలి. ఎల్లకాలం కేవలం ఆక్షేపణలతో, ఆరోపణలతో కాలక్షేపం చేయటం సాధ్యంకాదని గుర్తుంచుకోవాలి. ప్రతీదీ సభ్య సమాజం వేయికన్నులతో గమనిస్తుందనేది మరవరాదు. వారిని ఏ రూపంలోనూ ఏ మార్చడం కాదు చేయాల్సింది. నమ్ముకుని అందలం ఎక్కించినందుకు ఎవరూ చేయనంత చేయలేనంత చేయగలగాలి. వారి బ్రతుకు పోరాటంలో ఆపన్న హస్తం అందివ్వాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా పాలనా పగ్గాలు, అనంతర ఫలితాలు వస్తాయి. వీటన్నింటికీ భూమిక రాజకీయాలు. ఇంతటి గురుతర బాధ్యత గల 'రాజకీయాలు' అనేవి అపభ్రంశంగా మారటం ఆందోళనకరం. వీటిని ఆరోగ్యకరంగా మార్చుకుంటే 'జీవితంలో ఎందుకు పనికిరానివారికి రాజకీయలు' నానుడి సార్థకం అయ్యే ప్రమాదం ఉంది. దానినుండి తప్పుకోవడానికి, తప్పించడానికి రాజకీయాలలో విలువలు, నైతికతలు నానాటికి గతంలో ఏ విధంగా ఎంతగా లుప్తమయ్యాయో గమనించి తిరిగి వాటిని పునః ప్రవేశ పెట్టేందుకు కంకణం కట్టుకుని ఈ ప్రయత్నంలో అందరినీ కలుపుకొని మరీ ప్రయత్నించాలి. ఇందుకు ప్రాతిపదికగా పాలనలో ద్వంద్వ ప్రయాణాలు రాగద్వేషాలు, సంకుచితత్వాన్ని, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతి, ఆలస్యం, లాంటివి ఏమాత్రం ఉండరాదు. ఇవి ఏ ఒక్కరిలోనూ కాదు. పాలనలో ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కొరిలోనూ గతంలో ఇందుకు ప్రతిబంధకాలుగా ఉన్న సమస్తాన్ని నిర్బంధంగా ఛేదించాలి. అప్పుడే నవశకానికి నాంది పలకగలిగేది. ఇందులో భాగంగా ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అనేది ప్రజలందరిది. ప్రతి ఒక్కరికి చెందినది. కేవలం ఎన్నికైన పార్టీదేకాదు. ఈ వివేకం, విజ్ఞత, విచక్షణ పాలకులు ప్రతిఒక్కరిలో తప్పక ఉండాలి. అధినేతలు అలా ఉండేటట్లు చూడాలి. ఏ రకంగానూ ఏ రూపంలోనూ వివక్షతఅనేది తొలగిపోవడం సర్వసామన్యమైంది. దీనిలో మార్పు తీసుకురాగలిగితేనే ప్రజాస్వామ్యానికి న్యాయం చేసినట్లు అవుతుంది. ప్రజలకు మేలు చేకూరుతుంది. సత్పరిపాలనలో అందరితో సత్సంబంధాలు అంతర్భాగం కాబట్టి తప్పని సరి. అందుకు అందరితో ఎల్లప్పుడు సుహృద్భావ సంబంధాలు నెలకొల్పాలి. ఘర్షణలు, ఒత్తిళ్ల వాతావరణం ఎవరికి ఏవిధంగానూ మంచికి దోహదపడదు పైగా హానికరం. పాలన కుంటుపడుతుంది. అవస్థల పాలవుతుంది. అవినీతి, రాజకీయాలు జంటపదాలుగా స్థిరపడ్డాయి. ఈ అపవాదును రూపుమాపు ప్రయత్నం ప్రారంభించకపోతే అది ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చగా మిగుతుంది. ఈ ప్రయత్నంలో పిల్లిమెడలో గంట కట్టడానికి' ఎవరోపూనుకోవాలి. అందుకు కంకణం కట్టుకోవాలి. గతంలో వాటిలో ఎక్కడెక్కడ, ఏమేమి, ఎన్నెన్ని రూపాల అవకతవకలతో ఎంతటి స్థాయిలో ఈ అవినీతి జరిగిందో తగు ఆధారాలతో వెలికి తీయాలి. అలాంటివి ఎలాంటి పరిస్థితుల్లోనూ తిరిగి జరక్కుండా చూడాలి. కొత్తవి జరగాలని కాదు. అవినీతికి సంబంధించి మాటలకన్నా చేతలు ముఖ్యం. ఇందులో భాగంగా అన్నింట పారదర్శకత తగినంతగా పాటిస్తే దానికి అవకాశం తక్కువ. అలాగే ఎన్నికలలో డబ్బు పాత్ర జాఢ్యం తగ్గించే మార్గాలు అన్వేషించాలి. పాతకుపోయిన ఈవ్యవస్థలోని అవినీతి కారకులు, ప్రేరకులు ఆస్వాదకులు అంతా హాయిగానే ఉంటారు. సామాన్యులే అన్నివిధాల వీటికి మూల్యం చెల్లిస్తుంటారు. పాలనాపరంగా అన్నింటా సమర్థులకు అవకాశలిచ్చి వారి ప్రతిభా సామర్థ్యాలు గరిష్టంగా విస్తృత ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకోవాలి. గతంతీలో అనేకులు లాగా తామే సర్వజ్ఞులమని నియంతలా ప్రతిదానిలో జొరబడరాదు. ప్రతిచోట అర్హత, సమర్థత, నైపుణ్యం, అనుభవం, నిబద్ధతలే ఎంపికకు కొలబద్దలు కావాలి. వీటికిప విధేయత ప్రత్యామ్నయం కాదు. కాబోదు అనేకానేక మన నిరంతర పాలనా పరమైన రుగ్మతలకు అతి ముఖ్యకారణం ప్రతిదానిలో మిగతా అన్నింటికీ అతీతరంగా ఎంపికలు అన్నింటా, నియమాల అన్నింటిలో 'విధేయతకే' అధికాక వైభోగ కిరీటాలన్ని దక్కుతున్నాయి అనేది నిత్యం ఎవరు కాదనలేని సత్యం. దీని ఫలితాలు గత పాలకులతో సహా అందరూ చవిచూశారు. చూస్తునే ఉన్నారు. కనీసం కొత్త పాలనలోనైనా ఈ దుస్థితి నుండి దూరంగా జరిగితే అది అశేష అట్టడుగు ప్రజానీకానికి ఎన్నో విధాల ప్రయోజనకారి కాగలదు. పదికాలాల పాటు ప్రజా హృదయాల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకుంటారు. ఏదైనా రాష్ట్రంఅంటే కేవలం రాజధాని లేక కొన్ని పట్టణాలేకాదు. విస్తృతంగా ఉన్న గ్రామీణ ప్రాంతం కూడా. అందుకే 'గ్రామ సౌభాగ్యం దేశసౌభాగ్యం' అన్నారు. మహాత్ముడు. అలాంటి గ్రామాలను ఏకారణంగానైనా నిర్లక్ష్యంచేయరాదు. వాటి అభివృద్ధి కోసం అక్కడి అవసరాలు తీర్చడంలో ఏమాత్రం అలక్ష్యం చేయకూడదు. అక్కడ వారి ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాల్లో వచ్చే ఎదుగుదల మెరుగుదలలే నిజమైన అభివృద్ధి సూచికలు. గతంలో వీటిపట్ల గల ఉదాసీనత స్థానంలో అక్కడ విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, రవాణాకు సంబంధించిన సమస్యలన్నింటి పరిష్కారానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. తమ గోడును తాముచెప్పుకోలేని నోరులేని వారినిఎల్లకాలం అన్నివిధాల ఆదుకో వడమే నిజమైన సమర్థపాలన పేదల బ్రతులను ఏకొంతైనా ఉద్ధరించగలిగితేనే అది ప్రజా ప్రభుత్వం అవుతుంది. అదే అసలు సిసలైన ప్రజాస్వామ్యం. పాలనాపరంగా నిత్యం జనజీవనంలో మమేకమయ్యే వారు స్వీయవ్యక్తిత్వ లక్షణా లను అవసరమేరా, అవసరానికి మించి నిరంతరం మెరుగు పరుచుకునే దృష్టికలిగి ఉండాలి. అవి పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలి. వీటిలో మాట్లాడే భాష, పది మందిలో (తో)ప్రవర్తన ఎంతో ప్రభావశీలత కలిగి ఉంటాయి. ఎలాంటి విశ్వాసంతో వారికి అవకాశం ఇచ్చారో అలాంటి వారి విశ్వాసాన్ని అన్నివిధాల కాపాడడానికి కావలసిన సమస్త, సత్వర, సమిష్టి, నిర్మాణాత్మక చర్యలు సమర్థవంతగా తక్షణం తీసుకోవాలి. ●

# గుజరాత్‌లో మద్యపాన నిషేధం సడలింపు



## 60 యేళ్ల కట్టుబాటును బ్రేక్‌చేసిన ప్రభుత్వం

**గాంధీనగర్, డిసెంబర్ 23:** గుజరాత్ రాష్ట్రం ఆవిర్భావం నుంచి అక్కడ మద్యపాన నిషేధం అమల్లో ఉంది. మహారాష్ట్రలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతా లను వేరేచేసి 1960 మే 1న గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అక్కడ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నారు. అయితే ఆరు దశాబ్దాల తర్వాత ఈ నిబంధనను గుజరాత్ ప్రభుత్వం బ్రేక్ చేసింది. గాంధీనగర్‌లోని మొట్టమొదటి దేశీయ ఆర్థిక సేవల కేంద్రం గుజరాత్ ఇంటర్నే షనల్ ఫైనాన్స్ టెక్,సిటీలో మద్యం సేవించేందుకు బిజెపి సర్కార్ అనుమ తించింది. పన్ను రహిత ఆర్థిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన గిఫ్ట్ సిటీ ఆర్థిక ప్రోత్సాహకాలు, మరింత సౌకర్య వంతమైన నియంత్రణ వాతావరణాన్ని అందించడం ద్వారా సింగపూర్ వంటి అంతర్జాతీయ హబ్‌లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో మద్యపాన సేవనంపై పరిమితులను సడలించే నిర్ణయం వెనుక ఆధునిక యుగంలో ఆర్థిక సేవలు, సాంకేతిక కేంద్రంగా రూపొందించే వ్యూహంలో భాగం. సంప్రదాయ ఆర్థిక సేవలకు మించిన హబ్‌గా ఇది అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్తు కోసం దానిదృష్టిలో ఆవిష్కరణ, స్థిరత్వాన్ని స్వీకరించింది. ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా వైన్ అండ్ డైన్‌కి నిబంధనలు సడలించినట్లు నార్కోటిక్స్ అండ్ ఎక్సైజ్ విభాగం తెలిపింది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు ప్రపంచస్థాయి అనుకూల వ్యాపార వ్యవస్థను అందించడానికి గిఫ్ట్ సిటీ ప్రాంతంలో వైన్ అండ్ డైన్ సౌకర్యాలను అనుమతించేలా మద్య నిషేధం నిబంధనలను మార్చడానికి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటించింది.

గిఫ్ట్‌సిటీలో పనిచేసే వ్యక్తులందరికీ మద్యం యాక్సెస్ పర్మిట్, సేవనానికి అనుమతిస్తాం, ప్రతి కంపెనీ అథరైజ్డ్ విజిటర్స్‌కు తమ శాశ్వత ఉద్యోగుల సమక్షంలో తాత్కాలిక అనుమతులు కలిగిన హోటళ్లు, రెస్టారెంట్లు లేదా క్లబ్‌లలో మద్యం సేవించేందుకు అనుమతించే నిబంధన కూడా రూపొందించాం అని పేర్కొన్నారు. పన్ను తటస్థ స్థితి, నియంత్రణ సౌలభ్యం, ఇప్పుడు వైన్ అండ్ సౌకర్యాలతో గిఫ్ట్ సిటీ అగ్రశ్రేణి ప్రపంచ సంస్థలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.



## ఉగ్రవాదుల భారీ చొరబాటు కుట్ర భగ్నం

**శ్రీనగర్,డిసెంబరు 23:** భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. వారిపై కాల్పులు జరిపి తరిమికొట్టాయి. చీకట్లో చొరబాటుకు యత్నించిన ముష్కరులను తరిమికొట్టారు. ఈ మేరకు అధికారులు శనివారం వెల్లడించారు. అఖ్నూర్‌లోని ఖోర్ సెక్టార్‌లో నలుగురు ఉగ్రవాదులు భారీ ఎత్తున ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటేందుకు యత్నించారు నిఘా పరికరాల సాయంతో వీరిని గుర్తించి భద్రతా సిబ్బంది అప్రమత్తమై కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. ముష్కరులపై కాల్పులు చేపట్టారు. ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మృతిచెందినట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది కాల్పులతో ఉగ్రవాదులు వెనక్కి పారిపోయారని అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఓ మృతదేహాన్ని ముష్కరులు తమతోపాటు లాక్కెళ్లినట్లు తెలిపారు. కాగా జమ్ములోని పూంచ్ జిల్లాలో ఇటీవల చేసుకున్న భీకర ఉగ్రదాడి వేళ ఉగ్రవాదుల చొరబాటు ఘటన కలకలం రేపింది. పూంచ్ జిల్లాలో జవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కా ప్రణాళికతోనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ దాడికిపాల్పడిన ముష్కరుల కోసం భద్రతా దళాలు ముమ్మర వేట సాగిస్తున్నాయి. మరోవైపు పూంచ్ సెక్టార్‌లో దాదాపు 25 నుంచి 30 మంది పాకిస్తానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనా వేస్తోంది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి దాదాపు 300 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు నక్కినట్లు భారత్‌సైన్యం అంచనా వేస్తోంది.

## ఫ్రాన్స్ అధీనంలో భారతీయులున్న విమానం..

**పారిస్,డిసెంబర్ 23 :** మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న అనుమానంతో భారత ప్రయాణికులతో వెళ్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటనపై భారత దౌత్యకార్యాలయం స్పందించింది. సమాచారంతో 303 మంది భారతీయులు ప్రయాణిస్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఈ మేరకు ఫ్రాన్స్‌అధికారులు మీడియాకు వెల్లడించారు. 303 మంది ప్రయాణికులు, సిబ్బంది గుర్తింపు పత్రాలను తనిఖీ చేస్తున్నాం. అలాగే ప్రయాణానికి కారణాలు పరిశీలిస్తున్నాం అని తెలిపారు. జాతీయ వ్యవస్థీకృత నేర నిరోధక విభాగం నేతృత్వంలో ఈ దర్యాప్తు కొనసాగుతోంది. రొమేనియా సంస్థ లెజెండ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి నికరాగువాకు బయల్దేరింది. ఇంధనం నింపడం కోసం ఫ్రాన్స్ వాట్రీ ఎయిర్‌పోర్టులో దిగింది. అప్పటికే మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం అందుకున్న ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో మైనర్లు ఉన్నారని సమాచారం. అమెరికా లేదా కెనడాలో అక్రమంగాప్రవేశించాలనే ప్రణాళికలో భాగంగా వారు నికరాగువాకు వెళ్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## 'ర్యాట్‌హోల్ మైనర్ల'కు లభించని ప్రయోజనం!



### రూ. 50వేల సాయంపై అసంతృప్తి

**డెహ్రాడూన్, డిసెంబరు 23:** సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకురావడంలో కీలక పాత్రపోషించిన ర్యాట్ హోల్ మైనర్లు 'ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల తమకు అందజేసిన 50వేల సాయం సముచితం కాదని పేర్కొన్నారు. ఉత్తర్‌కాశీలోని సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను విజయవంతంగా బయటకు తీసుకురావడంలో 'ర్యాట్ హోల్ మైనర్ల'ది కీలక పాత్ర ఆరు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అత్యంత ప్రమాదకరమైన 'ర్యాట్ హోల్ మైనింగ్' విధానంలోనే సొరంగంలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ బృందాలు చేరుకోగలిగారు. ఈ క్రమంలోనే 'ర్యాట్‌హోల్ మైనర్ల' సేవలకు ప్రతిఫలంగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ దామి ఇటీవల 12 మందిని రూ.50వేల చొప్పున చెక్కులతో సత్కరించారు.అయితే, ఈ ఆపరేషన్ తాము పోషించిన పాత్రకు సాయానికి ఏమాత్రం పొంతన లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెక్కులను తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు.'ఆ రోజు చాలా అసాధ్యకరమైన పరిస్థితి యంత్రాలు విఫలమైన వేళ ..మేం సొరంగంలోకి అడుగుపెట్టాం. ఎటువంటి ముందస్తు షరతులు విధించకుండా .. మా ప్రాణాలు పణంగా పెట్టి శిథిలాలు తొలగించాం. ఈ ఆపరేషన్‌లో 'ర్యాట్‌హోల్ మైనర్లది'ఈ క్రమంలో సీఎం చూపిన చొరవకు కృతజ్ఞతలు కానీ,మా సేవలను లెక్కలోకి తీసుకుంటే ..ప్రభుత్వం అందించిన మొత్తంతో సంతృప్తిగా లేం. ఇది మా మనోధైర్యాన్ని తగ్గిస్తుంది.

చెక్కులు అందజేసిన రోజే మా అసంతృప్తి తెలియజేశాం.దీంతో త్వరలోనే ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వారు తమ మాట నిలబెట్టుకోకుంటే .. చెక్కులను తిరిగి ఇచ్చేస్తా'ం అని ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకత్వం వహించిన వకీల్ హసన్ పిటిఐకి చెప్పారు. శాశ్వత ఉద్యోగం లేదా నివసించడానికి ఇల్లు ఇస్తే మరింత సముచితంగా ఉండేదని.. ఆరోజు సొరంగంలోని కార్మికుల వద్దకు మొదటగా చేరుకున్న మున్నా ఆకాంక్షించారు.

## ప్రధానిమోడీ అయోధ్యపర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు



### అధికారులతో యుపి సిఎం యోగి సమీక్ష

**లక్నో, డిసెంబరు 23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 30వ తేదీ నిర్వహించే ఉత్తరప్రదేశ్ పర్యటనలో సుమారు 29 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. వీటి విలువ 3284.609 కోట్ల రూపాయలు విలువైనవిగా ఉంటున్నట్లుయుపి ప్రభుత్వంప్రకటించింది. ఈనెల 30వ తేదీ ప్రధాని అయోధ్యకు రావడంతో పాటు అక్కడ శ్రీరామ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ప్రారంభోత్సవంచేస్తారు. మర్యాదపురుషోత్తమ్ శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు అయోధ్య రైల్వేస్టేషన్‌ను కూడాప్రారంభిస్తారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాలకు మోడీ హాజరుకానున్నారు. అయోధ్యను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగామార్చేందుకు వీలుగా పలు అభివృద్ధిప్రాజెక్టులు కూడా చేపట్టారు. అయోధ్యలో నిర్మాణం పూర్తయిన 23 ప్రాజెక్టులను కూడా రాష్ట్రప్రజలకు అంకితంచేస్తారని బిజెపి ఎమ్మెల్యే వేద్‌ప్రకాష్ గుప్తా వెల్లడించారు. ఈకార్యక్రమాలను సమీక్షించేందుకు సిఎంయోగి ఆదిత్యానాథ్ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. మోడీ పర్యటన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీచేసారు. డిసెంబరు 30వ తేదీ ప్రధాని అయోధ్యకు వస్తారని, శ్రీరామజన్మభూమి మందిరంలో రామవిగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొంటారని తెలిపారు. రామోత్సవ్‌కోసం రాష్ట్రప్రభుత్వం 100 కోట్లను కేటాయించిందని చెప్పారు. ఈనెల 30వ తేదీనుంచి జనవరి 22వ తేదీవరకూ కూడా అయోధ్యలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తారు. అయోధ్యట్రస్టు నుంచి ఇప్పటికే ఏడువేలమందికి ఆహ్వానాలుపంపించింది. వారిలో మూడువేలమంది వివిఐపిలు కూడా ఉన్నారు. వీరిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్; బిలియనీర్ పారిశ్రామికవేత్త ముకేష్‌అంబాని, గౌతమ్ ఆదానిలు కూడా ఉన్నారు. దేశవ్యాప్తంగా నాలుగువేలమంది సాధువులను కూడా ఈ పవిత్రోత్సవానికి ట్రస్టు ఆహ్వానాలు పంపించింది.

## భారత్ మూలాలు తెలియనివారిపై చర్యలు తీసుకోవాల్సిందే

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**డెహ్రాడూన్,డిసెంబరు 23:** భారత్‌కున్న ఐదువేల ఏళ్లనాటి చరిత్ర పట్లగౌరవం లేకుండా కొందరుప్రవర్తిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాంటివారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. హరిద్వార్‌లోని గురుకుల్ కంగ్రీ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జగదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న ఒక వర్గం అంటే ప్రతిపక్షాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ వాళ్లు భారత్‌కు ఉన్న ఐదు వేల ఏళ్లనాటి చరిత్ర తెలియకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. దేశప్రతిష్టను దిగజారుస్తున్న ఆటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. మన దేశ మూలాలు సంస్కృతి పట్ల గౌరవమున్న ప్రతి ఒకనకరూ దేశ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు అర్హులేనని ధన్‌ఖడ్ అన్నారు. తప్పుదారిపట్టిన కొందరు వ్యక్తులు ఇటీవలి ఏళ్లలో మనదేశం సాధించిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని జగదీప్ అన్నారు. భారత్‌లో అన్ని రకాల విద్యలను మాతృభాషలో అందించే రోజు ఎంతో దూరంలోలేరన్నారు.

# భూములిస్తే ఉద్యోగం కేసు



### బీహార్ డిప్యూటి సిఎం తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు తాజా సమన్లు జారీచేసారు. రైల్వేల్లో ఉద్యోగాలకు భూములిచ్చిన కుంభకోణంకేసులో ఇడి అధికారులు వచ్చే నెల ఐదవ తేదీ తమవద్ద హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. అంతకుముందు ఇడి అధికారులు డిసెంబరు 22వ తేదీ సమన్లుజారీచేసారు. అయితే 34 ఏళ్ల డిప్యూటి సిఎం ఈసమన్లను పట్టించుకోలేదు. ఇడి నోటీసులు ఇదొక రోజువారీ వ్యవహారంగా మారిపోయిందని అన్నారు. అదే కేసులో ఆయన తండ్రి ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను ఈనెల 27వ తేదీ ఈడీ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీసులు జారీచేసారు. రైల్వేమంత్రిగా యుపిఎ వన్ ప్రభుత్వంలో లాలూప్రసాద్ పనిచేసిన కాలంలో ఈ కుంభకోణం జరిగిందని ఇడి కేసులునమోదుచేసింది. ఆర్జేడీ నాయకుడు ఇడి సమన్లపై మాట్లాడుతూ ఇడి, సిబిఐ, ఐటి శాఖల నోటీసులు కొత్తేమీ కాదని, ఇప్పటికే పలు పర్యాయాలు తమకు వచ్చాయని క్రమం తప్పకుండా ప్రతిసారి హాజరు అయ్యానని ఆర్జేడీ నేత పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. లాలూప్రసాద్‌ను ఇప్పటికే గత ఏప్రిల్ 11వ తేదీ ప్రశ్నించింది. నవంబరులో ఇడి లాలూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన అమిత్ కత్యాల్‌ను అరెస్టుచేసిన తర్వాత మరింత సమాచారం రాబట్టిందని వినికిడి. అందుకోసమే మళ్లీ ఇరువురికీ సమన్లు జారీచేసింది. 2004 నుంచి 2009 వరకూ అనేకమందిని రైల్వేల్లోని వివిధ జోన్లలో గ్రూప్ డి ఉద్యోగాల్లో నియామకాలు చేసారు.

అందుకు బదులుగా లాలూప్రసాద్ కుటుంబసభ్యుల పేరిట భూములు బదలాయించారని అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆయనకు అనుబంధంగా ఉన్న ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపైనా కేసులునమోదు చేసారు. కత్యాల్ ఈకంపెనీకే డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనే లాలూ కుటుంబం తరపున ఉద్యోగాలుపొందిన అభ్యర్థులనుంచి భూములు సేకరించారు. ఈ కంపెనీ అడ్రస్ డి 1088గా ఉంది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉంది. ఈ ఇల్లు లాలూప్రసాద్‌కు టుంబసభ్యులకు చెందినదనే చెప్పాలి. అలాగే అమిత్‌కత్యాల్ అనేక ఇతర భూములు కూడా లాలూ కుటుంబానికి సేకరించారు. భూములు సేకరించిన తర్వాత కంపెనీ షేర్లను లాలూప్రసాద్ కుటుంబసభ్యులకు 2014లో బదలాయించినట్లు ఈడీ గుర్తించింది.

పిఎంఎల్‌ఎ చట్టంలోని వివిధ సెక్షన్లకింద ఈడీ కేసులు నమోదు చేసింది. అంతకుముందే సిబిఐ దర్యాప్తుచేసింది. లాలూప్రసాద్, ఆయన భార్య రబ్రీదేవి, తేజస్వియాదవ్‌లకు గత అక్టోబరులో దిగువ కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. ఇండియా కూటమిలో ఆర్జేడీ కీలక భాగస్వామిగా ఉంది. ఆరోజు జరిగినకుంభకోణంలో ఉద్యోగార్థులను విభిన్న జోనల్ రైల్వేలు ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్; హాజీపూర్ ప్రాంతాల్లో నియామకాలు చేసినట్లుఈడీ గుర్తించింది. రబ్రీదేవి, ఆమె కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లనుంచి కూడా ఈడీ అధికారులు వాంగ్మూలాలను నమోదుచేసారు. ఇపుడు తాజాగా మళ్లీ లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌లను హాజరుకావాలని నోటీసులు జారీచేసారు.



## ఇకపై ఆధార్‌కు పాస్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్ !

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** కొత్తగా ఆధార్ కార్డ్ తీసుకునేవారిని పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ మాదిరే ప్రభుత్వ అధికారులు ఇంటికొచ్చి ఫిజికల్‌గా వెరిఫై చేయనున్నారు. 18 యేళ్లు దాటిన వారికి ఈ నిబంధన వర్తిస్తుందని అధికారులు తెలిపారు. కొన్ని మీడియా కథనాలప్రకారం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించిన ఏ అంశాన్నైనా యూఐడిఎఐ నిర్వహిస్తోంది. కానీ ఫిజికల్ వెరిఫికేషన్ ప్రాసెస్‌ను యూఐడిఎఐకి బదులు రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునే వారు తమకు స్థానికంగా కేటాయించిన ఆధార్ కేంద్రాల్లోకి వెళ్లి ఈ సర్వీస్ పొందవచ్చు. ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ ప్రాసెస్‌ను పూర్తి చేసే ముందు అన్ని ఆధార్ అప్లికేషన్లలోని డేటాను క్వాలిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ ఈ వెరిఫికేషన్ విధానాన్ని పరిశీలిస్తారు. అన్ని వివరాలు సవ్యంగా ఉన్నాయని భావిస్తే 180 రోజుల్లో ఆధార్ కార్డును ఇష్యూ చేస్తారు. ఒక్కసారి ఆధార్ కార్డు ఇష్యూ అయితే ఆ తర్వాత ఏదైనా మార్పులు చేసుకోవాలనుకుంటే యథావిధిగా పాత పద్ధతినే పాటించాలన్నారు.

## మమతాబెనర్జీ.. మోడీపై పోటీ చేయండి

### బెంగాల్ సిఎంకు బిజెపి నేత సవాల్

**కోల్‌కతా, డిసెంబరు 23:** సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న వేళ అధికార ఎన్డీఎ, ప్రతిపక్ష ఇండియా కూటమిల మధ్య సవాలు ప్రతిసవాళ్లు సాగుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తాజాగా ఓ బిజెపి నాయకురాలు సవాల్ విసిరారు. బిజెపి ఎమ్మెల్యే, మహిళా మోర్చా నాయకురాలైన అగ్నిమిత్రాపాల్ మమతా బెనర్జీకి సవాల్ చేశారు. 'దీదీ వారణాసి నుంచి ఎందుకు పోటీ చేయరు. వారణాసిలో ప్రధాని మోడీపై ప్రయాంకగాంధీ బదులు దీదీ పోటీలో నిల్చోవాలి. ప్రధానిపీఠం ఆశిస్తున్నవారిలో మమతా బెనర్జీ కూడా ఉన్నారు. అలాంటప్పుడు ప్రధానిపై పోటీ చేయడంలో ఎందుకు వెనకాడుతున్నారు.' అని సవాల్ విసిరారు. వారణాసిలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని మమతా ప్రతిపాదిం చినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆమె ఇలా స్పందించారు. ఇటీవల ఇండియా కూటమి సమావేశం జరిగింది. అందులో కూటమి సీట్ల సర్దుబాటు, లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నేతలు చర్చించారు.

## కెనడాలో విష వాయువు పీల్చి భారతీయ విద్యార్థి దుర్మరణం

**ఒట్టువా,డిసెంబరు 23:** కెనడాలోని అంటేరియా ప్రావిన్సు కిచెనా నగరంలో విషవాయువైన కార్బన్ మోనక్సైడ్(సీవో) పీల్చి భారతీయ విద్యార్థి(28) దుర్మరణం చెందాడు.ఇంట్లోని గ్యారేజీలో కారును రాత్రంతా ఆన్‌లోనే ఉంచి వదిలేయడం వల్ల ఈ వాయువు ప్రబలింది.గ్యాస్ లీకైందన్న సమాచారంతో సత్వరం అక్కడికి చేరుకున్న అత్యవసర సహాయక దళాలు ఇంట్లో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న మరో ఏడుగురిని ఆసుపత్రికి తరలించాయి. నాలుగేళ్ల క్రితం ఇక్కడికి వచ్చిన ఆ విద్యార్థి ఇటీవలే పట్టభద్రుడైనట్లు బాధిత కుటుంబానికి సన్నిహితుడైన డాన్ పటేల్ తెలిపారు. ఉదయాన్నే మొదట నిద్రలేచిన విద్యార్థి గ్యారేజీ తలుపు తెరవగానే చుట్టిముట్టిన కార్బన్ మోనాక్సైడ్ పీల్చి కుప్పకూలిపోయాడు.అంటేరియో ప్రావిన్సు నిబంధన మేరకు ప్రతి ఇంట్లో ఫైర్, కార్బన్ మోనాక్సైడ్ అలారంలో తప్పనిసరిగా ఉండాలి ప్రమాదం జరిగిన ఇంట్లో అటువంటి అలారంలు కనిపించలేదని డిప్యూటీ ఫైర్ చీఫ్ దేవిస్‌సన్ తెలిపారు.

## వివో ఇండియా కేసులో మరో ముగ్గురు అరెస్టు




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చైనా స్మార్ట్‌ఫోన్ తయారీదారు వివో మరికొన్ని సంస్థలపై నమోదుచేసిన కేసులో మరో ముగ్గురిని అరెస్టుచేసింది. అయితే వారు ఎవరన్నవివరాలను మాత్రం బయటికి వెల్లడించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ అంతకుముందు నలుగురిని అరెస్టుచేసింది. మొబైల్ కంపెనీ లావా ఇంటర్నేషనల్ ఎండి హరి ఓంరాయ్, చైనానేషనల్ గువాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ నితిన్ గార్గ్, రాజన్ మాలిక్‌లను అరెస్టుచేసింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. వచ్చే ఫిబ్రవరి 19వ తేదీ వీరిని ప్రత్యేక న్యాయ మూర్తి రన్‌గుప్తా ఎదుట హాజరుపరచాల్సి ఉంది. వీరందరిపైనా ఇడి అధికారులు ఛార్జిషీట్‌కూడా దాఖలు చేసారు.

ఢిల్లీలోని పిఎంఎల్‌ఎ కోర్టులో దాఖలు చేసిన ఈ అభియోగపత్రాన్ని కోర్టు విచారణకు స్వీకరించింది. కొందరు సిబ్బంది, అధికారులు కుమ్మక్కు కావడం వల్ల చైనా కంపెనీకి అనుచిత లబ్ధిని చేకూర్చారని ఈడీ తన ఛార్జిషీట్‌లో ఆరోపించింది. గత ఏడాది జులైనెలలోనే ఈడీ అధికారులు వివిఓ ఇండియా సంస్థ, సంబంధిత వ్యక్తులుఇళ్లు ఆఫీసులపై దాడులుచేసి సోదాలు నిర్వహించింది. మరిన్ని భారతీయ మొబైల్‌కంపెనీ లపైనా దాడులుచేసింది. కేంద్ర ఏజెన్సీ తన నివేదికలో వివో ఇండియా అనరకమంగా 62,476 కోట్ల రూపాయలు చైనాకు బదలాయించిందని, భారత్‌లోని పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది.

ఈ చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ మరికొన్ని నగరాల్లో 19 కంపెనీలను ఏర్పాటుచేసిందని, 2014లో భారత్‌లోకి ప్రవేశించినప్పటినుంచీ భారీ ఎత్తున లాభాలు ఆర్జించినట్లు ఈడీ గుర్తించింది. ఈ కంపెనీలన్నింటినీ భారత్‌లోని వివో మొబైల్ సప్లయిచెయిన్ పర్యవేక్షణచేస్తోందని, ఈ కంపెనీలకు చైనా జాతీయులు డైరెక్టర్లుగాను, వాటాదారులుగాకూడా ఉంటున్నారని గుర్తించింది.

## అయోధ్యలో అడుగుపెట్టిన తొలి విమానం




**అయోధ్య,డిసెంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌర విమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విషయాన్ని వెల్లడించారు. అయోధ్య మందిర ప్రారంభోత్సవం వేళ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఈ క్రమంలోనే స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తొలిసారి ఓ విమానం ల్యాండ్ అయింది. భార తీయ సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పునరుజ్జీవం పట్ల ప్రభుత్వ నిబద్ధత, అయోధ్యను ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా మలిచే విషయంలో ప్రధాని మోడీ అంకితభావానికి ఇది నిదర్శనం' అని పేర్కొన్నారు. అయోధ్యలో గతంలో 178 ఎకరాల విస్తీర్ణంలో చిన్న ఎయిర్‌స్ట్రిప్‌ను రూ.350 కోట్లతో మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. ఈ నెల 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా దీన్ని ప్రారంభించనున్నట్లు ఇటీవల కేంద్ర మంత్రి సింధియా వెల్లడించారు.తొలి విడతలో 65వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విమానాశ్రయం అందుబాటులోకి రానుందని తెలిపారు. గంటకు రెండు మూడు విమానాలను హ్యాండిల్ చేయగలదన్నారు. 2,200 మీటర్ల రన్‌వే అందుబాటులోకి రానుందని ఇక్కడ ల్యాండ్ చేయొచ్చని చెప్పారు.

## ఎయిర్‌లైన్స్ ఉద్యోగులకు క్రిస్మస్ డిన్నర్

### 700 మందికి అస్వస్థత

**ఫ్రాన్స్, డిసెంబరు 23:** క్రిస్మస్ సందర్భంగా ఓ విమానయాన సంస్థ తమ ఉద్యోగులను ఖుషీ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ అట్లాంటిక్ కంపెనీ తమ వద్ద పనిచేసే వారికి పసందైన విందు ఇవ్వాలని ప్లాన్ చేసింది. అనుకున్నట్లుగానే గ్రాండ్‌గా డిన్నర్ పార్టీ ఇచ్చింది. అయితే క్రిస్మస్ డిన్నర్ ప్లాన్ బెడిసి కొట్టింది. భోజనం చేసిన ఉద్యోగుల్లో దాదాపు 700 మంది అస్వస్థతకు లోనయ్యారు. డిన్నర్ చేసిన తర్వాత ఉద్యోగులు.. వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. అయితే డిన్నర్‌కు ఇచ్చిన మెనూలో ఏయే వంటకాలు ఉన్నాయన్న విషయం తెలియరాలేదు. అంతేగాక భారీ సంఖ్యలో ఉద్యోగులు అనారోగ్యానికి గురవడం వెనక ఉన్న నిర్దిష్ట కారణం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఎయిర్‌బస్ సంస్థ కూడా ఇప్పటి వరకు స్పందించలేదు.

కాగా, ప్రపంచంలోని అతిపెద్ద విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు అనుబంధ సంస్థే ఎయిర్‌బస్ అట్లాంటిక్. ఆ సంస్థ కింద అయిదు దేశాల్లో సుమారు 15,000 మంది పనిచేస్తున్నారు. ఎయిర్‌బస్ సంస్థలో సుమారు లక్షా 34వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్, డిఫెన్స్, స్పేస్, సెక్యూరిటీ పరిశ్రమలు ఆ కంపెనీ పరిధిలో ఉన్నాయి.



శ్రీదేవి భూదేవి ప్రత్యేక అలంకారాలు

## ఉత్తర ద్వార దర్శనం సర్వశుభాలకు నిలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో వెలసిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది.శైవ క్షేత్రంలో వెలసిన ఒకే ఒక ఆలయం ప్రసన్న వరదరాస్వామి ఆలయం. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ఇఓ కె.యస్ రామారావు సూచనల తో ఏర్పాట్లు చేపట్టారు. కాగా ప్రసన్న వరద రాజస్వామి దర్శనం తరువాత శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనాథుని భక్తులు మనసారా దర్శించుకున్నారు. పూజారి శ్రీనివాసాచార్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల్ని అందించారు. ఇక పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు ప్రసాదాల్ని ఉచితంగా అందించారు.ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో ఆలయాధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.వచ్చిన భక్తులు సుదర్శనం చేసుకున్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వ రుని ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్న కేశవ స్వామి ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల గ్రామోత్స వంనిర్వహించారు.కాగా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించారు.



తొండమనాడులో వెలసిన స్వామిఅమ్మవార్లు

## తొండమనాడు వెంకటేశ్వరుని సన్నిధిలో ఉత్తర ద్వార దర్శనం

**శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలే కాకుండా శ్రీకాళహస్తి పట్టణం నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.వేకువ జాము నుంచే టిటిడి ప్రత్యేకంగా రూపొందించిన క్యూలలో నిరీక్షించారు. తిరుమలలో దర్శనానికి ఆంక్షలు సమీపంలోని ఆలయాలకు వరంగా మారింది. తిరుమల వెళ్ళి గంటల కొద్ది నిరీక్షించే బ దులు ప్రశాంతంగా మనసార ప్రశాంతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవచ్చుననే భావంతో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల నుంచి వైష్ణవ భక్తులే కాకుండా శివ భక్తులు కూడా భారీ ఎత్తున తరలి వచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి భక్తులకు సుదర్శనంతో పాటు ఉచిత ప్రసాదాల్ని అందించారు. పలువురు ఇక్కడ ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నదానంలో భోజనం చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

## భక్తులతో కిట కిట: అతిథులతో కళ కళ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ వైపు భక్తులు మరో వైపు అతిథులతో కిట కిట లాడింది. అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.అలాగే అతిథులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిథులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓలు ధనపాల్,సతీష్‌మాలిక్ టెంపుల్ ఇన్స్ పెక్టర్లు,సుదర్శనం నాయుడు హరియాదవ్ లు చక్కగా పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో శాసనసభ్యులు, జ్యూడిషియల్ శాఖకు చెందిన జడ్జిలు వచ్చినట్లు సమాచారం. సుప్రీం కోర్టు జడ్జి ఎస్‌విఎన్.భట్,సూర్యకంట కుటుంబసభ్యులతో స్వామి అమ్మవారి దర్శనానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. రాష్ట్ర డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మరియు గిరిజనశాఖాభివృద్ధి పి.రాజన్న దొర, మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబసభ్యులతో విచ్చేయగా వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె.యస్. రామారావు,ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం ప లికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదంలో ఓ సామాన్యభక్తునిలా భోజనం చేసారు.భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదంలో నాణ్యతను ఇలాగే కొనసాగించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని సూచించారు.ఆలయంలోని అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వారు **పూజలు జరిపించుకున్నారు. గొబ్బెమ్మ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం ఆలయ ఇన్స్ పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతులందుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

**గండేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్.రాగంపేట 16వ నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. రాజమహేంద్రవరం వైపు నుండి విశాఖపట్నం వైపు చేపల లోడుతో వెళ్తున్న లారీ మండలంలోని జెడ్.రాగంపేట వచ్చే సరికి అదుపుతప్పి రహదారి పక్కన కాలువలోకి దూసుకెళ్ళడంతో లారీలో ఉన్న చేపల బాక్సులు అన్ని క్యాబిన్‌పై పడటంతో క్యాబిన్‌లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి రాంబాబు (51), పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన రేపల్లె గంగాధర్‌రావు (37) డ్రైవర్, క్లీనర్ ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. రోడ్డు ప్రమాదం సంఘటన తెలిసిన వెంటనే గండేపల్లి ఎస్సై య ర్రంశెట్టి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుని క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ క్లీనర్‌లను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. డ్రైవర్ క్లీనర్ ఇద్దరు లారీ క్యాబిన్‌లో ఇరుక్కు పోవడంతో క్యాబిన్‌పై చేపలలోడు బాక్స్‌లు పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యి, మృతిచెందారని ఎస్సై యర్రంశెట్టి గణేష్‌కుమార్ తెలిపారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పనులు తీసుకొని రోడ్లు వేయని పరిటాల కుటుంబం

## రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** ఒక నిర్మాణ సంస్థ పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం రాప్తాడు నియోజకవర్గంలో వివిధ రహదారుల నిర్మాణ పనుల కాంట్రాక్టులు తీసుకుంది. ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా రోడ్డునిర్మాణం పనులు చేయని పరిటాల కుటుంబాన్ని పల్లెల్లో ప్రజలు ప్రశ్నించాలని రాప్తాడు శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబంపై ఎమ్మెల్యే ఆరోపణలు సంధించాడు. 25 ఏళ్ల అధికారంతో వేల కోట్లకు పడగలెత్తిన పరిటాల కుటుంబం వివిధ ప్రాంతాల్లో కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తోంది. ఇన్ని రోజులు తమను అధికారంలోకి కూర్చోబెట్టిన ప్రజలను విస్మరించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. 2019 ఫిబ్రవరి 16న ఎస్‌కెసి కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థ 52 రోడ్ల నిర్మాణాలకు 57 కోట్ల 49 లక్షల 4వేల అంచనాతో టెండరు దక్కించుకుంది. దీన్ని 62 కోట్ల 54 లక్షల 95వేల అంచనాలు పెంచారు. 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు. 52 రోడ్లలో 19 రోడ్లు ధర్మవరం, 33 రోడ్లు రాప్తాడు నియోజకవర్గానికి చెందినవి. అగ్రిమెంట్ అయిన తర్వాత పనులు పూర్తి చేయాలి. ఈ పనులను ఇతరులు చేసే అవకాశం ఉండదు. నిబంధనలు అలానే ఉన్నాయి అని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 33 రోడ్లలో కేవలం మూడు రోడ్లు అదికూడా మేము బలవంతం చేస్తే చేశారు. తక్కిన రోడ్లు వేయకుండా నరకం చూపిస్తున్నారు అని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే మండి పడ్డారు. రోడ్లు పెండింగ్ పెట్టిన గ్రామాలకు తాము వెళ్లిన ప్రతి సందర్భంలోనూ గ్రామస్తులను ప్రశ్నిస్తాం. మీ రోడ్లు కాంట్రాక్ట్ తీసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీతను ఎందుకు పెండింగ్‌లో పెట్టిందో నిలదీయాలని కోరతాం అని ఎమ్మెల్యే వెల్లడించారు. పరిటాల సునీతతోపాటు ఆమె భర్త కూడా మంత్రిగా పని చేసే అవకాశం కల్పించిన ప్రజలకు రుణం తీసుకోవడం అంటే ఇదేనా అని అడగండి అని చెబుతాం. రాప్తాడు నియోజకవర్గంలో పూర్తయ్యాయని చెబుతున్న మూడు రోడ్లకు ఇంకా బిటి వేయలేదు. అదే ధర్మవరం నియోజకవర్గంలో 19 రోడ్లకుగాను 16 రోడుర్ల పూర్తి చేశారని, ధర్మవరం మీద పరిటాల కుటుంబానికి ప్రేమ పొంగిపోతోంది. ఎందుకంటే కొడుకు అక్కడికి పంపించి పోటీ చేపించాలని చూస్తున్నారన్నారు. అక్కడ టికెట్ ఇస్తారని పరిటాల శ్రీ రామ్ అక 2డ ఇల్లు కూడా కట్టించుకున్నాడని, టికెట్ ఇవ్వకపోతే ర ఆజకీయ సన్యాసం చేస్తానని శ్రీరామ్ ప్రకటించారన్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడు పరిటాల సునీత రాప్తాడులో పర్యటిస్తూ ప్రకాష్‌రెడ్డి అభివృద్ధి చేయలేదని అంటోందన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి దాకా రూ.2500 కోట్లు రాప్తాడు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాల కింద ప్రభుత్వం ఖర్చుచేసింది అని ఆయన వివరించారు.

**26న ఆడుదాం ఆంధ కార్యక్రమం:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమండిసెంబర్26నుంచి ప్రారంభం కానుంది. నియోజకవర్గాల వారీగా వివిధ క్రీడలు జరగనున్నాయి. ముందుగా సచివాలయ పరిధి స్థాయి తర్వాత మండల స్థాయి ఆ తర్వాత నియో జకవర్గ స్థాయిలో టోర్నమెంట్‌లు నిర్వహిం చనున్నారు. క్రీడాకారులను అన్నివిధాలా వసతులు కల్పించనున్నారు. ముఖ్యమంత్రి ముందు చూపుతో క్రీడాకారుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. క్రీడల నైపుణ్యాలను వెలికితీసి ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాశక్తిగా మార్చేందుకు చర్యలు చేపట్టారన్నారు.

# కాంగ్రెస్, టిడిపి నేతల ఉమ్మడి పగటి కలలు

## పశ్చిమ బెంగాల్‌లో జరిగిందే ఆంధ్రాలో రిపీట్ అవుతుంది: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం,డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి సాధారణ మెజార్టీ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో పగట కలలు కనడానికి కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడయ్యారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ ఏర్పాటు చేశక ప్రస్తుత ఏపీలో తాను నామరూపాలు లేకుండా పోయినా ఫరవాలేదని, 2013-14 మధ్యకాలంలో కాంగ్రెస్ భావించిందన్నారు. ఈ జాతీయ పక్షం అంచానలకు అనుగుణంగానే గడచిన పది సంవత్సరాల్లో ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3శాతం ఓట్లు రాలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఏపీలోని మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో 2.8 శాతం ఓట్లు మాత్రమే దక్కాయని గుర్తు చేశారు. ఒక్క సీటు దక్కలేదన్నారు. తాను ఇచ్చానని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో నూతన రాష్ట్రవతరణ తర్వాత కాంగ్రెస్ పదేళ్ల ప్రతిపక్ష స్థానానికే పరిమితమైందన్నారు. కిందట నెలలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో 39.40శాతం ఓట్లతో మొత్తం 119 సిట్లకు సాధారణ మెజార్టీకి అవసరమైన 64 స్థానాలు కాంగ్రెస్ సంపాదించిందన్నారు. తాము సాధించిన విజయంతో వచ్చే ఏడాది ఏప్రిల్- మే నెలల్లో పార్లమెంట్‌తోపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ పరిస్థితి కాస్త మెరుగవుతుందని, నాలుగున్నర సంవత్సరాలకు పైగా ప్రతిపక్ష పార్టీ హోదాలో కునారిల్లుతున్న టీడీపీకి అది తోడ్పడుతుందని కాంగ్రెస్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రా ఓటర్లు కాంగ్రెస్‌ను కొద్దిగా కరుణించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించి టీడీపీకి ప్రయోజనం చేకూర్చవచ్చనే భ్రమల్లో బతుకుతున్నారన్నారు.2019నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతగా ప్రజలకు దగ్గరైనదీ ఈ కాంగ్రెస్, టీడీపీపార్టీలకు తెలియనిది కాదన్నారు. అయినా,తమ కేడర్‌ను చోటా మోటా నాయకులను ఎన్నికల్లో దింపి పనిచేయడానికి ఈ రెండు పార్టీల నాయకులు , వారికి అనుకూలంగా వండి వార్చే పత్రికలు, టీవీ ఛానళ్ల వ్యాఖ్యాతలు ఇలాంటి ప్రచారం చేస్తు న్నా రన్నారు. ఒక్కసారి పశ్చిమ బెంగాల్ 12 సంవత్సరాల కిందట రాజకీయాలను పరిశీలిస్తే, వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికల్లో ఏం జరిగేదీ అర్ధమవుతుందన్నారు. 2011లో నాటి పాలక సీపీఎం నాయకత్వంలోని వామపక్ష ఫ్రంట్‌ను ఓడించిందని, ఆ తర్వాత వరుసగా 2016, 20121 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం మమతాబెనర్జీ నాయకత్వంలో తృణమూల్‌ప్రభుత్వం తిరుగులేని ఘన విజయాలు సాధించిందన్నారు. 1977లో తూర్పు తీర రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్‌పుట్టిన 23ఏళ్లకు అసెంబ్లీలో అసలు ఉనికనే కోల్పోయిందన్నారు. రేపు ఆంధ్రప్రదేశ్‌లో జరిగేది కూడా ఇదేన్నారు. ఏపీలో కాంగ్రెస్ చీల్చే ఒకట్రెండుశాతం ఓట్ల ఆసరాతో తమకు మెజార్టీ వస్తుందనే పగటికలలు టీడీపీ నేతలు స్వస్తిపలికితే కనీసం పదిపరకా సీట్లైనా దక్కించుకునే వీలుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## అక్రమ అరెస్టులు కాదు..అంగన్‌వాడీల సమస్యలపై దృష్టి పెట్టండి

### పోస్ట్ పెట్టాడని ఎయిర్‌పోర్టులోనే ఎన్నారై యువకుడి అరెస్టు దుర్మార్గం: చంద్రబాబు నాయుడు

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ సమస్యలను పరిష్కరించాలని 11 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో జగన్ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేశారు. సేవకు ప్రతిరూపంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోగా, న్యాయం కోసం రోడ్డెక్కిన వారి నిరసనలను అణిచివేయటం దుర్మార్గమని అన్నారు. నాడు అంగన్‌వాడీల కష్టాన్ని సేవను తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించిందన్నారు. 2014 నాటికి రూ.4,200 వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు రూ.6,300 నుంచి రూ.10,500 చేశామని తెలిపారు. ఎలాంటి ఆంక్షలులేకుండా సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. అయితే వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీల కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదన్నారు. చెల్లింపులు జరపటం లేదని పేర్కొన్నారు. పైగా అర్థంలేని ఆంక్షలుపెట్టి వారి సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారన్నారు. దీనిపై నిరసనగా వారు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి పోలీసులు, వైకాపా నేతలు అనుసరిస్తున్న విధానం నివ్వెరపరిచిందన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లతో 21 రోజులుగా సమ్మె చేస్తుంటే పిలిచి మాట్లాడే ప్రభుత్వం చేయకపోవటం నిరంకుశత్వమే అని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో పోస్టు పెట్టాడని, హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఎన్నారై యువకుడిని అరెస్టుచేయటంపై పెట్టే శ్రద్ధ అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ఎందుకు పెట్టలేకపోతుందని ప్రశ్నించారు. అనారోగ్యంతో ఉన్న తల్లికోసం స్వదేశానికి వస్తున్న ఎన్నారై యువకుడు యష్ బొద్దులూరి అరెస్టు కోసం పోలీసులను ప్రత్యేకంగా పక్క రాష్ట్రానికి పంపించి అరెస్టు చేశారన్నారు. కానీ ఇంటి పక్కన నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించేందుకు కనీసం సమయం



పెట్టలేదన్నారు.. వీటి ద్వారా జగన్ ప్రభుత్వ ప్రాధాన్యాలు ఏంటో ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం అక్రమ కేసులు, నోటీసులు, వేధింపుల కోసం వెచ్చిస్తున్న సమయాన్ని సమాజానికి సేవచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారంపై పెట్టాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## స్ప్రింగ్‌ఫెస్ట్‌కు సిద్ధమవుతున్న ఐఐటి ఖరగ్‌పూర్

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఖరగ్‌పూర్ ఐఐటిలో గత 64 సంవత్సరాలుగా ప్రతిఏటా నిర్వహించే స్ప్రింగ్‌ఫెస్ట్ వచ్చే ఏడాది జనవరి 26 నుండి మూడు రోజులపాటు జరుగనుంది. విద్యార్థులే నిర్వహించే ఈఫెస్ట్‌కు ఐఐటి క్యాంపస్‌లో ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న ఈఫెస్ట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోని 800 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకశక్తిని, కళానైపుణ్యాన్ని చాటిచెప్పేందుకు ఉపయోగపడే ఈవేదిక నుండి పలువురు విద్యార్థులు పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. డాన్స్, డ్రామా, సంగీతం తదితర కళాత్మక పోటీలతోపాటు ఇతరత్రా మొత్తం 138 అంశాల్లో విద్యార్థినీవిద్యార్థులకు పోటీలు నిర్వహించి రూ.35లక్షలకు పైగా నగదు బహుమతులు అందిస్తారు. ఈస్ప్రింగ్‌ఫెస్ట్‌లో స్టార్‌నైట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనటం అతిశయోక్తి కాదు.

## కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీనే బలపరుస్తాం

### రాష్ట్ర కురుబ సంఘం నేతలు వెల్లడి



నూతనంగా ఎంపికైన ఆరుగురు ఎస్సైలను సన్మానించిన రాష్ట్ర కురువ సంఘం నేతలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో కురుబలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీలకే తమ కురుబల మద్దతు ఉంటుందని రాష్ట్ర కురువ సంఘం సమావేశంలో పలువురు నేతలు వెల్లడించారు. అనంతపురం పట్టణంలో శ్రీ భక్తి కనకదాస కళ్యాణమండపంలో శనివారం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కురువ సంఘం కార్యవర్గము ప్రమాణ స్వీకారోత్సవం పెద్దఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర కమిటీ దాదాపు 123 మందితో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల నూతనంగాఎన్నికైన దాదాపు 6 మంది కురుబ ఆణిముత్యాలు ఎస్‌ఐలుగా సెలెక్ట్ అయిన వారిని రాష్ట్ర కురువ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో క్రింది తీర్మాణాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కురువలకు అన్ని రాజకీయ పార్టీలు కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఒక్కొక్క ఎంపి స్థానము కేటాయించానలి, ప్రతి జిల్లాలోనూ ముగ్గురు ఎమ్మెల్యే స్థానాలను ప్రతి రాజకీయ పార్టీ కురవలకు కేటాయించాలని సమావేశం అభిప్రాయబడింది. అలాగే అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలసి కురుబలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని కోరాలని, తిరుపతిలో శ్రీ భక్త కనకదాస పీఠానికి స్థలం కేటాయించాలని, కురుబ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది, అన్ని జిల్లాలో కురుబ మహా గర్జనలు జరిపించాలని, పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం ఎన్నికల కమిటీ చైర్మన్ నేములవరం ఈశ్వరయ్య అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈక ఆర్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీస్, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రాష్ట్ర కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల, రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు బుల్లె లింగప్రసాద్, రాష్ట్ర కురువ సంఘం గౌరవ అధ్యక్షులు వీకోట నాగభూషణం, వర్కింగ్‌ప్రెసిడెంట్లు కర్నూలు అడ్వకేట్ మురళీ, మదనపల్లిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అసోషియేషన్ ప్రెసిడెంట్ మేకలపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి హరినాథ్ సత్యసాయి జిల్లా కురువ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, అన్నమయ్య జిల్లా కురువ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పోరేషన్ రు.30కోట్ల డిపాజిట్ల సేకరణ

### సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్

**విజయవాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ రు.30కోట్ల డిపాజిట్లను సభ్యులనుండి సేకరించినట్లు సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్ తెలిపారు. బ్రాహ్మణుల అవసరాలు తీర్చడంలో తమ సొసైటీ ముందంజలో వుందన్నారు. 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా తమ సొసైటీ గుర్తింపు పొందిందన్నారు. 893 బ్రాహ్మణ మహిళా గ్రూపులకు అరుంధతి ద్వారా 7.79 కోట్ల రుణాలు, వశిష్ట ద్వారా 389 గ్రూపుల పురుషులకు రు3.52కోట్లు, ఈ రుణాలు రు.45వేలు మొదటిసారి ఇస్తామని, సరిగా చెల్లిస్తే రు.75వేలు, 3వ మారు రు.లక్ష, నాల్గవసారి రు.1,50,000, 5వ సారి రు.2,50,000 లు మంజూరు చేస్తామన్నారు. పురోహితులకు పురోహిత మిత్ర ద్వారా 209 గ్రూపులకు రు.3.34 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. అర్చకమిత్ర ద్వారా రు.0.82 కోట్లు, సత్యదేవ సేవ మిత్ర ద్వారా అన్నవరం వ్రత పురోహితులకు రు.1.08 కోట్లు రుణాలిచ్చామన్నారు. బ్రాహ్మ ణులను పారిశ్రామిక



వేత్తలుగా చేయడానికి రు.264 మందికి రు.5.23కోట్లు బిజినెస్ లోన్లు ఇచ్చామన్నారు. ఇవే కాక విద్యాభారతి, గృహరు ణాలు, స్థలరుణాలు అందించామని, ఇప్పటివరకు 96శాతం రికవరి సాధించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాల మేరకు రాష్ట్రం లోని బ్రాహ్మణులందరి సంక్షేమమే ధ్యేయంగా తమసంస్థ పనిచేస్తుందన్నారు.

## సిఎం సారూ.. కడప స్టీల్ ప్లాంట్ ఇంకా నిర్మించలేదా?: లోకేష్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి మాటలకు క్లోజ్‌గా అబ్జర్వ్ చేస్తే మనకు జబర్దస్త్ బిల్డప్ బాబాయి గుర్తుకొస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు లోకేష్ శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు.. జగన్‌రెడినడ మాటలు మాత్రమే కోటలు దాటుతాయని, పనులు గడప దాటవని తెలిపారు. సొంత ఇలాకా కడప జిల్లాలో మూడేళ్లలోస్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పి తొలిసారి శిలాఫలకం వేసి నేటికి నాలుగేళ్లయిందన్నారు.. రూ.15వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి 25 వేల మదికి ఉద్యోగాలిస్తామంటూ నాడు కోతలు కోశారని, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్లాంట్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, కనీసం తుప్పలు తొలగించేందుకు సైతం నిధులు కేటాయించక పోవటంతో తొలుత ఒప్పందం చేసుకున్న లిబర్టీ స్టీల్ ప్లాంట్ పరారైపోయిందన్నారు.. దీంతో జెస్ డబ్ల్యు అనే మరో కంపెనీని బతిమాలుకుని ఏడాది క్రితం మరోమారు శంకుస్థాపన చేశారన్నారు.. మరో మూడునెలల్లో పదవీకాలం పూర్తికావస్తున్నా.. కడప స్టీల్‌ప్లాంట్ పనులు అంగుళం కూడ ముందుకు సాగలేదనానరు. పులివెందులలో రోడ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవటంతో కంకర పరిచి తారు వేయకుండా కాంట్రాక్టర్ పరారయ్యారన్నారు. ఇలాంటి దివాళాకోరు సిఎంను నమ్మి వేలకోట్లు పెట్టుబడి పెట్టటానికి ఎవరైనా ముందుకు వస్తారా? .అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## అఖండ భగవద్గీత పారాయణంతో మార్మోగిన సప్తగిరులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మక్షేత్రం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై వైకుంఠ ఏకాదశిన శనివారం ఉదయం చేపట్టిన అఖండ భగవద్గీత పారాయణం ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. భగవద్గీతలోని 700 శ్లోకాలు వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. భగవద్గీత విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.





ప్రమాదానికి కారణమైన ఓల్వో బస్సు, రోడ్డుపై చెల్లా చెదురుగా పడి ఉన్న బియ్యం బస్తాలు, రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలంటూ రాస్తారోకో చేస్తున్న దృశ్యం

# చీకట్లోనే తెల్లారిన అన్నదాతల బతుకులు

## కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు

## ఘటనా స్థలంలోనే నలుగురు రైతుల మృతి

## చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు సమీపాన 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పామిడి మండలం మాముదూరు గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఘటనా స్థలంలోనే మృతి చెందటం విషాదకరం.. మరో అరగంటలో గ్రామానికి చేరుకోబోతున్న రైతులు అనుకోకుండా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. ఏడాది పాటు పొలంలో కష్టపడి ఒడ్లను పండించారు. వాటిని మిషన్‌కి తీసుకెళ్లి బియ్యం ఆడించి ఇంటికి తీసుకురాక ముందే ఆ బియ్యం మూటలతోపాటు కిందపడి ప్రమాదంలో రైతులు కింద పడిపోవడం, కింద పడిపోయిన రైతులపై మరో వాహనం ఎక్కి పోవడంతో అక్కడికక్కడే చనిపోవటం బాధాకరం. జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సులు ఎంత వేగంగా వెళుతున్నాయి. అనేదానికి ఇదే ఉదాహరణ. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పామిడి మండలం మాముదూరు గ్రామానికి చెందిన కుమ్మర నాగార్జున (36), శ్రీనివాసులు(40), శ్రీరాములు (35), చిన్న తిప్పయ్య (50), హరి తమ సొంత పొలాల్లో పండిన వరి ధాన్యాన్ని సమీపంలోని కల్లూరులో ఉన్న రైస్ మిల్లుకు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. ఆ రాత్రికి వరి ధాన్యాన్ని మిల్లులో ఆడించుకుని బియ్యం బస్తాలు ట్రాక్టర్‌లో వేసుకొని శనివారం తెల్లవారుజామున స్వగ్రామానికి బయల్దేరారు. కల్లూరు గ్రామాన్ని దాటుకొని పామిడి పెన్నా నది బ్రిడ్జి సమీపానికి వెళ్లిన సమయంలో వెనుక వైపు నుంచి బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓల్వా బస్సు ఢీ కొట్టింది. బస్సు అతివేగంగా ఢీ కొట్టడంతో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నటువంటి బియ్యం బస్తాలతోపాటు రైతులంతా రోడ్డు మీదకి విసిరేసినట్టు పడ్డారు. అదే సమయంలోనే బస్సు వారి మీద నుంచి వెళ్లిపోవడంతో ఆ రైతులంతా అక్కడికక్కడే బస్సు చక్రాల కింద పడి మృతి చెందారు. వారిలో హరి అనే యువకుడు మాత్రం కాస్త దూఐరంలో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

**అంతా చిన్న సన్నకారు రైతులే:** మామూడూరు గ్రామానికి చెందిన ఆ రైతులంతా చిన్న సన్నకారు రైతులే తమకున్న ఎకరా రెండెకరాల పొలంలో పండిన వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చుకుని స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఇలా మృతి ఒడికి చేరడంతో ఆ ప్రాంతంలో బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతంగా మారింది. తమ ఇంటి పెద్దలమరణ వార్త విన్నకుటుంబ సభ్యులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలపై పడి బోరున విలపించారు. ఇక మాకు దిక్కె వరుదేవుడా..?అంటూకన్నీటి పర్యంతమయ్యారు.

**పరిహారం కోసం రాస్తారోకో..** ఒక్కసారిగా నలుగురు రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మాముదూరు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు పామిడి మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు సంఘటనా స్థళంలో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మృతుల కుటుంబాలకు వెంటనే సంబంధిత బస్సు ఓనర్‌తో పరిహారం ఇప్పించాలని లేదంటే ప్రభుత్వమే కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతవరకు మృతదేహాలు కదిలించకూడదు అంటూ భీష్మించుకు కూర్చున్నారు. రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం చేత పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని రాస్తారోకో విరమించాలంటూ శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అస్సార్ బాషా, పామిడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, గార్లదిన్నె ఎస్సై సాగర్ బాధితులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతులు బాధిత కుటుంబ సభ్యులు ససేమీరా అంటూ రాస్తారోకో కొనసాగించడంతో గార్లదిన్నె తహశీల్దారు ఉషా రాణి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చ చెబుతూ వైఎస్ఆర్ భీమాపథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఐదులక్షల పరిహారం అందజేస్తామని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించి తగిన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు.

# సజీవంగా నాటకరంగం

≫హిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలను కళలకు ప్రాముఖ్యత ఉన్న గుంటూరులో నిర్వహించటంతోపాటు వేదికకు స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం కళాప్రాంగణంగా నామకరణం చేయటంతోపాటు, నగరంలో సంఘ సంస్కర్త పేరుతో స్వాగత ద్వారాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. నాటకోత్సవాల్లో సమాజాన్ని ప్రేరణ, ఉత్తేజింపగల, జీవన ప్రమాణాలు అందించే నాటకాలను ప్రదర్శనలో తీసుకురావటం జరిగిందన్నారు. దేశానికి ఆదర్శంగా నంది నాటకోత్సవాల నిర్వహణ జరగుతోందని తెలిపారు. సత్యహరిశ్చంద్ర నాటకంతో మహాత్మా గాంధీజీ ప్రేరణ పొందినట్టే, అసత్యం ద్వారా వచ్చే అధికారం వద్దు అని సిఎం జగన్ రైతును మోసం చేయనని, రైతురుణ మాఫీపై 2014 ఎన్నికల హామీ ఇవ్వలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అంటే సత్యం అని, కరోనాతో ఎంత విపత్తు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలకు రాష్ట్రంలో డిబిటి ద్వారా రూ.2,60,000 కోట్లు సమాజానికి వెన్నుముకగా ఉన్న బిసీలకు రూ.1,80,000 కోట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు.. బిసి బంధువైన సిఎం జగన్ దేశంలో ఎవరూ చేయని విధంగా ధైర్యంగా జనవరి నుంచి కులగణన చేయటం జరగుతుందన్నారు. సినీరంగంతో పాటు సామాజిక మాధ్యమాలు ఎన్ని వచ్చినా ప్రాచీన కాలం నుంచి వచ్చిన నాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఉందని, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**అర్హత ఉన్నవారికే నంది అవార్డులు: పోసాని**

రాష్ట్ర చలన చిత్ర టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, అర్హత ఉన్న వారికే నంది అవార్డులు ప్రదానోత్సవం చేయాలని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ప్రపంచంలోనే ఎపుడు లేనివిధంగా కళారంగంలో నిష్ణాతులైన 27 మందిని న్యాయనిర్ణేతలుగా నియమించటం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుంచి వీధి నాటకాలు నంది బహుమతుల ప్రదానానికి పోటీలు నిర్వహించటం జరగుతుందన్నారు. రూ.2లక్షల పారితోషికంబహుమతులుకూడ అందిస్తామన్నారు.

**కళారంగానికి తల్లిలాంటిదైన నాటకరంగానికి సిఎం జగన్ ప్రోత్సావాం : విజయ్‌కుమార్‌రెడ్డి**

ఎపి ఫిల్మ్ టివి, థియేటర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్‌అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, కళారంగానికి తల్లిలాంటి నాటకరంగాన్ని ప్రోత్సహించాలని, కళారంగంపై ఆధారపడిఉన్న పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నంది నాటకోత్సవాలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలకు వచ్చిన 115 ఎంట్రీలను ప్రాథమికంగా సెప్టెంబర్‌లో వారి ప్రదేశాలకు వెళ్లి న్యాయనిర్ణేతలు పరిశీలించి 38 నాటికలను తుది ప్రదర్శనలకు ఎంపికచేయటం జరిగిందన్నారు.. కళలకు కాణాచి అయిన గుంటూరులో తుది ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించటంతో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాటకోత్సవాలను 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదు విభాగాల్లో జరిగే ప్రదర్శనల్లో వివిధ కేటగిరీల కింద మొత్తం 70కి పైగా బహుమతులు అందించే అతిపెద్ద భగీరథ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాటకోత్సవాల నిర్వహణకు ఎఫ్‌డిసితో పాటు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి, జిల్లా అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.. కళాకారులకు, న్యాయ నిర్ణేతలకు, రవాణా, వసతి, భోజనం తదతర అన్ని అంశాలను సక్రమంగా అందించేలా ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని వారం రోజుల నుంచి స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు 27మంది న్యాయనిర్ణేతలు సుదీర్ఘంగా చర్చించి ఎంపిక చేయటం జరిగిందన్నారు. కళాకారులకు అవార్డులకు మించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులంటే మక్కువని, నాటకోత్సవాలను ప్రతిఒక్కరూ వీక్షించి కళాకారులను ప్రోత్సహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్రకుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, ఆర్డీఒ శ్రీకర్, ఎఫ్‌డిసి మేనేజర్ శేషసాయి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆర్జేడీ కిరణ్, రిటైర్డ్ ఆర్జేడీ జాన్సన్ తదితరులున్నారు.

# సాహసోపేత నిర్ణయాల ధీశాలి మాజీ ప్రధాని పివి




శనివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మాజీప్రధాని పివి వర్ధంతిని కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## టిఎస్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పివి వర్ధంతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతిని నిర్వహిం చారు. తెలంగాణ భవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పివి నరసింహా రావు దేశ ప్రధానిగా, దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు పివి తెలంగాణలో పుట్టడం గర్వంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే పివికి దేశం అంటే చాలాప్రేమ అన్నారు. పివి నర్సింహా రావు ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ప్పుడు ఎన్నో సాహసోపేతమైన నిర్ణ యాలు తీసుకున్నా రన్నారు. పివి పాలనా దక్షణ ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆయన పాలనా అనుభవం అందరికి స్ఫూర్తిదాయమన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పివి కీలక భూమిక పోషించారన్నారు. అదేవిధంగా పివి పాలనా దక్షత అనితర సాధ్యం అన్నారు. పివి ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు భవిష్యత్తు తరాలు నడుం బిగించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.

**గాంధీభవన్‌లో నివాళులు అర్పించిన టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్**

భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేపట్టి వాటిని పకడ్బందీగా అమలు చేసిన మేధావి పివి నర్సింహారావు అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు 19వ వర్ధంతి సందర్భం గా గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ మేధావి ఆర్థిక నిపుణులు, బహుభాషా కోవిదులు పివి అని, అందులో మన తెలంగాణ వారు కావడం గమనార్హం అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అనిల్‌యాదవ్, ఆదిలాబాద్ కంది శ్రీనివాస్‌రెడ్డి, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో వెంటిలేటర్ల పనితీరును పరిశీలించండి



శనివారం సచివాలయంలో కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా

## పిఎస్ఎ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్ధరించాలి

## అధికారులకు టిఎస్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కోవిడ్ నియంత్రణపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న వెంటిలేటర్ల పనితీరును పరిశీలిం చాలని, కరోనా బాధితుల చికిత్సకు అవసరమయ్యే ఆక్సిజన్ కన్సన్ట్రేటర్స్‌లను తక్షణమే ఉపయోగంలోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాడుకలో లేని వివిధ ఆసుపత్రుల్లో ఉన్న పీఎస్ఏ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్దరించాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని కోవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్‌చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కన్నన్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న కరోనా వార్డుల్లో అవసరమైన యంత్రాలను, డ్రగ్స్‌ను, దయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్‌లను సమకూర్చుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో 34, ప్రైవేటు ఆసుపత్రుల్లో 84 అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 16500 మందికి ఆర్‌టీపీసీఆర్ ద్వారా టెస్ట్ శాంపిల్స్ సేకరించే సామర్థ్యం కలిగి ఉన్నట్టు మంత్రి తెలిపారు. గత రెండు వారాలుగా వివిధ హాస్పిటల్స్ ద్వారా ఏర్పాటు చేసిన వార్డుల్లో 6344 శాంపిల్స్‌ను కలెక్ట్ చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ నెలా ముగిసేనాటికి 4000 మందికి టెస్ట్‌లు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొవిడ్-19పై ప్రతిరోజు మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## ఆర్టీసి సిబ్బందికి సహకరించండి

### మహిళా ప్రయాణికులకు టిఎస్ ఎండి సజ్జనార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళా ప్రయాణికులకు ఆర్‌టిసి ఎండి సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. మహిళా ప్రయా ణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిస్తున్న టిఎస్ఎస్ ఆర్‌టిసి కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె బస్సులు ఎక్కాలని కోరారు. తక్కువ దూరం ప్రయాణించే వారు, ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతు న్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని తెలిపింది. తద్వారా ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులు, ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఎండి సజ్జనార్ వేదికగా వెల్లడించారు.

# ప్రశాంతంగా మొదలైన వైకుంఠద్వార దర్శనం

## 45నిమిషాలు ముందే మొదలైన సర్వదర్శనం

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనాలు మొదలయ్యాయి. శనివారం వేకువజామున 2గంటలకు మొదలైన ప్రోటోకాల్ ప్రముఖుల దర్శనాలు ఏకధాటిగా ఉదయం 5.15గంటల వరకు సాగాయి. ఆ తరువాత ముందుగా నిర్ధేశించిన సమయం కంటే 45నిమిషాలు ముందుగానే సామాన్యభక్తుల టైమ్‌స్లాట్ సర్వదర్శనం, ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులను శనివారం సాయంత్రానికి తిరుమల కొండ సామాన్యభక్తులతో నిండిపోయింది. వైకుంఠద్వాదశి పర్వదినం ఆదివారం కావడంతో టిక్కెట్, టోకెన్లు అందుకున్న భక్తులు పెద్దసంఖ్యలో ఆలయం ముందు చేరుకున్నారు. ఏడుకొండలు గోవిందనా మాలతో మారుమోగుతున్నాయి.

-భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ఆలయంలోనికి అనుమతించారు. సర్వదర్శనం ప్రారంభించడంతో సామాన్యభక్తులు ఏడుకొండల స్వామితోబాటు వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకుంటున్నారు. శనివారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. తిరుమలలో సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా టీ,పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ వైకుంఠ ద్వార టోకెన్లు శనివారం సాయంత్రం డిసెంబర్ 30వతేదీకి సంబంధించి కేటాయిస్తున్నారు. చక్కటి ఏర్పాట్లు చేశారు. స్లాట్ల వారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం అనుమతినిస్తున్నారు. రోజుకు 70వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్దం చేసి టోకెన్లు జారీచేశారు. పదిరోజులకు 8లక్షలమంది భక్తులు వైకుంఠద్వారంలో వేంకటేశ్వరుని దర్శించుకునేలా ఏర్పాట్లు జరిగాయి.

**నేడు చక్రస్నానం:** వైకుంఠ ద్వాదశి పర్వదినాన ఆదివారం ఉదయం స్వామివారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరిపిస్తారు. ఆగమోక్తంగా అర్చకులు పవిత్ర కార్యక్రమం నిర్వహించిన అనంతరం సామాన్యభక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** దుర్గమ్మను శనివారం కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం



కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మకు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ పి సంపత్‌కుమార్, పశ్చిమ ఏసిపి డా హనుమంతరావు పాల్గొన్నారు.

**దుర్గమ్మకు రు.5లక్షల హారం విరాళం:** దుర్గమ్మకు రు.5లక్షల విలువైన 70 గ్రాముల బంగారు లక్ష్మీ హారాన్ని శనివారం కర్నాటకు చెందిన మంజునాథ్ ఆయన కుటుంబ సభ్యులు కలిసి అందజేశారు. అలాగే నిత్యాన్నదానపథకానికి రు.5లక్షల విరాళాన్ని విజయవాడకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం అందజేశారు. దాతలకు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బి ముత్యాలనాయుడు, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసరావులు దుర్గమ్మ ను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**అలరించిన ధర్మపథం:** దుర్గమ్మఆలయంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ప్రముఖ పండితులు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు. ఇక పలువురు కళాకారులు నృత్యరూపకాలను ప్రదర్శించి భక్తులను భక్తితన్మయత్వంలో ఓలలాడించారు.

## బదలీలు, పదోన్నతులతో నిమిత్తం లేకుండా

# మెగా డిఎస్సీ ప్రకటించాలి

### డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధం లేకుండా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వంలో విడుదల చేసిన 5089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న 15వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని ప్రమోషన్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేలోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేస్తే మెగా డీఎస్సీ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున అసెంబ్లీలో గవర్నర్, సీఎం చెప్పినట్టుగా మెగా డీఎస్సీకి నోటిషికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. మెగా డీఎస్సీ అనుబంధ ప్రకటన ఇచ్చి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరొక అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ర్యాగింగ్‌కు పాల్పడిన 83 మంది విద్యార్థుల సస్పెన్షన్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ హాస్టల్‌లో ర్యాగింగ్ జరిగిందంటూ వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వవిద్యాలయంలోని కామర్స్, జంతుశాస్త్రం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తరువాత మళ్లీ జూనియర్ విద్యార్థినిలను పరిచయ కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు కొంతమంది విద్యార్థినిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్ అడిషనల్ హాస్టల్ డైరెక్టర్‌లతో కూడిన యాంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్ట్రార్‌కు నివేదిక అందచేసింది.నివారణచర్యల్లో భాగంగా 83మంది విద్యార్థినిలను వారంరోజులపాటు మొదటి హెచ్చరికగా హాస్టల్‌నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వెల్లడించారు.

# అత్తారింట్లో పండుగ సంబరాలు



క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు దేశవ్యాప్తంగా ముమ్మరం అవుతున్న సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా, అమెరికా కోడలు అయిన ప్రముఖ నటి ప్రియాంక చోప్రా తన అత్తారింట క్రిస్మస్ సంబరాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబం ధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ తన సన్నిహిత మిత్రులతో కలిసి హాలిడే డిన్నర్‌ను ఆస్వాదిస్తున్నారు. ఈ వారం అంతా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. అంతేకాదు ఒక ఆకట్టుకునే స్నాప్ షాట్‌లో ప్రియాంక చోప్రా, భర్త నిక్ జోనాస్ ఒడిలో కూర్చున్న ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది.




# 'కన్నప్ప' తొలి షెడ్యూల్ కంప్లీట్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న చిత్రం కన్నప్ప.. జాతీయస్థాయిలో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నప్ప పోస్టర్‌తో ఆ అంచనాలు మరింతగా పెరిగాయి.. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు.. న్యూజిలాండ్‌లో 90 రోజుల పాటు నిర్విరామంగా సాగిన తొలి షెడ్యూల్ ముగిసిందని కన్నప్ప యూనిట్ తెలిపింది.. న్యూజిలాండ్‌న, థాయ్ లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన 600 మంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో ఈ తొలి షెడ్యూల్‌ను పూర్తిచేశామని మేకర్స్ తెలిపారు. న్యూజి లాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో తొలి షెడ్యూల్ కంప్లీట్ చేసిన యూనిట్ ఇపుడు ఇండియాకు తిరిగి రాబోతోంది.. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, ప్రభాస్ వంటి స్టార్ నటులు నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈచిత్రాన్ని దాదాపు 80శాతం న్యూజిలాండ్ లో షూట్ చేయనున్నారు. ఈసందర్భంగా మోహన్‌బాబు తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్ చేశారు. న్యూజిలాండ్ లో 600 మంది హాలీవుడ్, భారత్‌లోని అతిరథ మహారథులైన నటీనటులతో, థాయ్‌లాండ్, న్యూజిలాండ్ సాంకేతిక నిపుణులతో విష్ణు మంచు హీరోగా నిర్మిస్తున్న చిత్రం కన్నప్ప అని అన్నారు. 90 రోజుల మొదటి షెడ్యూల్ న్యూజిలాండ్ లోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్వి జయంగా షూటింగ్ పూర్తిచేసుకుని భారతదేశానికి తిరిగివస్తున్నామని తెలిపారు. ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై విష్ణు మంచు నిర్మిస్తున్నారు.

**నందమూరి కళ్యాణ్‌నరామ్ తాజా చిత్రం డెవిల్.. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్లు.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

డెవిల్ విషయంలో సంగీతం,నేపథ్య సంగీతానికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని అనుకోలేదు... అందరికీ నచ్చుతుందని అనుకున్నాం. కానీ ఈ రేంజ్‌లో ప్రశంసలు వస్తాయని అనుకోలేదు.. అందరూ ఫోన్లు చేసి ప్రశంసిస్తున్నారు. అర్జున్‌రెడ్డి తర్వాత నన్ను బ్యాగ్రౌండ్ స్పెషలిస్ట్ చేశారు.. కానీ నాకు పాటలకు సంగీతం ఇవ్వటమే తెలుసు. అదే నాకు ఇష్టం... నాకు ఇపుడు ఆర్ఆర్ మ్యూజిక్ ఇలా అన్నింట్లో ఆఫర్లు వస్తున్నాయి..

# సహజంగా ఉండాలనే అలా చేశాం..!



డెవిల్ వరకు చాలా విదేశీ సంప్రదాయ వాయిద్యాలు వాడాం.. నాచురల్‌గా ఉండాలనే అలా ప్రయత్నించాం... ఇపుడు అది అందరికీ నచ్చేసింది.. 1940 నేపథ్యం కాబట్టి బాగానే రీసెర్చ్ చేయాల్సి వచ్చింది.. యానిమల్ ఇప్పటి తరం మూవీ.. డెవిల్ కోసం నాటి కాలానికి వెళ్ళాల్సి వచ్చింది.. యానిమల్‌కు పనిచేసి డెవిల్ కోసం రావటంతో ముందు రెండు మూడు రోజులు అడ్జస్ట్ కాలేకపోయాను.. ఆ తర్వాత డెవిల్ ప్రపంచంలోకి వచ్చేశాను. ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌గారి నట విశ్వరూపాన్ని చూస్తారు.. బింబిసారాను మించేలా ఉంటుంది. సంయుక్తమీనన్ అద్భుతంగా నటించారు.. అభిషేక్ నామాగారు నన్ను చాలా నమ్మారు.. కాస్త లేట్ అయినా పర్లేదు నా కోసం వాళ్లు వెయిట్‌చేశారు... ఆయన తలచుకుంటే ఎవరితోనైనా మ్యూజిక్ చేయించుకునేవారు..కానీ ఆయన నా మీదున్న నమ్మకతో ఆగారు.. నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారు.. ఈచిత్రానికి జాతీయస్థాయిలో అవార్డులు కూడ వస్తాయేమో.. డెవిల్ చిత్రానికి కెమెరామెన్ సౌందర రాజన్ ప్రాణం పెట్టారు. అద్భుతమైన విజువల్స్ అందించారు. వాటికి తగ్గట్టుగానే ఆర్ఆర్ ఉంటుంది..మేంఎంత చేసినా విజువల్స్ లేకపోతే ఆ ప్రభావం కన్పించదు..డెవిల్‌లైన్‌నుఅభిషేక్‌గారే చెప్పారు.. ముందునుంచి ఆయనే ఇన్వాల్వ్ అయ్యారు.. మ్యూజిక్ సిట్టింగ్స్ లోనూ ఆయనే ఉన్నారు. నిర్మాతగా ఆయన గురించి అందరికీ తెలుసు..ఇపుడు దర్శకుడిగా ఆయన టాలెంట్ అందరూ చూస్తారు.. సందీప్ వంగాతో ఎలా సింక్ అయ్యానో. అభిషేక్‌గారితోనూ అలాగే సింక్ అయ్యాను. ఆయనకు మ్యూజిక్ మీద చాలా పట్టుంది.

# యుకెలో అడ్వాన్స్ బుకింగ్స్ ...

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం'... జనవరి 12న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందనే సంగతి తెలిసిందే.. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో రమ్యకృష్ణ, జగపతిబాబు, ప్రకాష్‌రాజ్, సునీల్, బ్రహ్మానందం కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి యుకె టికెట్ బుకింగ్స్ ఓపెన్‌చేయగా హాట్‌కేకుల్లో అమ్ముడ వుతున్నాయని మేకర్స్ సమాచారం.. మొదటి 24 గంటల్లో 1000కి పైగా టిక్కెట్లు అమ్ముడు పోవటం విశేషమే.. ఇప్పటికే 3,600కుపైగా టికెట్లు అమ్మకం జరిగి 2900 పౌండ్స్‌ను సొంతం చేసుకుంది.. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 12న ఈచిత్రం విడుదల కానుంది.



# 'గేమ్ ఛేంజర్' విశేషాలు

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, కియారా అద్వానీ హీరోయిన్‌గా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం గేమ్ ఛేంజర్... బిగ్గెస్ట్ పొలిటికల్ యాక్షన్‌డ్రామాగా రూపొందు తోంది.. ఈచిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం తెలిసింది... తాజాగా




నిర్మాత దిల్‌రాజు ఈచిత్రం రిలీజ్ టైం గురించి ఓపెన్ అయ్యా రు. ఆయన మాటల ప్రకారం వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. దీంతో ఈ మాసివ్ ప్రాజెక్టు అప్పటికి రాబోతుందని తెలుస్తోంది.. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# షారూక్‌ఖాన్ – హాలిడే సీజన్‌లో ఫస్ట్‌చాయిస్‌గా...

షారూక్‌ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కలయికలో రూపొందిన భారీ చిత్రం డంకీ... క్రిస్మస్ కానుకగా ఈచిత్రం డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తు విడుదలైన సంగతి తెలి సిందే.. తొలి ఆట నుంచి పాజి టివ్ టాక్‌తో ప్రేక్షకుల హృద యాలను డంకీ చిత్రం గెలుచు కుంది.. ఎలాంటి యాక్షన్ సన్నివేశాలు లేకుండా ఫీల్‌గుడ్ ఎంటర్ టైనింగ్‌గా, ఎమోష నల్ కంటెంట్‌తో రూపొందింది.. ఈచిత్రం తొలిరోజు కంటే శుక్ర,శనివారాల్లో అత్యద్భు తమైన స్పందన రాబట్టుకుం టుందని మేకర్స్ తెలిపారు. ఈ రెండు రోజుల్లో సినిమాకు 40 నుంచి 50శాతం బుకింగ్స్ పెరగటమే అని అన్నారు.. అందుకు కారణం స్ట్రాంగ్ మౌత్‌టాక్, ఫీల్‌గుడ్ కంటెంట్‌కారణంగా ఈ హాలిడే సీజన్‌లో ప్రేక్షకులందరూ తమ కుటుంబాలతో కలిసి చూడటానికి డంకీనే మొదటి చాయిస్‌గా ఎంపిక చేసు కుంటున్నారని మేకర్స్ తెలిపారు.



# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' నుంచి సెకండ్ సింగిల్...

జాతీయ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌ఓలనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ... ఇప్పటికే విడుదలైన టీజర్ నేషనల్‌వైడ్‌గా ట్రెండ్ అయ్యింది.. ఫస్ట్‌సింగిల్ కిల్లర్ క్లిర్.. పాటకు మంచి స్పందన వచ్చింది.. శనివారం మేకర్స్ సెకండ్ సింగిల్ ' క్రీనీడలే..' పాటను విడుదల చేశారు.. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈపాటకోసం హార్ట్ టచింగ్ నెంబర్‌ను స్కోర్‌చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి.. జావేద్ ఆలీ ఆలపించారు... ధనుష్, ప్రియాకం అరుళ్‌మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో హ్యూజ్ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందుతోంది.. డాక్టర్ శివరాజ్‌కుమార్, సందీప్ కిషన్ నటిస్తునానననరు. పీరియడ్ ఫిల్మ్‌లో ప్రియాకం అరుళ్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టిజీ త్యాగ రాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్ సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. ఈచిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



# జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డులు

జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డుల పోస్టర్ లాంచ్‌ను తెలం గాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. సౌత్‌ఇండియన్ స్థాయిలో చేస్తున్న జోష్ నంది అవార్డుల కార్యక్రమానికి తమ ప్రభుత్వం తరపున విధాలుగా అండగా ఉంటామన్నారు... దక్షిణాదిలో ఉన్న అన్నిరంగాలను కలుపుకుని ఇంతటి మహతనతర కార్యక్రమం చేస్తున్న చైర్మన్ సంజోష్ తగరంకు శుభాకాంక్షలు అని తెలిపారు. సంజోష్ మాట్లాడుతూ, అవార్డుల ప్రదానం జనవరి 26న హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు.




# 'రోటి కపడా రొమాన్స్'

యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ సంస్థ లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. హర్ష నర్రా, సందీప్ సరరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు... ఈచిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. శనివారం ఫస్ట్‌డౌన్ పేరిట పబ్లిసిటీ వీడియోను విడుదల చేశారు..దీన్ని చూస్తుంటే ఇదొక వైవిధ్యమైన కథాంశంతో యూత్‌కు ఇది మంచి కిక్‌ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ, ఇది నలుగురుస్నేహితుల మధ్యకథ అని,, వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు.



లేటెస్ట్ ఫోటో షూట్: హన్సిక



**ప్రముఖ దర్శకుడు రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్...ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది.. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు రవికాంత్ పేరేపు మీడియాతో మాట్లాడారు.**

# బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అవుతుంది:



**ఈచిత్రం జర్నీఎలా స్టార్ట్ అయ్యింది?**

క్షణం తర్వాత కృష్ణ అండ్ లీల చేశాను.. నిజానికి కృష్ణ అండ్ లీల థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉంది.. కానీ కోవిడ్‌తో ఓటిటిలో విడుద లైంది.. లాక్‌డౌన్ కారణంగా యాక్టర్స్ షెడ్యూల్స్ మారిపోయాయి.. చేయాల్సిన ప్రాజెక్టులు ఎక్కువైపోయాయి.. ఈ క్రమంలో కొత్తవాళ్లతో చేయటానికి బబుల్‌గమ్ కథ రాశాను.. రోషన్ నాకు ముందే తెలుసు.. తను హీరోగా పరియం అవుతున్నాడని తెలిసి రోషన్‌ను కలిశాను. ఈ కథకు తను పర్ఫెక్ట్ ఫిట్ అన్పించాడు.. తర్వాత మా జర్నీ మొదలైంది.. జూలైలో షూటింగ్ స్టార్ట్‌చేసి ఫాస్ట్‌గా చేశాం.. బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథ.

**కొత్తవాళ్లతో చేయటానికి కారణం?**

ఈసినిమాలో బబుల్‌గమ్‌పై ఒక డైలాగ్ ఉంది.. లవ్, రిలేషన్‌షిప్స్ బబుల్‌గమ్ లాంటిది... మొదట్లో తియ్యగా ఉంటుంది. తర్వాత అంటు కుంటుంది. (నవ్వుతూ)

**ఇది ప్రేమకథా? లేదా ఒక కుర్రాడి జీవితంలోని ప్రేమ ఒక భాగంగా ఉంటుందా?**

ఇది ప్రధానంగా ప్రేమకథ.. ట్రైలర్ రిలీజ్ చేసినపుడు కూడ ఇది రాక్‌స్టార్ లా ఉంటుందా? లేదా ఒక మ్యూజీషియన్ ఫిల్మ్‌గా ఉంటుందా? అని అడిగారు.. అయితే ఇది ప్రేమకథ ప్రధానంగా ఉండే రిలేషన్‌షిప్ డ్రామా.

**రోషన్ నటనను చాలా మంది అప్రీషియేట్‌చేస్తున్నారు.. ఒక ఆడియన్‌గా మీరేం చెబుతారు?**

రోషన్ ఫెంటాస్టిక్, ట్రైలర్‌లో చూసింది పది శాతమే..సినిమాలో చాలా అద్భుతంగా చేశాడు. రోషన్, మానస ఇద్దరూ చాలా చక్కగా నటించారు. అలాగే ఇందులో నటించిన మిగతా నటీనటులు కూడ చక్కటి ప్రతిభను కనబర్చారు.

**సుమ రషెస్ చూసి ఏమైనా సూచనలు చెప్పారా? కొంచెం బోల్డ్‌కంటెంట్ కూడ ఉంది కదా?**

లేదండీ.వారి ఇన్వాల్వ్‌మెంట్ ఏమీ లేదు.మొత్తం రోషన్ కే వదిలేశారు. నన్ను రోషన్‌ను బలంగా నమ్మారు.

**హీరోయిన్ మానస గురించి చెప్పండి?**

మానస తెలుగమ్మాయి.. చాలా అద్భుతంగా నటించింది.. తనకి తెలుగు అర్థం కావటం వలన మన రైటింగ్‌లోని సబ్‌టెక్స్ట్ కూడ తనకు అర్థమవుతుంది.. దీంతో మరింత ఈజీ అయ్యింది..ఇపుడు తెలుగమ్మా యిలు హీరోయిన్లుగా వస్తున్నారు.. దీంతో నేటివిటీ ఇంకొంచెం బిలీవబుల్‌గా ఉంటుంది.

**ప్రొడక్షన్ హౌస్ గురించి?**

మహేశ్వరి మూవీస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వండర్‌ఫుల్ నిర్మాణ సంస్థలు. సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూ ర్చారు.. పెట్టాల్సిన దానికంటే ఎక్కువ బడ్జెట్ పెట్టారు. ప్రొడక్షన్, ప్రమోషన్స్ చాలా అద్భుతంగా చేశారు.

**మీ నుంచి కొత్త సినిమాల గురించి?**

ప్రస్తుతానికి నా దృష్టి బబుల్‌గమ్ విడుదలపై ఉంది.. ఈసినిమా విడుదలయ్యాక కొత్త ప్రాజెక్టుపై దృష్టిపెడతా.

# 'స్రవంతి'



ప్రేక్షకులకు నచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన మెగా డైలీ సీరియల్ 'స్రవంతి'.. డిసెంబర్ 25న సోమవారం రాత్రి జెమినిలో ప్రసారం కానుంది.. గతంలో చి.ల.సౌ స్రవంతి అత్యంత ప్రేక్షకారణ పొందిన సీరియల్‌గా నిలిచిందనే విషయం తెలిసిందే. పగ, ప్రతీకారాలతో రగిలిపోతున్న రిషి అమెరికా నుంచి ఇండియాకు వచ్చి స్రవంతికి తన ప్రేమతో దగ్గరై పెళ్లిచేసుకుని స్రవంతిని తన బందీగా తీసుకెళ్తాడు. ఇలా బందీ అయిన బంద్ ఎలా కొనసాగుతుందనే కథాంశంతో నిర్మితమైన స్రవంతి సీరియల్‌లో భరణి, మీనా,నందకిశోర్, మౌని, తదితరులు నటించారు.ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటుందని జెమిని ఆశాభావం వ్యక్తం చేసింది.

# సత్తాచాటి కోట్లు అందుకున్నారు !

అమ్మానాన్నలకు భారం తగ్గించాలన్నది కొందరి తపన! తామేంటో నిరూపించుకోవాలన్నది మరికొందరి పట్టుదల. కారణం ఏదైతేనేం. పట్టుబట్టి సాధించారీ యువతులు. తమ సత్తా చాటి రూ.లక్షలు, కోట్ల విలువైన అవకాశాలు వాళ్లని వెతుక్కుంటూ వచ్చేలా చేసుకున్నారు. ఈ ఏడాది అలా అరుదైన ప్యాకేజీలను అందుకున్న వారిలో కొందరిని మీరూకలుసుకోండి..

**రూ.3 కోట్ల ఉపకారవేతనంతో...** విదేశాల్లో చదవడం ఛవీసింగ్ కల. ఈమెది ఉత్తర్‌ప్రదేశ్‌లోని చిన్నపల్లె. అమ్మానాన్న చిరుద్యోగులు. తన కల వాళ్లకి భారమని ఉచితంగా చదువుకునే అవకాశాల కోసం నెట్‌లో వెదికితే.. విదేశీ విశ్వవిద్యాలయాల స్కాలర్‌షిప్‌ల గురించి తెలిసింది. ఓ వైపు డిగ్రీ చదరవుతూనే వీటికి సిద్ధమైంది.



చాలా పరీక్షలే రాసింది. తన ప్రయత్నం ఫలించి అమెరికాలోని బబర్లిన్ కాలేజ్ నుంచి రూ.3 కోట్ల స్కాలర్‌షిప్ అందుకుంది. దీంతో తను ఎంచుకున్న ఇంటర్నేషనల్ పాలిటిక్స్ అండ్ ఆస్ట్రాలజీ కోర్సును ఉచితంగా చదువుకోనుంది. ప్రయాణ ఖర్చులు సహ సంస్థే భరిస్తుంది. పదిహేనేళ్లు నిండకుండానే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చూస్తూ పెరిగింది. ఆమె నాన్న ఉద్యోగి కాకపోయుంటే తనదీ అదే పరిస్థితి. ఎవరికీ లేని అవకాశం తనకు దక్కినపుడు నిరూపించుకోవాలనుకుంది. తనది ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన గ్రామం. వ్యవసాయమంటే ప్రాణం. రైతులకు మేలు చేయాలని అగ్రికల్చర్ విభాగంలో డిగ్రీ చేసింది. నిజానికి స్కూలు, కళాశాలలో సరిగా టీచర్లే ఉండేవారు కాదు. అయినా సొంతంగా పుస్తకాలు, నెట్ సాయంతో డిగ్రీ పూర్తిచేసింది. విదేశాల్లో వివిధ సాగు పద్ధతుల గురించి తెలుసుకోడానికి లింక్డ్‌ఇన్‌లో విదేశీల ప్రొఫెసర్లను కలుసుకుంది. వాళ్ల సలహాతో దరఖాస్తు చేసి, ఒహాయో స్టేట్ యూనివర్సిటీలో చదివే అవకాశంతోపాటు రూ.1.5 కోట్ల ఉపకారవేతనాన్నీ అందుకుంది. తమ గ్రామం నుంచి విదేశాలకు వెళ్లిన తొలి యువతిగా నిలిచింది. కెరియర్‌లో ముందుకు సాగడానికి అమ్మతనం అడ్డుకాదని నమ్మింది వాడపల్లి అనూష. అందుకూ విదేశాల్లో ఎంబిఎ కల నెరవేర్చుకోవడానికి శ్రమించింది. బాబుని చూసుకుంటూనే ప్రవేశపరీక్ష జీమ్యాట్‌కి సిద్ధమైంది. ఇంతలో కొవిడ్. ఉద్యోగం, బాబు ఆలనాపాలనా, చదువు.. వీలుకాకపోయినా మొండిగా కొనసాగింది. తొలిసారి మంచి ర్యాంకే! కానీ విదేశీ కల నెరవేరదు. మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తే స్కోరు తగ్గుతూ పోయింది. దానికితోడు మళ్లీ గర్భం దాల్చింది. అయినా ఈసారి పొరపాట్లపైనే దృష్టిపెట్టి మరీ 800కి 770 సాధించింది. ప్రసవమైన మూడోరోజే ఆసుపత్రి నుంచి ఇంటర్వ్యూ ఇచ్చి.. అమెరికాలోని టాప్ బిజినెస్ స్కూళ్లలో ప్రవేశావకాశంతోపాటు రూ.కోటి స్కాలర్‌షిప్‌నీ అందుకుంది.



**ఆఫర్లు.. కాదని ! ....** ఎన్ఐటి పట్నాలో చదువు. ప్రాంగణ నియామకాల్లో మంచి ఉద్యోగం ఖాయం. అంతటితో ఆగిపోవాలనుకోలేదు ఆమె. తనది పట్నా. ప్రాంగణ నియామకాల్లో రూ.60 లక్షల ఆఫర్ వచ్చినా.. అంతర్జాతీయ సంస్థల కోసం ప్రయత్నించింది. దీనికోసం చాలా కసరత్తే చేసింది. సీనియర్లు, ప్రొఫెసర్లతో పాటు లింక్డ్ఇన్ లో నిపుణుల సలహాలూ తీసుకొని ప్రయత్నిం చింది. ఫేస్‌బుక్ లండన్ ఆఫీస్‌లో ఫ్రంట్ ఎండ్ ఇంజినీర్‌గా రూ.1.6 కోట్ల వేతనంతో ఎంపికైంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో తొలి ప్రయత్నం లోనే రూ.14 లక్షల ప్యాకేజీ వచ్చింది రాశిబగ్గాకి. తర్వాతా మరొకటి. కానీ వాటిని వదులుకుందామె. ఐఐటి నయా రాయ్‌పుర్‌లో బిఇ విద్యార్థిని తను. ఆమె తీరు చూసి.. అత్యాశ పనికి రాదన్నారంతా. ఆమేమో.. వచ్చినదాంతో సర్దుకుపోతే ఆగిపోతాం. ప్రయత్నిస్తూ వెళితేనే గొప్ప విజయాలు సాధ్య'మని ఇంటర్వ్యూలకు హాజరైంది. కోరుకున్నట్లు గానే అట్లాసియన్‌లో రూ.85 లక్షల వార్షికాదాయంతో ప్రొడక్ట్ సెక్యూరిటీ ఇంజినీర్‌గా ఎంపికైంది.

**కోడింగ్‌కీ సై !** కోడింగ్ అంటే అబ్బాయిలకే అనే తీరుని మారుస్తూ దూసుకొస్తున్నారు అమ్మాయిలు. కంప్యూటర్ ఇంజినీరింగ్ మొదటి ఏడాది నుంచే కోడింగ్‌పై దృష్టిపెట్టిన రేపాక ఈశ్వరీ ప్రియ. రోజూ కొన్ని కోడింగ్ సమస్యలను పరిష్కరించాలని నియమంగా పెట్టుకుంది. అమెజాన్ కోడింగ్ పోటీలో నెగ్గడమే కాదు. ఈ వైజాగ్ అమ్మాయి మూడో ఏడాదిలోనే 'అట్లాసియన్'లో రూ.84.5 లక్షల వార్షికవేతనంతో ఉద్యోగాన్నీ సంపాదించింది. లాక్‌డౌన్ కారణంగా రావూరి పూజితకు పాఠాలు అర్థమవలేదు. దీంతో ఈ గుంటూరమ్మాయి యూట్యూబ్ సాయంతో కోడింగ్‌పై పట్టు తెచ్చుకుంది. సీనియర్ల సాయంతో మాక్ ఇంటర్వ్యూలనూ సాధన చేసి గూగుల్‌లో రూ.60 లక్షల ప్యాకేజీతో కొలువు సాధించింది. టాప్ విమెన్ కోడర్ అంటే ముస్కాన్ అగర్వాల్ పేరే చెబుతారెవరైనా !



ఐఐటి ఉన్నా విద్యార్థి తను. కోడింగ్ పోటీల్లో పాల్గొని గెలవడమే కాదు. గుర్తింపునీ తెచ్చుకుంది. అందుకే లింక్డ్ఇన్ రూ.60 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం ఆఫర్ చేసింది. ❑

# 8వ పాశురం

కీళ్‌వానమ్ వెళ్లెన్టు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ల
పిళ్లూకళుమ్
పోవాన్ పోకిన్ఱారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్ఱోమ్, కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదవేనై చ్చెన్టు నాం శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్న్దు అరుళేలో రెమ్బావాయ్॥

ఎనిమిదవ పాట

వెండి వెలుగుల తూర్పు వెడలుచుండ
నాల్గుదిక్కుల పశులుగ్రాసాలు
మేయుచుండ



## ఓం తిరుప్పావై

గోవర్థనుని గొల్వ గోపికలు వెడల
నిను పిల్వ వచ్చితివి, కృష్ణప్రియురాలా!
కేశినే చంపిన కేశవుని కొల్చి
మల్లులను చంపిన మాధవుని కొల్చి
దేవాది దేవతల దేవుడై వెలుగు
కృష్ణావతారుని కీర్తించుదాము
దయచూపు మనపైన దామోదరుడు
కరమెత్తి దీవించి కనికరించు.

**భావం:** ఆకాశము తూర్పు దిక్కున తెల్ల బడుచున్నది. గోపాలురు మేత మేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు పనులు చేయడానికి పోతున్నారు. వారిని నీ ఇంటి ముందు నిన్ను పిలుచుటకు ఆపినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవతలకు దేవుడైన వానిని, కృష్ణాకృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన 'పర'యను సాధనమును పొంది, మన మంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చి తిరని మనపై జాలిపడి మన మంచి చెడ్డలు ఆలోచించి మనపై కృప చూపు తాడు. అనుచు వెలుపలిగోపికలు లోపల నిదు రించు చున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** పరజ్ఞానం కలుగుతుంది. ❑

# క్రిస్మస్ చెట్టు ఎలా పెంచాలి!



ఆనందనానికి పచ్చదనానికి ప్రతీక క్రిస్మస్ చెట్టు. సాధారణంగా కొనిఫెర్ జాతికి చెందిన మొక్కలను క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ ట్రీలుగా అలంకరిస్తారు. ఎందుకంటే ఈ రకమైన మొక్కలు ఏడాది పొడుగునా పచ్చగానే కనిపిస్తాయి. వీటిని ఉపయోగించడం వల్ల వాటిలాగే మన జీవితం కూడా ఎప్పటికీ పచ్చగానే ఉంటుందని చాలామంది భావిస్తారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చెట్టును అందంగా అలంకరిస్తారు. ఈ చెట్టుకు ఎప్పుడూ ఇవ్వడం ఎప్పుడు తీసుకోవడం తెలీదని భావిస్తారు. ఇటీవలి కాలంలో ఆర్టిఫిషియల్ చెట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి.. గార్డెనింగ్ పట్ల మక్కువ ఉన్న వాళ్లు ఈ సమయంలో కొత్త మొక్కల్ని కొని వాటిని అలంకరించుకుంటూ ఉంటారు. మరి, క్రిస్మస్ ట్రీని ఎలా పెంచుకోవాలో చూద్దామా?

**నాటుకోవడం ఇలా...** సైజును బట్టి ఈ మొక్కను పెంచడానికి మూడు నుంచి నాలుగు అడుగుల స్థలం అవసరమవుతుంది. అదే కుండీ అయితే కొంచెం పెద్ద సైజు కుండీ ఎంచుకుంటే ఎక్కువ కాలం అందులోనే ఉంచడానికి వీలుగా ఉంటుంది. అయితే ఈ మొక్కను పెట్టే ప్రదేశం మరీ ఎక్కువ ఎండ తగలని బలమైన గాలి రాని చోటు అయి ఉండేలా చూసుకోవాలి. మొక్కను తెచ్చి నాటుకునే ముందు మట్టి మొత్తం మెత్తగా ఉండేలా చూసుకోవాలి. ఈ మొక్కకు ఉన్న రూట్ బాల్ మీద కనీసం నాలుగు అంగుళా మట్టి ఉండేలా గుంతను తవ్వి అందులో మొక్కను నాటుకోవాలి. నాటుకునే ముందు రూట్ బాల్ చుట్టూ ఉన్న సన్నని వేళ్లను కట్‌చేసినాటు కోవాలి. తర్వాత ఎక్కడా ఖాళీ లేకుండా నాలుగు అంగుళాల మందంలో మట్టి కప్పి తర్వాత నీళ్లు పోయడం వల్ల మట్టి సెట్ అవుతుంది. తర్వాత మీద గోనెసంచి లేదా గడ్డి వేసి దాని తడుపుతూ ఉండాలి. ఈ మొక్క వేళ్లదగ్గర ఎప్పుడూ తడిగా ఉండేలా చూసుకోవాలి.

**చీడపీడలు ఎక్కువే...** ఎప్పుడూ తడిగానే ఉంటుంది కాబట్టి ఈ మొక్కలకు చీడపీడలు కూడా ఎక్కువగా ఆశిస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు హెర్బిసైడ్లు ఉపయోగిస్తూ ఉండాలి. సహజసిద్ధంగా చీడపిడలను నివారించ వేపనూనె, వేపపిండి లాంటివి కూడా ఉపయోగించ వచ్చు. తడిదనం ఉండటం వల్ల మొక్క చుట్టూ రకరకాల పిచ్చి మొక్కలు పెరిగే అవకాశం ఉంటుంది. వీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ మొక్కకు ప్రతి సంవత్సర వసంతకాలంలో ఎరువులు వేయడం వల్ల బాగా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు ప్రూన్ చేసుకోవడం వల్ల సరైనషేప్‌లో పెంచుకోవచ్చు. ❑

# క్రిస్మస్ రుచులు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆనందించే పండుగలలో క్రిస్మస్ ఒకటి, ఇది యేసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడానికి కుటుంబాలు ఒకచోట చేరే సమయం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం నుండి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి భోజనం చేయడం వరకు ఈ పండుగను చాలా ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఇతర పండుగల మాదిరిగానే క్రిస్మస్

## ఇటాలియన్ పీచ్ కుకీస్ ....



**కావలసినవి:** మైదా–మూడున్నర కప్పులు, వంటసోడా–టేబుల్ స్పూను, కోషర్ సాల్ట్– పావు టీస్పూను, బటర్ – అరకప్పు, పంచదార–రెండు కప్పులు, గుడ్లు –రెండు కప్పులు, వెనీలా ఎసెన్స్ – రెండు టీస్పూన్లు, పాలు – కప్పు, ఎరుపు, పసుపు ఫుడ్ కలర్ – నాలుగు చుక్కలు (ఒకోకటి రెండు చుక్కలు). పీనట్ బటర్ క్రీమ్ : బటర్ –పావు కప్పు, వెనీలా ఎసెన్స్ – అర టీస్పూను, కోషర్ సాల్ట్ । చిటికెడు, పంచదార పొడి – కప్పు, పీచ్ ప్యూరీ–రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానమిలా : ....1.**

◆ఒక గిన్నెలో వంటసోడా, ఉప్పువేసి కలపాలి. దీనిలో బటర్, కప్పు పంచదార వేసి క్రీమ్‌లా మారేంత వరకు హ్యాండ్ మిక్సర్‌తో కలపాలి. తరువాత క్రీమ్‌ను పక్కన పెట్టుకోవాలి. మిక్సర్‌ను తక్కువ స్పీడ్‌లో పెట్టి గుడ్లసొన, వెనీలా ఎసెన్స్ వేసి రంఎడు నిమిషాలు బీట్ చేసుకోవాలి. తరువాత మైదా, బటర్ మిశ్రమం ఆరకప్పు పాలుపోసి అన్ని చక్కగా కలిసేంత వరకు బీట్ చేయాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని స్కూప్ పరిమాణంలో తీసుకుని గుండ్రని బాల్స్‌లా చేసి పైన కొద్దిగా వత్తి పీచ్ ఫ్రూట్ ఆకారంలోకి తీసుకురావాలి. ఇలా అన్ని కుకీస్ రెడీ అయన తరవుఆత అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నమిషాలు బేక్ చేయాలి.

◆ పీచ్ క్రీమ్‌కోసం తీసుకున్న బటర్, వెనీలా ఎసెన్స్, కోషర్ సాల్ట్‌లను గిన్నెలో వేసి హ్యాండ్ మిక్సర్‌తో కలసాలి. ◆. ఇవన్నీ చక్కగా కలిపిన తరువాత మిక్సర్ స్పీడు తగ్గించి పంచదార పొడి, పీచ్ ప్యూరీవేసి మీడియం హైలో నిమిషం పాటు మిక్సర్‌తో కలపాలి. మిగిలిన అరకప్పు పాలను రెండు సగాలుగా చేసి రెండు వేర్వేరు గిన్నెల్లో పోయాలి. ఒకదానిలో ఎరుపు, మరోదానిలో పసుపు ఫుడ్ కలర్ వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. ◆ మరోగిన్నెలో మిగిలిన పంచదారను పెట్టుకోవాలి. కుకీస్ బేక్ అయిన తరువాత.. వేడిగా ఉన్నప్పుడేకుకీస్ మధ్యలో చిన్నగాటు పెట్టి.. మధ్లఒ పీచ్‌క్రీమ్‌ను వేసి శ్యాండ్‌విచ్‌లా కొద్దిగా వత్తాలి. ఇప్పుడు కుకీకి ఒకవైపు ఎరుపు రంగు కలిపిన పాలు, మరోవైపు పసుపు రంగు కలిపిన పాలు అద్దాలి. చివరిగా పంచదార అద్దితే ఇటాలియన్ పీచ్ కుకీస్ రెడీ.


## గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్ ..



**తయారీకి కావల్సినవి : .....**వెనీలా కేక్ మిక్స్ – మూడు కప్పులు, నూనె–ముప్పావు కప్పు, గుడ్లు–రెండు, వెనీలా ఎసెన్స్–అరటీస్పూను, గ్రీన్ ఫుడ్ కలర్ – టీస్పూను (జెల్), పంచదారపొడి– ముప్పావు కప్పు, హార్ట్ షేప్ క్యాండీస్ – గార్నిష్‌కు సరిపడా.

**తయారీ విధానమిలా :.** కేక్ మిక్స్, నూనె, గుడ్ల సొన, వెనీలా ఎసెన్స్‌ను, గ్రీన్‌ఫుడ్ కలర్‌ను ఒక గిన్నెలో వేసి ముద్దలా కలపాలి. తరువాత రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. ఇరవై నిమిషాల తరువాత పిండి ముద్దను బయటకు తీసి స్కూప్ పరిమాణంలో పిండిని తీసుకుని ఉండలు చేయాలి. ఈ ఉండలను పంచదార పొడిలో ముంచి కోటింగ్‌లా అద్దాలి. తరవుఆత ఉండలను బేకిగ్ ట్రేలో పెట్టి, కుకీషేప్ వచ్చేలా వత్తుకోవాలి. కుకీ మద్యలో హార్ట్ ఆకారంలో ఉన్న క్యాండీని పెట్టి బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టాలి. 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్ రెడీ.

## స్నీకర్ డూడుల్ కుకీస్



**తయారీకి కావల్సినవి :** మైదా–మూడు కప్పులు, టార్టారిక్ యాసిడ్ – రెండు టీస్పూన్లు, కోషర్ సాల్ట్ – టీ స్పూను, వంటసోడా – ముప్పావు టీస్పూను, బటర్–కప్పు, పంచదార–ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎసెన్స్ – టీస్పూను, దాల్చినచెక్కపొడి – టేబుల్ స్పూను

**తయారీ విధానమిలా : ....** పెద్దగిన్నెలో మైదా, టార్టారిక్ యాసిడ్, వంటసోడా వేసి కలపాలి. అన్నీ కలిసిన తరువాత బటర్, ఒకటింబావు కప్పుల పంచదార వేసి మెషిన్ మిక్సర్‌తో కలపాలి. మిశ్రమం క్రీమ్‌లా మారిన తరువాత వెనీలా ఎసెన్స్ వేసి కలిపి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. మిగిలిన పంచదారలో దాల్చినచెక్క పొడి వేసి బాగా కలిపి పక్కనపెట్టుకోవాలి. గంట తర్వాత రిఫ్రిజిరేటర్‌నుంచి తీసిన మిశ్రమాన్ని రెండు టేబుల్ స్పూన్ల చొప్పున తీసుకుని బాల్స్‌లా చేసి దాల్చినచెక్క పొడి అద్ది బేకింగ్ ట్రేలో పెట్టాలి.కుకీస్ అన్నీ తయారయ్యాక.. బేకింగ్ ట్రేని 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద, ఇరవై నిమిషాలు బేక్ చేస్తే స్నీకర్ డూడుల్ కుకీస్ రెడీ.
❑

# రక్తాన్ని శుద్ధిచేసే..

ఉదయాన్నే బద్ధకంగా నిద్రలేవడం, వ్యాయామం చేసిన తరువాత కూడా అలసటగా ఉండడం అప్పుడప్పుడు కనిపించేదే. యాంటి ఆక్సిడెంట్లతో కూడిన బీట్‌రూట్ జ్యూస్‌తో శక్తి, ఉత్సాహం వస్తుదని అంటున్నారు డాక్టర్స్‌లు.

**కావలసినవి:** బీట్‌రూట్– ఒకటి, క్యారెట్–ఒకటి, పిడికెడు కొత్తిమీర, దానిమ్మ గింజలు–సగం కప్పు, కరిఏపాకు రెమ్మలు – ఏడు లేదా ఎనిమిది, పుదీనా ఆకులు కొన్ని, అల్లం–చిన్నముక్క, నిమ్మకాయ–సగం **తయారీ :** వీటన్నిటిని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. తరువాత గ్లాసులో వడబోసి, నిమ్మరసం పిండాలి.

**లాభాలివి :** – ఈ ఎనర్జీ డ్రింక్ జీవక్రియలనుమెరుగు పరుస్తుంది. దీనిలోని ఫైటోన్యూట్రియెంట్స్ జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ డ్రింక్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రాడికల్స్‌ను తొలగించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచుతుంది. దాంతో హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఈ డ్రింక్ ఈసుకం ఉంటే తొందరగా ఆకలి వేయదు. ❑

## చెలి చిట్కా



గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# పనిలో ఆసక్తి లేదా..

పని మొదలుపెట్టాలి అనిపించడం లేదు.. విసుగ్గా ఉంది.. ఉద్యోగ విషయంలో ఇలాంటి భావనలొస్తున్నాయా? ఎంతసేపూ కంప్యూటర్, ఆ నాలుగు గోడలనీ చూసూ కూర్చొంటే అనాసక్తి కాక ఏం కలుగుతుంది? అదుకే కాస్త సృజనాత్మకతకు పనిచెప్పేయండి. పని ప్రదేశమూ ఉత్సాహం కలిగించడం ఖాయం.



▸ డెస్క్ దగ్గర మొక్కను చేర్చేయండి. పూలతో ఉంటే ఇంకా మంచిది. కుండీ కూడా ఫెయింటింగ్ ఉండేలా చూసుకోండి. కొత్త అందమే కాదు.. మనసుకీ ప్రశాంతత. ఎండ లేకపోయినా బతకగలిగే, తక్కువ నిర్వహణ అవసరమైన మొక్కలను ఎంచుకోవాలి లేదంటే అదనపు శ్రమ అవుతుంది .

▸ నచ్చిన రాళ్లు తోడుంటే నరకమైనా సౌకర్యంగానే ఉంటుంది కదూ! అందుకే మీరు ప్రేమింప వాళ్ల ఫొటోకు సిస్టమ్ పక్కన చోటివ్వండి. చూడగానే మూడ్ మారిపోయే వాటికీ చోటివ్వొచు . అలా అని ఫ్రేములతో నింపేయకండి గడిబిజిగాకనిపిస్తే తర్వాత మీకే చిరాకు. చిన్న చిన్న ఫొటోలను, అంటించుకునే వీలున్నవైతే మంచిది. 3. ఒక్కోసారి గడువు ముంచుకొస్తున్నా పని మ్రాత్రం కదలదు. దీంతో ఒకత్తి. మీకు నచ్చే, ముందుకు నడిపించే చిన్న చిన్న కోట్‌లను కళ్ల ముందు ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

▸▸. సీరియస్‌గా అనిపిస్తుంది కాబట్టే.. పని ప్రదేశమంటే కృష్ణమన్న బావన కలగుతుంది. వాటర్ బాటిల్, కాఫీకప్.. పూలతో, కార్టూన్లతో ఉన్నవి ఎంచుకోండి. ఇన్నతనంలోకి వెళ్లొచ్చు. క్యూట్ బొమ్మల క్యాలెండర్‌ని తెచ్చుకున్నా ఆహ్లాదంగా ఉంటుంది.

▸ పెన్నులు, పేపర్లు, క్లిప్‌లు.. ఎన్ని అవసరం? ప్రతిదానికీ వెతుక్కోవడం చిరాకు. ఆర్గనైజర్లను తెచ్చిపెట్టుకోండి. వాటిలో సక్రమంగా సర్దుకుంటే చూడటానికీ బాగుంటుంది. మనసుకీ ప్రశాంతత. ▸ మరిచిపోవడం ఒత్తిడికి ప్రధాన కారణం. గుర్తుంచుకోవడానికి స్టిక్ నోట్‌లను తెచ్చుకోండి. ఆ మర్చిపోం అనుకోక ప్రతిదీ రాసి సిస్టమ్‌కి పెట్టుకోండి. వాటినీ కాస్త భిన్నరంగులు, పూలతో ఉన్నవి ఎంచుకుంటే చేసే పని మీదా ప్రేమ పుడుతుంది. అన్నీ చిన్న మార్పులే. పాటించి చూడండి ఉత్సాయం ఖాయం. ❑


15చుక్కలు
1 వచ్చే వరకు
సరి చుక్కలు





-సుజాత, పివిఎల్
సైనిక్‌పురి, సికింద్రాబాద్





- శాంతి సర్మా
సరూర్‌నగర్

18 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి
6 వరకు

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# ఆట



## పునియాకు మద్దతుగా పహిల్వాన్ పద్మశ్రీ అప్పగింత

**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడిగా ఎన్నికవడంతోమరోసారి వివాదం రేగింది. ఇప్పటికే ఒలింపియన్ సాక్షిమాలిక్ రెజ్లింగ్‌వదిలేస్తున్నట్లు ప్రకటించింది. బజరంగ్‌పూనియా పద్మశ్రీని వెనక్కి ఇచ్చేసారు. ప్రముఖ పారా రెజ్లర్ వీరేందర్‌సింగ్ సైతం వీరికి మద్దతు పలికారు. తన పద్మశ్రీని వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దేశ పుత్రిక నాసోదరికోసం నేను కూడా నా పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తాను. ప్రధానమంత్రి నరేంద్రమోదీజీ నా సోదరి సాక్షిమాలిక్‌నుమానిస్తున్నారు. దేశంలోని ఇతర అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా దీనిపై తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతున్నానని చెప్పారు. గూంగా పహిల్వాన్‌గా గుర్తింపు పొందిన పారా రెజ్లర్ వీరేందర్‌కు 2021లో పద్మశ్రీ పురస్కారం లభించింది. అదే ఏడాది నవంబరులో అవార్డు అందుకున్న మర్నాడే పారా అథ్లెట్లకు న్యాయంచేయాలంటూ హరియాణా సీఎం ఇంటిముందు అవార్డులతో ఆందోళనకు దిగారు. అయితే ఈపరిణామాలపై తొలిసారి హార్యానాప్రభుత్వం స్పందించింది. ఉపముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా మాట్లాడుతూ ఉద్వేగభరిత నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన క్రీడాకారులను కోరారు. మనసిద్ధాంతాలు భావోద్వేగాలపై ఆధారపడకూడదని అన్నాడు. రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వచ్చాయి కానీ క్రీడాకారులు ఇలాంటి సంచలన ప్రకటనలుచేయడం సరికాదని చౌతాలా అన్నారు.

## ఆర్సీబీకి ఆడాలన్నది నాకల.. అది నెరవేరింది

### ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్ రాహుల్



**లక్నో:** టీమిండియా స్టార్ బానయటర్, ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచి తాను ఆర్సీబీ జట్టుకు ఆడాలని కలగన్నట్లు తెలిపాడు. అందుకు తగినట్లుగానే ఆర్సీబీ తనకు ఛాన్సలిచ్చిందని గుర్తుచేసుకున్నాడు. 2013లో ఆదర్సీబీ తరపున ఐపిఎల్‌లోకివచ్చిన కర్ణాటక బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆమరుసటి ఏడాది టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఓపెనర్‌గా, వికెట్‌కీపర్‌గా సేవలందిస్తూ వైస్ కెప్టెన్‌స్థాయికి ఎదిగాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా వన్డే జట్టుకెప్టెన్‌గాకొనసాగి సిరీస్ గెలిపించాడు. తదుపరి టెస్టుసిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్‌లో చాలాకాలంపాటు పంజాబ్‌కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. ఒక్కసారికూడా టైటిల్‌గెలవలేకపోయాడు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోకిఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు నాయకుడిగా వచ్చాడు. గత రెండుసీజన్లలో లక్నో ప్లే ఆఫ్స్ చేరింది కానీ ఫైనల్‌వరకూ రాలేదు. తాజాగా ఆతడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. యువకుడిగా ఉన్న సమయంలో నా ట్యాలెంట్ రుజువుకోసం ఆర్సీబీ నాకు ఎన్నో ఛాన్సలిచినచందన్నాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచే ఆర్సీబీకి ఆడాలన్న కోరిక ఉండేది. ఆర్సీబీ ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగా ఉంటుందని అన్నాడు. ఆర్సీబీ కూడా ఐపిఎల్‌లో ఇంతవరకూ ఒక్కసారి కూడా విజేతగా రాలేదన్న సంగతి తెలియందికాదు. ఆర్సీబీకి 19 మ్యాచ్‌లు ఆడిన రాహుల్ 417 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్థసెంచరీలున్నాయి. ఐపిఎల్ 2016 సపీజన్‌లో 397 పరుగులతోరాణించిన రాహుల్ జట్టును ఫైనల్‌కు చేర్చడంలో తనవంతుపాత్రపోషించాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఎడిషన్‌లో గాయం కారణంగా రాహుల్‌మధ్యలోనే లక్నోను వీడితే కృనాల్‌పాండ్యా కెప్టెన్‌గా కొనసాగాడు.

## మూడుఫార్మాట్లలో టెస్టులంటేనే ఇష్టం: కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో తనకు టెస్టులంటేనే అమితమైన ఇష్టమని, టీమిండియా తరఫున వందకంటే ఎక్కువ టెస్టులు ఆడటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని రన్‌మెషిన్ కింగ్ విరాట్‌కోహ్లీ వెల్లడించాడు. టెస్టుక్రికెటర్ కావాలన్న నాకల నెరవేడమే కాకుండా ఇక్కడివరకూ వచ్చినందుకు గర్వంగా ఉందని వెల్లడించాడు. సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్‌లో విరాట్‌కోహ్లీ సత్తా చాటాడు. దిగ్గజ బానయటర్ సచిన్ టెండుల్కర్ వన్డేల సెంచరీల రికార్డును బద్దలుకొట్టి సరికొత్త చరిత్ర సృష్టించిన ఈరన్‌మెషిన్ ఐసిసి ఈవెంట్‌లో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ఫైనల్‌లో టీమిండియా ఆసీస్‌చేతిలో ఓటమిని జీర్ణించుకోలేక కన్నీటిపర్యంతం అయ్యాడు. సఫారీగడ్డపై ఒక్కసారికూడా భారత్ జట్టు గెలవలేదు. ఈ అవమానం చెరిపేసేందుకే మళ్లీ రోహిత్‌తో కలిసి కోహ్లీ సఫారీ గడ్డపై అడుగుపెడుతున్నాడు. కోహ్లీ ఇంటికి వెళ్లడంపై స్పష్టమైన కారణం ఏమిటో తెలియకపోయినా ఈ విషయంపై ఆతడు ముందే బిసిసిఐ అనుమతి తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 26 నుంచి జరిగే తొలిటెస్టు సమయానికి మళ్లీ దక్షిణాఫ్రికాకు వస్తాడని, మ్యాచ్‌కూడా ఆడతాడని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌చేతివేలి గాయం కారణంగా టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఆతడి స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు పిలుపునిచ్చారు సెలక్టర్లు.

## ఐపిఎల్ 2024కు పాండ్యా దూరం!



**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఏరికోరి గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకుని కెప్టెన్సీ అప్పగించిన హార్థిక్ పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్ ఆడటం కష్టమేనని తెలుస్తోంది. గాయంతో ఆతడు లీగ్‌మొత్తానికి దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. వన్డేప్రపంచకప్ తర్వాత ఐపిఎల్ 2024కు సంబంధించిన అంశాలుక్రికెట్‌ఫ్యాన్స్‌కు చర్చనీయాంశం అవుతున్నాయి వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా గాయపడిన హార్థిక్ పాండ్యా తర్వాత ఆస్ట్రేఇయాతో సిరీస్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలు దూరమైన అంశం తెలిసిందే. ఈస్టార్ ఆల్‌రౌండర్‌కనీసం ఆఫ్ఘన్‌తోపరన యటననాటికైనా అందుబాటులోకి వస్తా డని భావించారు. గాయం తీవ్రత ఎకునకవగా ఉన్న కారణంగా ఆఫ్ఘన్‌తో సిరీస్‌తోపాటు ఐపిఎల్ 2024 సీజన్‌లోనూ ఆఇడటం కష్టమేనని తెలుస్తోంది. ఐపిఎల్ ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో పాండ్యా పరంగా రిస్క్ తీసుకునేందుకు బిసిసిఐ ఇష్టపడటంలేదు. ఒకవేళ టీమిండియా టి20 జట్టు కెప్టెన్సీకి రోహిత్ ఆసకినతచూపించక పోతే ఆబాధనయతలను హార్థిక్ పాండ్యాచేపట్టాల్సి ఉంటుంది. అందుకే బిసిసిఐ ఆచితూచి వ్యవహరిస్తోంది. హార్థిక్ ఐపిఎల్‌కనఉ దైరం అయితే ముంబయి కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మనే నియమిస్తారన్నది ఖాయం అయింది. అయితే తిరిగి రోహిత్ కెప్టెన్సీ చేపట్టడం కష్టమేనని కూడాచెపుతున్నారు. అదే జరిగితే జట్టులో సీనియర్ అజయిన జస్‌ప్రీత్‌బుమ్రా, సూర్యకుమార్‌లలో ఒకరికిముంబయి జట్టు కెప్టెన్సీ బాధ్యతలు వస్తాయి. అయితే బిసిసిఐనుంచి కానీ ముంబయి ఇండియన్స్‌నుంచి కానీ అధికారికప్రకటన మాత్రం రాలేదు.



## సిరీస్ సాధించినా మూడో వన్డేలో కివీస్‌కు షాక్

### 98 పరుగులకే ఆలౌట్ చేసిన బంగ్లాజట్టు.. 9 వికెట్ల తేడాతో బంగ్లా గెలుపు

**బెనోని:** న్యూజిలాండ్‌క్రికెట్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాకిచ్చింది. మూడో వన్డేలో అనూహ్యంగా విజేతగా నిలిచింది. పటిష్టమైన కివీస్‌జట్టును సొంతగడ్డపై 98 పరుగులకే ఆలౌట్‌చేసి సతానతచూపించింది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొంది క్లీన్‌స్వీప్‌నుంచి తప్పించుకుంది. కాగామూడువన్డే, మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ న్యూజిలాండ్ పరనయటనకువెళ్లింది. ఇరుజట్లమధ్య ఈనెల 17నుంచి వన్డేసిరీస్ ఆరంభం అయింది. తొలిమ్యాచ్‌కు వర్షం ఆటంకం జరిగితేడక్‌వర్త్ లూయిస్ పద్ధతిప్రకారం కివీస్ బంగ్లాను 44 పరుగులతో ఓడించింది. ఇక రెండో విన్డేలోకూడా ఏడు వికెట్లతేడాతో ఓడించి సిరీస్ కైవసంచేసుకుంది. మూడో వన్డేలో కూడా జోరు కొనసాగించినా న్యూజిలాండ్‌కు బంగ్లాజట్టు గట్టిషాక్ ఇచ్చింది. నేపియర్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంనుంచే దూకుడు పెంచిన బంగ్లా బౌలర్లు న్యూజిలాండ్ బ్యాటర్లను తిప్పలు పెట్టారు. పేసర్లు షోరిపుల్ ఇస్లాతం మూడు, తాంజిం హసన్‌సకీబ్‌మూడు, సౌమ్యాసర్కార్ మూడు వికెట్లతో చెలరేగితే ముస్తాఫిజుర్ ఒక వికెట్‌తీసాడు. బంగ్లా ఫాస్ట్‌బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ కుదేలయింది. ఓపెనర్ విల్‌యంగ్ 26 పరుగులతో కివీస్ ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర ఎనిమిదిపరుగులకే పరిమితం అయ్యాడు. కెప్టెన్ టామ్ లాథమ్ 21పరుగులచేసాడు. మిగిలినవారంతా విఫలం అయానయరు. దీనితో 31.4 ఓవర్లలో 98 పరుగులుమాత్రమే చేసిన కివీస్ ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. బౌలింగ్‌తో చెలరేగిన బ్యాటర్ సౌమ్యా సర్కార్ 167 బంతులతో నాలుగు పరుగులేచేసి రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ అనముల్‌హక్ 37 పరుగులుచేసాడు. వన్‌డైన్ బ్యాటర్‌కెప్టెన్ నజ్ముల్ షాంటో అజేయఅర్థసెంచరీచేసాడు. మొత్తంగా 42 బంతుల్లో ఎనిమిది ఫోర్లసాయంతో 51పరుగులుచేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కాగా బంగ్లాదేశ్‌కు న్యూజిలాండ్ గడ్డమీద ఇదే తొలివన్డే విజయం అవుతోంది. ఈ చారిత్రక విజయంతో బంగ్లా ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి.



## రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జోరు

### ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసిన మహిళలు

### అయినా కొనసాగుతున్న భారత్ టీమ్ ఆధిపత్యం

**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియాల మహిళాజట్లమధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్ ఆసకినతకరంగా మారుతోంది. మూడోరోజు ఆటముగిసే సమయానికి ఆసీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులుచేసింది. క్రీజ్‌లో అన్నాబెల్ సదర్‌లాండ్ 12, గార్డనర్ ఏడు పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ 46 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. తహ్లియా మెక్‌గ్రాత్ 73 పరుగులచేసి అర్థసెంచరీతో మెరిసింది బెత్‌మూనీ 33, లిట్చ్‌ఫీల్డ్ 18, పెరీ 45, ఎలీసా హీలే 32 పరుగులుచేసారు. భారత బౌలర్లు హర్మన్‌ప్రీత్ కౌర్ రెండు, స్నేహ్‌రాణా రెండువికెట్లుతీసారు. ఓవర్‌నైట్ స్కోరు 376/7 స్కోరుతో మూడోరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ స్టార్ పూజావస్త్రాకర్ 47 పరుగులతో వికెట్‌ను కోల్పోయింది. దీప్తిశర్మ 78 కూడా మరో ఎనిమిదిపరుగులు మాత్రమే జోడించి పెవిలియన్‌కు చేరింది. అనంతరం రేణుకా సింగ్ ఎనిమిదిపరుగులతో దూకుడుగా ఆడేక్రమంలో ఔట్ అయింది. దీనితో భారత్ 406 పరుగులకు పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 187 పరుగులకు చేరింది. చివరిమూడు వికెట్లను టీమిండియా 30 పరుగుల వ్యవధిలో చేజార్చుకుంది.

## ప్రభుత్వం చేసే వ్యయంపై నియంత్రణ అవసరం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రతి రాష్ట్రం తమ పరిధిలో ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌కు కేటాయిస్తుంది. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెట్‌లు సామాజిక, ఆర్థిక ప్రాధాన్యతలను ప్రతిబింబించే విధంగా తయారు చేస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ వ్యయం వినియోగం, పెట్టుబడి, బదలీ చెల్లింపుల ఆధారంగా ఉండాలి అనిగ్రహించాలి. ఎందుకంటే ప్రభుత్వ బడ్జెట్ ఆర్థిక వనరుల కేటాయింపు, వినియోగం ఒక ప్రాంతం శ్రేయస్సు, అభివృద్ధి పథాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవస్థాపక, సామాజిక వృద్ధికి వాస్తవికంగా దోహదపడే రంగాల్లోకి ప్రజా నిధులు న్యాయబద్ధంగా మళ్లించబడుతున్నాయని నిర్ధారించడానికి రాష్ట్రస్థాయి వ్యయాలను పర్యవేక్షించడం అత్యవసరం. వృథా ఖర్చులు, ఆర్థిక దుర్వినియోగం, అవినీతిని నిరోధించడానికి, తద్వారా పౌరుల ప్రయోజనాలను కాపాడడానికి కఠినమైన ఆలోచనాత్మకతమైన నియంత్రణ అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చులకు వారినే జవాబుదారీగా ఉంచడం వల్ల బడ్జెట్ కేటాయింపులో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అంతే కాకుండా బాధ్యతాయుతమైన పాలనను ప్రోత్సహిస్తుంది. స్వల్పకాలిక రాజకీయ లాభాలను అందించగల కేటాయింపులు దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను ప్రమాదంలో పడేసే ప్రజాకర్షక చర్యలను నిరోధించడంలో ప్రభుత్వం వ్యూహాత్మక దృష్టి కీలక సాధనంగా మారుతుంది. వ్యయం రెండు గ్రూపులుగా విభజించబడింది. అభివృద్ధి చెందినవి, అభివృద్ధి చెందనివిగా



డివైడ్ చేశారు. అభివృద్ధి వ్యయం ప్రధానంగా గ్రామీణ, పట్టణ అభివృద్ధి కోసం అంటే మౌలిక సదుపాయాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సేవలపై దృష్టిపెడుతుంది. పంజాబ్, కేరళ మినహా చాలా పెద్ద రాష్ట్రాలలో అభివృద్ధి వ్యయం వాటా 50శాతానికి మించి ఉందని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో వ్యయం అతి తక్కువ స్థాయిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 1990 నుంచి 2020 వరకు అభివృద్ధి వ్యయంలో క్షీణతను చవిచూశాయని అధ్యయనం వెల్లడించింది. రాష్ట్ర ఆర్థికవ్యవస్థల ఆర్థికకోణాన్ని, ముఖ్యంగా అభివృద్ధికి మూలధన వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, మెరుగైన ఉత్పాదకతలో కీలకమైన అంశాలని రవి కపూర్ తలసరి మొత్తం మూలధన వ్యయం చేసే అధ్యయన సమయంలో గమనించినట్లు పేర్కొన్నారు. 1990-91లో 475 ఉండగా, 2008- 09లో 1553కి పెరగ్గా, 2010-11లో 1332కి తగ్గింది. ఆపై 2020-21లో 1926కి పెరిగింది.

## భారీ వర్షాలతో పెరిగిన పప్పుల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కూరగాయల నుంచి పప్పు ధాన్యాల వరకు అన్ని రేట్లు పెరిగి పోయాయి. దీనికి తోడు ఇప్పటికే బియ్యం ధరలు ఆకాశానికి చేరడంతో ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితులు ఉత్పత్తిపై ప్రభావం చూపితే సరఫరాలో కొరతఏర్పడుతుంది. దీంతో అన్ని రకాల రోజువారీ వినియోగ వస్తువుల ధరలు పెరగనున్నాయి. రవాణా ఖర్చుతో పాటు హోటల్ భోజనం కూడా పెరుగుతుంది. చివరికి ఇదంతా వినియోగదారుడి జేబులపై భారాన్ని మోపనుంది. రిటైల్ మార్కెట్లో పప్పులు ఒక ధర అయితే, జియో మార్ట్, డీమార్ట్, రిలయన్స్ మార్ట్, విశాల్ మార్ట్‌లలో ఈ ధర మళ్లీ మారడాన్ని చూడవచ్చు. మసాలా దినుసుల రేట్లు కూడా భారీగానే పెరుగుతున్నాయి. జీలకర్ర, పసుపు, మిర్చి, మిరియాలు, ఇతర మసాలా దినుసుల ధరలు పెరుగుతున్నాయి. సుగంధ ద్రవ్యాల ద్రవ్యోల్బణం జులై 20 నుంచి 22శాతంపైన ఉంది. ఇది డిసెంబర్, మార్చి మధ్య రిటైల్ ద్రవ్యోల్బణానికి మరో 0.6శాతం పాయింట్లను జోడించవచ్చని ఆర్థిక నిపుణులు చెప్పారు. ఎందుకంటే తదుపరి పంట వరకు ధరలు తగ్గే అవకాశం లేదు. అయితే అధిక



ధరలు సాస్‌లు, ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు, మసాలాలు, జామ్‌లు, మిఠాయిలు మొదలైన ఇతర ఆహార ఉత్పత్తుల ధరలపై ప్రభావం చూపుతాయి. వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన కొద్దిపాటి పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయోత్పత్తులు ఇప్పటికీ మార్కెట్‌కు సక్రమంగా సరఫరా కాకపోవడంతో కూరగాయలు, కిరాణా ఉత్పత్తులు, ఎండుమిర్చి, ఇతర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని వాతావరణం ఏర్పడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వెల్లుల్లి దిగుబడి తగ్గి ఇటీవల కేజీ రేటు రూ.300 మార్కుకు చేరిన విషయం విదితమే.


# వాణిజ్యం

## హెచ్‌సిఎల్‌కు షాక్..4 లక్షల కోట్ల ఎంక్యాప్ ఆనందం ఆవిరి..

**ముంబై, డిసెంబరు 23:** భారతీయ సాంకేతిక రంగం అభివృద్ధిలో హెచ్‌సిఎల్ టెక్ పాత్ర ఎంతో ఉంది. తాజాగా ఈ కంపెనీ మార్కెట్ విలువ 4 లక్షల కోట్లను దాటింది. తద్వారా ఈ ఫీట్ సాధించిన 13వ అతిపెద్ద లిస్టెడ్ కంపెనీగా అవతరించింది. అయితే సంస్థకు ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదని చెప్పవచ్చు. అకస్మాత్తుగా వచ్చిపడిన ఓ పెద్ద విపత్తు నుంచి బయటపడేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతోంది. తను హ్యాండిల్ చేస్తున్న ఓ క్లౌడ్ ప్రాజెక్టు రాన్సమ్‌వేర్ దాడికి గురైనట్లు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందుకు గల కారణాలను, భద్రతా వైఫల్యాలను అర్థం చేసుకునేందుకు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపింది. సమస్య పరిష్కారంకోసం చర్యలు తీసుకుంటున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 'సైబర్ భద్రత, డేటా ప్రొటెక్షన్‌కు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఘటనకు గల మూల కారణాన్ని అంచనా వేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి వాటాదారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. దీని కారణంగా మా మొత్తం నెట్‌వర్క్‌పై ఎటువంటి ప్రభావం లేదు' అని హెచ్‌సిఎల్ టెక్ తెలిపింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ ప్లానింగ్ నుంచి ఓ భారీ కాంట్రాక్టును పొందినట్లు ఈ నెల 14న హెచ్‌సిఎల్ ప్రకటించింది.

## 200 మంది ఉద్యోగులకు షేర్ చాట్ ఉద్వాసన

**ముంబై, డిసెంబరు 23:** ఒకపక్క ఫండింగ్ సమస్యలతో పాటు మరోపక్క వ్యాపారాలు అనుకున్నంత స్థాయిలోవృద్ధిని సాధించక పోవడంతో స్టార్టప్ ఎకోసిస్టమ్ దెబ్బతింటోంది. దీంతో వరుసగా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తూ లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియా స్టార్టప్



యూనీకార్న్ దిగ్గజం షేర్ చాట్ సైతం ఇదే దారిని ఎంచుకుంది. కంపెనీ తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం మంది అంటే దాదాపు 200 మందిని తొలగించింది. ఇదే క్రమంలో 2023 సంవత్సరంలో కంపెనీ వాల్యుయేషన్ కూడా 1.5 బిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.28,300 కోట్లు క్షీణించినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ కారణంగా చాలా మంది ఉద్యోగులు పింక్ స్లిప్స్ అందుకోవాల్సి వచ్చింది. కంపెనీ తన ఖర్చులను క్రమబద్ధీకరించుకుని రానున్న 4-6 త్రైమాసికాల్లో వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చాలనే ఆలోచనలో ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం గూగుల్, టెమాసెక్ సపోర్ట్ ఉన్న షేర్‌చాట్ సంస్థ కొత్తగా 50 మిలియన్ డాలర్లు ఫండింగ్ పొందేందుకు చివరి దశలో ఉన్నట్లు వెల్లడైంది. దాదాపు 8 యేళ్ల కిందట ప్రారంభమైన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1.4 బిలియన్ డాలర్ల మేర మూలధనాన్ని వివిధ సందర్భాల్లో పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. యేడాది మొదట్లో జనవరి నెలలో షేర్‌చాట్ 20శాతం అంటే 500 మంది ఉద్యోగులను తొలగించింది. దీని తర్వాత అదే నెలలో షేర్ చాట్ సహ వ్యవస్థాపకులు భాను ప్రతాప్ సింగ్, ఫరీద్ అహ్సాన్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ పాత్రల నుంచి తప్పుకున్నారు. షేర్‌చాట్ పెట్టుబడిదారుల్లో టైగర్ గ్లోబల్, స్నాప్, ట్విట్టర్, లైట్‌స్పీడ్, ఎలివేషన్ కేపిటల్‌తో పాటుగా పవన్ ముంజాల్, అజయ్ శ్రీధర్ శ్రీరామ్ వంటి పరిశ్రమ ప్రముఖులు ఉన్నారు. కంపెనీ విలువ 2021లో ఒక బిలియన్ డాలర్ల మార్కును అందుకోవడంతో యూనికార్న్ హోదాను దక్కించుకుంది. కంపెనీ కొత్తగా ఫాంటసీ స్పోర్ట్స్ యాప్, లైవ్ ఆడియో చాట్ సర్వీస్ కార్యక్రమాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటి నుంచి లాభదాయకతను కొనసాగించడానికి కష్టపడుతోంది. అయితే మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 65మిలియన్ డాలర్ల కంటే తక్కువగానే నమోదైంది. ప్రస్తుత తొలగింపుల తర్వాత కంపెనీ పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 1,500కి చేరుకుంది.

## 2023లో బెస్ట్ ఎల్ఐసి స్కీమ్స్ ఇవే..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద జీవిత బీమా సంస్థ. మన దేశంలో నంబర్ వన్. వీటిల్లో అధిక రాబడితో పాటు పన్ను ప్రయోజనాలు కూడా ఉంటున్నాయి. ఎల్ఐసి జీవన్ శాంతి అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సింగిల్ ప్రీమియం డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. ఇది పాలసీ మెచ్యూరిటీకి వచ్చిన తర్వాత సాధారణ చెల్లింపులను పొందేందుకు కాలక్రమేణా నిధులనుసేకరించవచ్చు. ఇది పాలసీదారులకు పదవీ విరమణ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. దీనిలో ఫండ్‌లకు గరిష్ట పరిమితి లేదు. ఫ్లెక్సిబుల్ ప్రీమియం చెల్లింపులు చేసిన తర్వాత వ్యక్తులు యాన్యుటీ చెల్లింపుల ద్వారా జీవితకాల ఆదాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. 2023 జనవరిలో ఎల్ఐసి జీవన్ శాంతి ప్లాన్స్ కోసం యాన్యుటీ రేట్లను పెంచింది. జనవరి 20, 2023న ప్రారంభించబడిన జీవన్ ఆజాద్ ఇన్సూరెన్స్ పాలసీ అనేది పరిమిత ప్రీమియంతో లభించే ప్లాన్, ఇది రక్షణలు, పెట్టుబడులను సులభతరం చేయడానికి రూపొందించబడింది. జీవన్ ఆజాద్ పన్ను ఆదాయ, మెరుగైన రాబడి, మెచ్యూరిటీ ప్రయోజనాలు, మరణ ప్రయోజనాలు వంటి అనేక ఫీచర్‌లో వస్తుంది. పాలసీదారులు గరిష్టం గా 50 యేళ్ల మెచ్యూరిటీ కాలవ్యవధితో, 70 యేళ్ల వయస్సు వరకు తీసుకోవచ్చు. రైడర్ ప్రయోజనాలలో అదనపు ఎంపికలు యాక్సిడెంట్‌డెత్, లైదా వైకల్య ప్రయోజనం తీసుకోవచ్చు. ఎల్ఐసి ప్రీమియం మినహాయింపు పొందొచ్చు. రెండేళ్లకు మించి ప్రీమియంలను తప్పకుండా చెల్లించినట్లయితే, పాలసీదారు రుణ సౌకర్యాన్ని కూడా ఎంచుకోవచ్చు. ధన్ వృద్ధి అనేది నాన్-లింక్డ్ సేవింగ్స్ ఇన్సూరెన్స్ స్కీమ్. ఎండోమెంట్ ప్లాన్‌లతో పాలసీదారులకు పొదుపు క్రమశిక్షణను కలిగిస్తుంది. మెచ్యూరిటీ బెనిఫిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్, సింగిల్ ప్రీమియం, టాక్స్ బెనిఫిట్స్ వంటి బహుళ ప్రయోజనాలతో పాటు పాలసీ హోల్డర్‌లు స్కీమ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే టర్మ్‌ని నిర్ణయించుకోవడానికి ఎంపికలు అందుబాటులోఉన్నాయి. అయితే హామీఇవ్వగల కనీసమొత్తం రూ.1,25,000 గరిష్టంగా రూ.5000 గణిజాల్లో ఎంతైనాఉండవచ్చు. పెట్టుబడిదారులు ఈ పథకంతో పాటు రైడర్ ప్రయోజనాలను కూడా ఎంచుకోవచ్చు. నిర్ణయించిన మెచ్యూరిటీ వ్యవధి ముగిసే సమయానికి అధిక రాబడిని పొందేలా చూసుకోవచ్చు. రక్షణ, పొదుపులను సులభతరం చేసే సంయుక్త చొరవతో 2023 జులైలో జీవన్ కిరణ్ పథకాన్ని ఎల్ఐసి ప్రారంభించింది.

## మళ్లీ కొత్త సమరానికి ఉద్యోగులు..2024 గురించి షాకింగ్ నివేదిక!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక మందగమనం కారణంగా చాలామంది ఉద్యోగులు తమ ప్రస్తుత జాబ్స్ మానేందుకు కొద్దిగా సంకోచిస్తున్నారు. అయితే 2024లో ఈట్రెండ్ పూర్తిగా మారిపోనుందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 28శాతం మందిఉద్యోగులు తమ ప్రస్తుత యజమానులను విడిచిపెట్టాలని ఉద్యోగ మార్పు గురించి ఆలోచిస్తున్నారు. వీరు కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చురుకుగా వెతుకున్నట్లు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) సర్వేలో వెల్లడైంది. అందువల్ల యజమానులు తమ ఉద్యోగులకు నిజంగా ముఖ్యమైనది ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, పెట్టుబడి పెట్టడం గతంలో కంటే చాలా క్లిష్టమైనదిగా మారినట్లు నివేదికలో పేర్కొంది. బిసిజి ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే, అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీతో సహ మరో 8 దేశాల్లో 11వేల మంది నుంచి సేకరించిన సర్వే సమాచారం ప్రకారం ఈ వివరాలను వెల్లడించింది. వీరిలో సగం మంది పని గంటలు, వేతన చెల్లింపులు, బెనిఫిట్స్ కోసం మారుతున్నట్లు వెల్లడించారు. మరికొందరు తమకు ఇష్టమైన పనికోసం, సపోర్ట్ కోసం మారుతున్నట్లు పేర్కొన్నారు. అసలు ఉద్యోగం మారడానికి ఏది పురికొల్పుతుందని ప్రశ్నించగా, ఎక్కువ మంది ఉద్యోగులు ఫంక్షనల్ విషయాలను ప్రస్తావించినట్లు వెల్లడైంది. సంస్థ నిర్వాహకుల పట్ల తీవ్ర అసంతృప్తి, అట్రిషన్ రిస్క్ రెట్టింపు కావడంతో ముడిపడి ఉంటుంది. ప్రపంచ సగటు 28శాతంతో పోలిస్తే, ఆ సెంటిమెంట్‌తో 56శాతం మంది ఉద్యోగులు ప్రమాదంలో ఉన్నారు. వాస్తవానికి తమ మేనేజర్‌లతో ఎక్కువగా సంతృప్తి కలిగి ఉండడం రాజీనామాలు రెండింతలు కావడానికి కారణం అవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.